www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 14 సంచిక : 253 ఆదివారం, మే 25, 2025, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400



- మన అభివృద్ధి వేగాన్ని మరింత పెంచాలి
- నీతి ఆయోగ్ భేటీలో ప్రధాని మోడీ
- సిఎంలతో పిచ్చాపాటిగా చాయ్ కబుర్లు

## కేంద్ర,రాష్ట్రాలు టీమ్ ఇండియాలాగా
# పనిచేయాలి

/న్యూఢిల్లీ, మే 24: కేంద్రం, రాష్ట్రాలు టీమ్ ఇండియాలాగా కలిసి పనిచేస్తే.. ఏ లక్ష్యాన్ని అయినా సాధించ వచ్చని ప్రధాని మోడీ అన్నారు. ఢిల్లీలో మోడీ అధ్యక్షతన శనివారం నీతి అయోగ్ 10వ పాలకమండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 'మనం అభివృద్ధి వేగాన్ని పెంచాలి. కేంద్రం, అన్ని రాష్ట్రాలు కలిసి వచ్చి టీం ఇండియాలాగా కలిసి పనిచేస్తే ఏ లక్ష్యం అసాధ్యం కాదు అని చెప్పినట్లు- నీతి అయోగ్ ఎక్స్ పోస్టు ద్వారా వెల్లడించింది. వికసిత్ భారత్ 2047 థీమ్‌తో ఈ కౌన్సిల్ సమావేశం జరిగినట్లు మోడీ వెల్లడించారు. ప్రతి భారతీయుడి లక్ష్యం వికసిత్ భారత్, ప్రతి రాష్ట్రం వికసిత్ అయినప్పుడు.. భారత్ కూడా వికసిత్ అవుతుంది. ఇది 140 కోట్ల మంది పౌరుల ఆకాంక్ష అని మోడీ అన్నారు. కాగా, ఆపరేషన్ సిందూర్ తర్వాత ఈ నితిఅయోగ్ సమావేశానికి రాష్ట్రాలముఖ్యమంత్రులు, గవర్నర్లు హాజరవ్వాలి. కానీ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ గతంలో లాగానే ఈ కౌన్సిల్‌కి హాజరవ్వలేదు.ఢిల్లీలోని భారత్ మండపంలో ఈరోజు నీతి ఆయోగ్‌కి సంబంధించి

వివరాలు 2లో

## వికసిత భారత్ లక్ష్య సాధనలో
# మాది కీలక భూమిక

- అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రణాళిక
- ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంత లక్ష్యాలు
- అందుకు అనుగుణంగా తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్
- నీతి ఆయోగ్ సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి ప్రసంగం




న్యూఢిల్లీ,మే 24:వికసిత భారత్ లక్ష్య సాధన మనందరి ఆశయం. అందులో తెలంగాణ కీలక పాత్ర పోషించాలని మా ఆకాంక్ష అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. అదే స్ఫూర్తితో తెలంగా ణ రాష్ట్ర అభివృద్ధికి ప్రణాళిక సిద్ధమైందని, ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందిం చామని సీఎం ప్రకటించారు. తెలంగాణ రైజింగ్ విజన్ లోని నాలుగు కీలక అంశాలను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు. పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, వరల్డ్ క్లాస్ ఇన్ఫ్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరిపాలన లక్ష్యాలకు ప్రాధాన్యమిస్తా మన్నారు. 2047 నాటికి మన భారత దేశాన్ని సూపర్ పవర్ గా, నెంబర్ వన్ గా నిలబెట్టాలన్న మోదీ సంకల్పాన్ని ముఖ్యమంత్రి స్వాగతించారు.'వికసిత భారత్' ప్రణాళికను రూపొందించడం అభినందనీయమన్నారు. ప్రధాని మోడీ అధ్యక్షతన 11వ నీతి ఆయోగ్ సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి

వివరాలు 2లో


## కేరళను తాకిన
# రుతుపవనాలు

- 16 ఏళ్ల తరవాత ముందే వచ్చేసిన నైరుతి
- రెండురోజుల్లో ఎపిలోకి ప్రవేశించే అవకాశం



తిరువనంతపురం, మే 24: నైరుతి రుతుపవనాలు శనివారం కేరళను తాకా యి. దాదాపు ఎనిమిది రోజులు ముందుగానే కేరళలోకి రుతుపవనాలు ప్రవేశించినట్లు భారత వాతావరణ శాఖ శనివారం తెలిపింది. 2009 తర్వాత రుతుపవనాలు అంచనాల కంటే ముందుగా రావడం ఇదే మొదటిసారి. చివరి సారిగా 2009, 2001 సంవత్సరాల్లో ఇంత త్వరగా రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశిం చాయి. అప్పుడు మే 23న రాష్ట్రాన్ని రుతు పవనాలు తాకాయి. ఇప్పుడు 16 ఏళ్ల తర్వాత మళ్లీ ఇంత తొందరగా రాష్ట్రంలోకి రుతు పవనాలు ప్రవేశించడం ఇదే తొలిసారి. ఈ ఏడా ది ముందుగానే రుతుపవనాలు వస్తాయి ఐఎండి ఇప్పటికే తెలిపింది. ఈ క్రమంలో శనివరాం ఉదయం నైరుతి రుతుపవనాలు

వివరాలు 2లో



## మరో 800 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించండి

- కుమారస్వామికి సిఎం రేవంత్ వినతి

/న్యూఢిల్లీ, మే 24:హైదరాబాద్‌కు మరో 800 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించాలని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం భేటీ అయ్యారు. ఇటీ-వల హైదరాబాద్‌కు 2000 ఈవీ బస్సులు

వివరాలు 2లో

# మా పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఉంది

- పార్టీ అధినేతకు లేఖలు రాస్తే తప్పేమి కాదు
- అంతర్గత విషయాలు బయట మాట్లాడడం సరికాదు
- మా పార్టీలోనూ రేవంత్ కోవర్టులు ఉంటే ఉండొచ్చు
- కవిత లేఖపై మీడియా సమావేశంలో స్పందించిన కెటిఆర్



/హైదరాబాద్,మే24: పార్టీ అధినేతకు సూచనలు చేయాలనుకుంటే లేఖలు రాయవచ్చునని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. పార్టీ అధినేతకు లేఖలు రాస్తే తప్పేమి కాదని అన్నారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ కవిత లేఖపై కెటిఆర్ స్పందించారు. అంతర్గతంగా మాట్లాడే అంశాలు బయట మాట్లాడటం సరికాదని, పార్టీలో అందరం కార్యకర్తలమే..ఇది అందరికీ వర్తిస్తుందని చెప్పారు. తమ పార్టీలో ప్రజాస్వామ్యం ఉందని, కోవర్టులు

వివరాలు 2లో



# గిరిజన గ్రామాల అభివృద్ధికి సహకరించండి

- రోడ్ల నిర్మాణాల్లో అటవీ అధికారులు ముందుకు రావాలి
- అటవీ అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష

/హైదరాబాద్,మే24: గిరిజన గ్రామాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సీతక్క తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధికి అధికారులు చర్యలు తీసుకోవాలని, గూడాలకు రహదారి సౌకర్యం కల్పించాలని అన్నారు. శనివారం తెలంగాణ సచివాలయంలో మంత్రి సీతక్క అటవీ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక

వివరాలు 2లో

# ఏడాది కావస్తున్న సిఎంను కలవరా?

- గత ప్రభుత్వం ఛీత్కారాలను అప్పుడే మరిచారా
- సినీ పరిశ్రమ తీరుపై డిప్యూటీ సిఎం పవన్ ప్రశ్నలు



అమరావతి,మే 24: తెలుగు చిత్ర పరిశ్రమపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కార్యాలయం సంచలన ప్రకటన విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్నా.. తెలుగు సినిమా సంఘాల ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని మర్యాదపూర్వకంగా కలిశారా అని పవన్ పేషీ ప్రశ్నించింది. గత ప్రభుత్వం సినిమా రంగంవారిని, అగ్ర నటులను ఛీత్కరించిన తీరును గుర్తు చేసింది. ఇకపై ప్రభుత్వంతో వ్యక్తిగత చర్చలు ఉండవని, సినిమా సంఘాల ప్రతినిధులే రావాలని స్పష్టం చేసింది. కూటమి ప్రభుత్వం వ్యక్తులను కాదు.. సినిమా రంగం అభివృద్ధినే చూస్తుంది. ఏపీలో తెలుగు సినిమా రంగానికి పరిశ్రమ హోదా కల్పించి, అభివృద్ధి చేయాలని..

వివరాలు 2లో

## కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో
# భారీ అవకతవకలు

- మూడు బ్యారేజీల ఫౌండేషన్‌లోనే లోపాలు
- ఇరిగేషన్ శాఖ మంత్రి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



సూర్యాపేట,మే24: కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భారీ అవకతవకలు జరిగా యని ఇరిగేషన్ శాఖ మంత్రి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బహిరంగంగా ఆరోపించారు. నిజాలు బయటపడేందుకు జస్టిస్ ఘోష్ కమిష న్‌ను ఏర్పాటు చేసినట్టు స్పష్టం చేశారు. కాళేశ్వ రం ప్రాజెక్టులో మూడు బ్యారేజీల ఫౌండేషన్‌లోనే లోపాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. హుజూర్‌నగర్‌లో ఇరిగేషన్ శాఖ అధికారులతో ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపేలా ఉన్నాయి. బెరాజీలు కూలిపో యే పరిస్థితి వస్తే ప్రభుత్వంగా విచారణ జరపా ల్సిన బాధ్యత మాపై ఉంటుందని మంత్రి అన్నా రు. కమిషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా తప్పని సరిగా చర్యలు తీసుకుం టామని తెలిపారు. ఘోష్ కమిషన్‌కు నోటీ-సులు అందిన తర్వాత బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలు ప్రజలు ఖండిస్తున్నారని మంత్రి చెప్పారు. బీఆర్ఎస్ హయాంలోనే ఇంజనీర్లు ప్రాజెక్టు

వివరాలు 2లో

# మరో 800 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించండి

(మొదటి పేజీ తరువాయి)

కేటాయించారని, ప్రస్తుత నగర అవసరాలను దృష్టిలో పెట్టుకొని పీఎం–ఈ డ్రైవ్ పథకం కింద అదనంగా 800 బస్సులు కేటాయించాలని కోరారు. ఆర్టీసీ డ్రైవర్లు, మెకానిక్‌లు బస్సు నిర్వహణ చూసేలా హైబ్రిడ్ జీసీసీ మోడల్‌ను పరిగణనలోకి తీసుకోవాలని కేంద్ర మంత్రికి సీఎం సూచించారు. తెలంగాణ ఆర్టీసీ డీజిల్ బస్సుకు రెట్రోఫి–÷–టటె–డ్ చేపట్టగా అది సఫలమైందని, ఆ బస్సు నగరంలో రాకపోకలు సాగిస్తోందని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. ప్రస్తుతం ఉన్న డీజిల్ బస్సులకు రెట్రో ఫిట్‌మెంట్ అవకాశం కల్పించాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భారీ అవకతవకలు

(మొదటి పేజీ తరువాయి)

లోపాలను గుర్తించి, నివేదిక ఇచ్చారని గుర్తు చేశారు. సమస్యలపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి అధ్యక్షతన ఏర్పాటు–చేసిన కమిషన్‌ను బద్నాం చేయడం బాధాకరమన్నారు. నిర్మాణం మొదలై నెల రోజుల్లోనే ఇంజనీర్లు లోపాలు గుర్తించారు. కానీ, కమీషన్ల కోసం నాలుగేళ్లు నిర్లక్ష్యంగా వ్యవహరించారని మంత్రి విమర్శలు గుప్పిం చారు. తుమ్మడిహట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం జరిగి ఉంటే రైతులకు మేలు జరిగేది అన్నారు. కాళేశ్వరం నిర్మాణం వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ, ఇరిగేషన్ వ్యవస్థ దెబ్బతిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శాశ్వత సాగునీటి ప్రాజెక్టుగా అభివృద్ధి చేయాల్సిన కాళేశ్వరం తప్పుదోవ పట్టడం బాధాకరమని అన్నారు. ఈ వ్యాఖ్యలన్నీ చూస్తే స్పష్టంగా కనిపిస్తున్నది ఒక్కటే గత పాలనలో జరిగిన అవకతవకలు వెలుగులోకి తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా రంగంలోకి దిగినట్టు ఉంది.

# మెట్రో మలిదశకు అనుమతులు ఇవ్వండి

**- ఆర్‌ఆర్‌ఆర్‌కు ఆర్థిక అనుమతులు మంజూరు చేయండి**

**- ప్రధానిని ప్రత్యేకంగా కోరిన సిఎం రేవంత్ రెడ్డి**



**న్యూఢిల్లీ, మే 24:** నీతి ఆయోగ్ భేటీలో ప్రధాని నరేంద్రమోదీతో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా మాట్లాడారు. హైదరాబాద్ మెట్రోకు త్వరగా అనుమతులు ఇవ్వాలని సీఎం విజ్ఞప్తి చేశారు. మెట్రోకు త్వరగా అనుమతి ఇచ్చేలా పట్టణాభివృద్ధిశాఖను ఆదేశించాలని కోరారు. ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తరభాగానికి, దక్షిణ భాగానికి ఒకేసారి ఆర్థిక, మంత్రివర్గ అనుమతులు ఇవ్వాలని కోరారు. ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగం భూసేకరణకు 50శాతం ఖర్చు రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు సిద్ధమని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆర్‌ఆర్‌ఆర్‌కు సమాంతరంగా గ్రీన్‌ఫీల్డ్ రైల్వే లైన్ నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ సమీపంలో డ్రై పోర్టు ఏర్పాటు– చేస్తామని, ఈ డ్రైపోర్టును మచిలీపట్నం పోర్టుకు అనుసంధానానికి గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు, గ్రీన్‌ఫీల్డ్ రైల్వేలైన్ ఏర్పాటు– చేయాలని ప్రధానిని కోరారు.

# కెసిఆర్ చుట్టూ ఉన్నదెయ్యాలు ఎవరో కనుక్కోవాలి: పొన్నం




**/హైదరాబాద్,మే24:** కెటిఆర్ కు మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవితను ఏం అనలేక కాంగ్రెస్ పై బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శలు చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కెసిఆర్ చుట్టూ ఉన్న దెయ్యాలు ఎవరో కనుక్కోవాలని అన్నారు. కెటిఆర్ ముందు బిఆర్‌ఎస్ సమస్యను పరిష్కరించి.. కాంగ్రెస్ మాట్లాడాలని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# కేంద్ర,రాష్ట్రాలు టీమ్ ఇండియాలాగా పనిచేయాలి

(మొదటి పేజీ తరువాయి)

కీలక సమావేశం జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో జరిగిన ఈ సమావేశంలో 2047 వరకు అభివృద్ధి చెందిన భారతదేశ ప్రణాళికలపై చర్చించారు. ఈ సమావేశానికి ప్రతిపక్ష పార్టీల ముఖ్యమంత్రులు కూడా హాజరయ్యారు. ప్రధాని మోడీ వారితో టీ– తాగుతూ చర్చిస్తున్న ఫొటోలు కనిపించింది. జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మేఘాలయ ముఖ్యమంత్రి కాన్రాడ్ సంగ్మా, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుతోనూ ప్రధాని మోడీ ముచ్చటించారు. ప్రతిపక్ష ముఖ్యమంత్రులను ప్రధాని మోడీ ఆప్యాయంగా పలకరించారు. మరో ఫోటోలో ప్రధాని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులను కలిసిన దృశ్యం కనిపించింది. చంద్రబాబు నాయుడు ఎన్డీఏ కూటమిలో భాగం. కానీ.. ప్రధాని మోడీ, ఎంకే స్టాలిన్‌కి మధ్య ఇటీ–వలి భాషా వివాదంపై వాడీవేడి రాజకీయం రాజుకున్న విషయం తెలిసిందే. భాషా వివాదంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కఠిన వైఖరి తీసుకున్నారు. చంద్రబాబు నాయుడు ఈ అంశంపై మిశ్రమ వైఖరిని కనబర్చినట్లు– అనిపించింది. అయితే, నీతి ఆయోగ్ సమావేశం తర్వాత భారత్ మండపంలో ఇద్దరు నాయకులు ప్రధాని మోడీతో చాలా ఆప్యాయంగా కనిపించారు. ముచ్చట్లు–పెడుతూ.. నవ్వులు పూయించారు. మరో ఫోటోలో కాంగ్రెస్ పాలిత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జార్ఖండ్ ముఖ్య మంత్రి హేమంత్ సోరెన్ ప్రధాని మోడీని కలిసిన దృశ్యాలు ఉన్నాయి. ఈ చిత్రంలో పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ కూడా కనిపిస్తున్నారు. ప్రధాని మోడీ సీఎం రేవంత్ రెడ్డిని చాలా ఆప్యాయంగా పలకరించారు. ప్రధాని మోడీ రాష్ట్రాలకు ఓ విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి వేగాన్ని పెంచాలని, కేంద్రం, రాష్ట్రం కలిసి పనిచేస్తే ఏ లక్ష్యమూ అసాధ్యం కాదని ప్రధాని అన్నారు. ప్రతి రాష్ట్రంలో కనీసం ఒక పర్యాటక కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు.

# వికసిత భారత్ లక్ష్య సాధనలో మాది కీలక భూమిక

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడారు. పహల్గాంలో మారణకాండ సృష్టించిన ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ నిర్వహించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, భారత సైన్యానికి అభినందనలు తెలిపారు. 1971లో శ్రీమతి ఇందిరా గాంధీ నాయకత్వంలో పాకిస్థాన్ ను ఓడించి, ఆ దేశాన్ని రెండు ముక్కలుగా చీల్చిన చరిత్రను గుర్తు చేశారు. తెలంగాణ సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల గణన, బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు, ఎస్సీల ఉప వర్గీకరణకు ప్రజా ప్రభుత్వం చారిత్రా త్మక నిర్ణయాలు తీసుకుందన్నారు. తెలంగాణ సమగ్రాభివృద్ధికి ఇప్పటికే వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ, గ్రీన్ ఎనర్జీ పాలసీ, ఇన్ఫ్రా అండ్ ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీలను సిద్ధం చేసి కార్యాచరణలో పెట్టినట్లు–చెప్పారు. అభివృద్ధిలో, సంక్షేమంలో ఆయా వర్గాలకు న్యాయమైన వాటా ఇవ్వాలన్నది తమ సంకల్ప మన్నారు. అందుకే తెలంగాణలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల గణన చేపట్టాం. బీసీలకు విద్య, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ ఉపకులాల వర్గీకరణ.. ఈ రెండు చరిత్రాత్మక నిర్ణయాలను దేశంలోనే మొట్టమొదటగా తెలంగాణ అమలు చేయడం గర్వంగా ఉందన్నారు. దేశవ్యాప్త కుల గణనకు కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని ముఖ్యమంత్రి స్వాగతించారు. కులగణనలో తెలంగాణ అనుభవాలను పంచుకునేందుకు సిద్ధంగా ఉందన్నారు. 2028 నాటికి రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యాన్ని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో మహిళలకు కీలక పాత్ర ఉండేలా విధానాలు రూపొందించినట్లు–సీఎం ప్రకటించారు. మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళా సంఘాలకు రూ.లక్ష కోట్ల రుణాలు, మహిళా సంఘాలకు పాఠశాలల నిర్వహణ, శిల్పారామంలో 100 స్టాళ్లతో మహిళా బజార్ అంశాలను ప్రధానంగా ప్రస్తావించారు. సోలార్ పవర్ జనరేషన్ లోనూ భాగస్వామ్యం కల్పించి మహిళలను వ్యాపార, పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సహించే కార్యక్రమాలు అమలు చేశామన్నారు. మన దేశ భవిష్యత్తు మన యువత. తెలంగాణ రాష్ట్ర సాధనలో యువతదే కీలక పాత్ర. అందుకే యువత ఆశయాల సాధనకు అనుగుణంగా యూత్ పాలసీ అమలు చేస్తున్నాం. 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశాం, ప్రైవేటు– రంగంలో లక్ష ఉద్యోగాలు సృష్టించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఒకవైపు మానవ వనరులకు డిమాండ్ పెరుగుతున్నా మరోవైపు నిరుద్యోగ సమస్య నెలకొంది. నైపుణ్యాల కొరతే ఈ అంతరానికి కారణమని గుర్తించాం. అందుకే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ–, స్పోర్ట్స్ యూనివర్సిటీ–, పోలీస్ స్కూల్, ఇంటిగ్రే–టె–డ్ మోడల్ స్కూల్స్, ఐటీఐలను అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లుగా ఆధునీకరించి స్కిల్ శిక్షణ ఇస్తున్నామని సీఎం వివరించారు. తెలంగాణను డ్రగ్స్ ఫ్రీ స్టేట్ గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి ప్రకటించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన, వాటికి అడ్డుకట్ట వేయటంలో139 దేశాల్లో తెలంగాణ నెంబర్–1 స్థానం సాధించిన విషయాన్ని గుర్తు చేశారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువతకు రూ.5 లక్షల స్వయం ఉపాధి పథకాన్ని జూన్ 2 నుంచి ప్రారంభిస్తామన్నారు. దేశానికి రైతే వెన్నెముక అని, ఆ వెన్నెముక కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 2047 నాటికి ఇండస్ట్రీ, ఇన్ ఫ్రా విషయంలో అంతర్జాతీయ నగరాల సరసన తెలంగాణను నిలబెట్టే భవిష్యత్తు లక్ష్యంతో తెలంగాణ రైజింగ్ – 2047 విజన్ ఎంచుకున్నట్లు చెప్పారు.ఈ లక్ష్య సాధనలో తొలి అడుగుగా.. ఏడాదిన్నర కాలంలో అమెరికా, జపాన్, సింగపూర్, దక్షిణ కొరియా, దావోస్ లలో పర్యటించి రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం మొత్తాన్ని మూడు జోన్లుగా విభజించి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నామని, తెలంగాణను కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్ తెలంగాణగా విభజించి వృద్ధి సాధిస్తామన్నారు. తెలంగాణలో కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్ విభాగాల్లో మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్, మెట్రో రైల్ సెకండ్ ఫేజ్, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, మాన్యూఫాక్చరింగ్ హబ్, అగ్రిబేస్డ్ పరిశ్రములు ఏర్పాటు– చేస్తామన్నారు. సబర్మతీ రివర్ ఫ్రంట్, గంగా పునరుద్ధరణ ప్రాజెక్ట్ మాదిరిగా తెలంగాణలో మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును అభివృద్ధి చేయాలనే ఆలోచన ఉందని, మెట్రో సెకండ్ ఫేజ్, రీజనల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టులు ప్రస్తుతం డీపీఆర్ ల స్టేజ్ లో ఉన్నాయి. రేడియల్ రోడ్ల నిర్మాణం తెలంగాణ ప్రతిపాదిత డ్రై పోర్ట్ నుండి మచిలీపట్నం పోర్టుకు ఎక్స్ ప్రెస్ హైవే నిర్మాణం తెలంగాణ అభివృద్ధిలో కీలకమవుతాయన్నారు. గుడ్ గవర్నెన్స్ తో అత్యున్నత ప్రమాణాలతో పౌర సేవలను అందిస్తామని , ఇందులో భాగంగా ఇ÷ఖఒరఉ కక్షా యాప్ ద్వారా నిర్మాణ రంగానికి వేగం పెంచినట్లు సీఎం తెలిపారు. హైదరాబాద్‌ను డేటా సెంటర్ హబ్‌గా మార్చాలనే లక్ష్యం పెట్టుకున్నట్లు చెప్పారు. విద్య, వైద్యంలో అంతర్జాతీయ ప్రమాణాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

# మా పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఉంది

(మొదటి పేజీ తరువాయి)

సమయం వచ్చినప్పుడు వారే బయటపడతారని పేర్కొన్నారు. అన్ని పార్టీల్లోనూ కోవర్టులు ఉంటారని, తమ పార్టీలోనూ సిఎం రేవంత్ రెడ్డి కోవర్టులు ఉంటే ఉండొచ్చునని అన్నారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమీక్ష సమావేశాలు పెట్టాం.. అసెంబ్లీలో ఓడిపోయాం.. ఎలా ముందుకు పోవాలని 17 రోజుల పాటు– వేల మంది కార్యకర్తలతో చర్చించాం. ఆ ప్రాసెస్‌లో చాలా మంది డైరెక్ట్‌గా మైక్‌లో మాట్లాడిన వారు ఉన్నారు. కొంత మంది చిట్టీల మీద రాసిచ్చిన వారు ఉన్నారు. కొంత మంది కేసీఆర్‌కు ఉత్తరం అందించండి అని ఉత్తరాలు ఇచ్చిన వారు ఉన్నారు. మా పార్టీలో ప్రజాస్వామిక స్ఫూర్తి ఉంది. మా పార్టీ అధ్యక్షుడికి ఏవైనా సూచనలు చేయాలను కుంటే ఉత్తరాలు రాయొచ్చు. మా పార్టీలో డెమోక్రసీ ఉంది కాబట్టి.. సూచనలు సలహాలు చేస్తూ అధ్యక్షుడికి లిఖిత పూర్వకంగా, ఓరల్‌గా ఇవ్వొచ్చు అని కేటీఆర్ పేర్కొన్నారు. పార్టీలో ఏ హోదాలో ఉన్నా.. అంతర్గతంగా మాట్లాడాల్సిన విషయాలు అంతర్గతంగా మాట్లాడితేనే బాగుంటది. అధ్యక్షుడిని కలిసే అవకాశం ఉంది.. ఆఫీస్ బేరర్స్ ఉన్నారు.. వారిని కూడా కలిసే అవకాశం ఉంది. కాబట్టి కొన్ని విషయాలు అంతర్గతంగానే మాట్లాడితే బాగుంటు–ంది.. ఇది అందరికీ వర్తిస్తుంది. అన్ని పార్టీల్లో కోవర్టులు ఉంటారు.. అందులో రేవంత్ రెడ్డి కోవర్టులు ఉంటే ఉండొచ్చు అని కేటీఆర్ అన్నారు. తెలంగాణకు పట్టిన శని కాంగ్రెస్ అని,దెయ్యం రేవంత్ రెడ్డి అని విమర్శించారు. హైకమాండ్ కు డబ్బులిస్తూ రేవంత్ పదవి కాపాడుకుంటున్నారని, ఇడి ఛార్జ్‌షీట్‌లో పేరున్న రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. నాడు ఓటుకు నోటు స్కామ్.. ఇది సీటుకు రూటు– స్కామ్ అని కెటిఆర్ ఎద్దేవా చేశారు. నైతికత ఉంటే ముఖ్యమంత్రి స్వచ్ఛందం గా తప్పుకోవాలని, ఆయన తప్పుకోకుంటే అధిష్టానం తొలగించాలని సూచించారు. రేవంత్ రెడ్డి మాటల మనిషి కాదని, మూటల మనిషి అని చురకలంటించారు. రేవంత్ దిల్లీ వెళ్లి చీకట్లో బిజెపి నేతల కాళ్లు పట్టుకుంటున్నారని, అమిత్ షాను రాత్రి కలిసిన రేవంత్ బయటికొచ్చిగట్టిగా మాట్లాడారని మండిపడ్డారు. నిందలు, దందాలు, చందాలు ఇదే రేవంత్ పని అని విమర్శలు గుప్పించారు. బిఆర్‌ఎస్ పై నిందలు, కాంట్రాక్టర్లతో దందాలు, దిల్లీకి చందాలు అని కెటిఆర్ దుయ్యబట్టారు. బిజెపి ఎంపిల భూదందాలకు సిఎం వత్తాసు పలుకుతున్నారని, బిజెపి నేతలు రాష్ట్ర కాంగ్రెస్ నేతలను ఎందుకు కాపాడుతున్నారని ప్రశ్నించారు. అందుకే నేషనల్ హెరాల్డ్ కేసుపై నేతలు మాట్లాడట్లేదని అన్నారు. చిత్తశుద్ధి ఉంటే అన్ని అంశాలపై కేంద్రం చర్య తీసుకోవాలని కెటిఆర్ కోరారు. కేంద్రం స్పందన కోసం నెలరోజులు ఎదురు చూస్తామని, నెల తర్వాత పార్టీలో చర్చించి కార్యాచరణ ప్రకటిస్తాం అని కెటిఆర్ స్పష్టం చేశారు. తెలంగాణకు పట్టిన శని కాంగ్రెస్.. దయ్యం రేవంత్ రెడ్డి.. ఈ దయ్యాన్ని, శనిని ఎలా వదిలించాలనేది మా టార్గెట్‌అన్నారు.

# గిరిజన గ్రామాల అభివృద్ధికి సహకరించండి

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశాలు జారీ చేశారు. రహదారి సదుపాయం లేకపోతే తమ ప్రాంతాలు ఎలా అభివృద్ధి సాధిస్తాయని అధికారులను మంత్రి సీతక్క ప్రశ్నించారు. మా ప్రాంతం అభివృద్ధి కావద్దా అని నిలదీశారు. హైదరాబాద్ వంటి నగరాల్లో స్కై వేలు, హైవేలు, ఆరు వరుసల రోడ్లు వస్తున్నాయని తెలిపారు. అటవీ అభయారణ్య చట్టాల కారణంగా ములుగు వంటి ప్రాంతాల్లో సింగల్ రోడ్లు కూడా రావడం లేదని మంత్రి సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు అటవీశాఖ సహకరించాలని మంత్రి సీతక్క కోరారు.అటవి చట్టాలను ఉల్లంఘించాలని తాము చెప్పడం లేదని మంత్రి సీతక్క అన్నారు. సరైన రహదారులు సదుపాయాలు రాక తాము చీకట్లోనే మగ్గిపోవాలా అని ఆందోళన వ్యక్తం చేశారు మంత్రి సీతక్క. అడవి ప్రాంతాలు, ఆదివాసి ప్రాంతాల్లో అభివృద్ధి జరగనీయకపోతే అంతరాలు పెరుగుతాయని అన్నారు. ఆదివాసీలు ఆదిమానవులలాగానే మిగిలిపోతారని చెప్పుకొచ్చారు. ఆదివాసి ప్రజల కోసం ఏజెన్సీలో బైక్ అంబులెన్స్‌లను అందుబాటు–లోకి తెచ్చామని గుర్తుచేశారు. వర్షాకాలంలో రోడ్డు లేకపోవడంతో బురదలో కూరుకుపోతున్నాయని వాపోయారు. వన్యప్రాణులకు ప్రమాదమని రహదారులు వేయనీయకపోతే ఎలా అని

# కేరళను తాకిన రుతుపవనాలు

(మొదటి పేజీ తరువాయి)

కేరళను తాకా యని కేంద్ర వాతావరణ శాఖ ప్రకటించింది. దీంతో కేరళలో విస్తారంగా వర్షాలు కురుస్తు న్నాయి. వాతావరణ శాఖ చల్లని కబురు చెప్పడంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇక మరో రెండు రోజుల్లో రుతు పవనాలు విస్తరిస్తాయి. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించనున్నాయి. 2009లో మే 23న రుతుపవనాలు ప్రవేశించాయి. మళ్లీ ఇన్నాళ్లకు త్వరగా రుతుపవనాలు వచ్చాయి. సాధారణ తేదీ కంటే 8 రోజులు ముందే రుతుపవనాలు వచ్చినట్లు–ఐఎండీ పేర్కొంది. వాస్తవంగా రోహిణి కార్తె సమయంలో ఎండలు మండిపోతుంటాయి. అలాంటిది ఈ ఏడాది ఆ పరిస్థితులు తలెత్తలేదు. ఇక రోహిణి కార్తె మే 25 ఆదివారం రానుంది. ఇది జూన్ 8 వరకు ఉంటుంది. రాహిణి కార్తె సమయంలో ఎండలు భగభగ మండిపోతాయి. తీవ్ర ఉష్ణోగ్రతతో బండరాళ్లు కూడా పగిలిపోతాయంటారు. అలాంటిది ఈ ఏడాది ఆ పరిస్థితులు కనిపించకపోవడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తొలిసారిగా 1918 మే 11న రుతుపవనాలు ప్రవేశించిన రికార్డ్ ఉంది. అలాగే రుతుపవనాలు ఆలస్యంగా వచ్చిన రికార్డు ఉంది. 1972లో జూన్ 18న రుతుపవనాలు ప్రారంభమయ్యాయి. గత 25 సంవత్సరాల్లో అత్యంత ఆలస్యంగా రుతుపవనాలు 2016లో వచ్చాయి. జూన్ 9న రుతుపవనాలు కేరళలోకి ప్రవేశించాయి. ఇదిలా ఉంటే రుతుపవనాల రాకతో మే 29 వరకు కేరళ, తీరప్రాంత కర్ణాటకలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. గంటకు 40–50 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. తమిళనాడు, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లలో కూడా రాబోయే ఐదు రోజుల్లో అక్కడక్కడ వర్షాలు మరియు ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

# ఏడాది కావస్తున్న సిఎంను కలవరా?

(మొదటి పేజీ తరువాయి)

ఈ రంగంలో ఉన్నవారి గౌరవమర్యాదలకు భంగం వాటిల్లకుండా చూస్తుంటే.. తెలుగు సినీ రంగంలో ఉన్నవారికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పట్ల కనీస మర్యాద, కృతజ్ఞత కనిపించడం లేదు. ఎన్.డి.ఏ. కూటమి ప్రభుత్వం ఏర్పా–టై ఏడాది కావస్తున్నా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని తెలుగు సినిమా సంఘాలు కనీసం ఒకసారి కూడా మర్యాదపూర్వకంగా కలవలేదు. కేవలం తమ చిత్రాల విడుదల సందర్భంలో ప్రభుత్వం ముందుకు రావడం మినహా, చిత్ర రంగం అభివృద్ధి కోసం సంఘటితంగా రాలేదు. అందరూ కలసి రావాలి అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించినా సానుకూలంగా స్పందించలేదు. తెలుగు సినిమా రంగంలోని అగ్ర నటు–లను, సాంకేతిక నిపుణులను గత ప్రభుత్వం ఛీత్కరించి.. ఇక్కట్ల పాలు చేసిందో తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి, నిర్మాతల మండలి, మూవీ ఆరిస్ట్స్ అసోసియేషన్ లాంటి సంఘాలు మరిచి పోయినట్లున్నాయి. రూ.కోట్ల రూపాయల పెట్టుబడులతో రూపొందే చిత్రాలకు అన్ని విధాలా ప్రోత్సాహం ఇవ్వడంతోపాటు–, సృజనాత్మకత ముడిపడిన ఈ వ్యాపారంలో ఉన్నవారి గౌరవ మర్యాదలకు భంగం వాటిల్లకూడదు. గత ప్రభుత్వం వ్యక్తులను చూసి పనులు చేసేది. కక్ష సాధింపులకు దిగేది. తమకు నచ్చనివారి సినిమాల విడుదల సమయంలో తహసీల్దార్లను థియేటర్ల దగ్గర నియమించి ఎన్ని ఇబ్బందులుపెట్టిందో నిర్మాతలు మరచిపోతే ఎలా? ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చెప్పిన విధంగానే కూటమి ప్రభుత్వం వ్యక్తులను చూడలేదు.అక్కినేని నాగార్జున కుటుంబానికి చెందినవారి చిత్రం విడుదలైనప్పుడు సైతం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తగిన విధంగా ప్రోత్సహించింది. వ్యవస్థ బాగుండాలి, దానిపై ఆధారపడ్డవారు ఇబ్బందిపడకూడదు అనేదే కూటమి ప్రభుత్వ విధానం. తెలుగు సినిమా రంగంవారు తమ సినిమా విడుదల సమయంలో వ్యక్తిగతంగా వచ్చి అర్జీలు ఇచ్చి, టిక్కెట్ ధర పెంచమని కోరడం ఎందుకు.. అందరూ కలసి వచ్చి ప్రభుత్వంతో స్పష్టంగా చర్చించమని పవన్ కల్యాణ్ గారు సూచించారు. దిల్ రాజు, అల్లు అరవింద్, డి.సురేశ్ బాబు, వై.సుప్రియ, చినబాబు, సి.అశ్వనీదత్, నవీన్ ఎర్నేని తదితర

## మృతుడి కుటుంబాన్ని పరామర్శ, ఆర్థిక సహాయం



**వెంకటాపూర్(రామప్ప) ప్రతినిధి మే 23(పీపుల్స్ న్యూస్)** మండలం లోని బిసికాలనీ కి చెందిన సుదగాని మునేందర్ గత సంవత్సరం నుంచి క్యాన్సర్ తో బాధపడుతూ ఇటీవలే మరణించగా వారి కుటుంబానికి ఆదర్శ యూత్ అండగా నిలిచారు. మృతుడికి భార్య, ఇద్దరు ఆడపిల్లలు లక్కీ, హనీలు ఉన్నారు.వారిని యూత్ సభ్యులు శనివారం పరామర్శించి, ఓదార్చారు. కుటుంబ సభ్యులు మనోధైర్యాన్ని కోల్పోవద్దని, ఎల్లప్పుడూ ఆదర్శ యూత్ అండగా ఉంటుందని వారికి ధైర్యాన్ని కల్పించారు. యూత్ ఆధ్వర్యంలో రూ.16 వేలు, కాలనీ ప్రజలు రూ.4200 ఆర్థిక సహాయాన్ని అందించి సహృదయాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ యూత్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## సరస్వతీ పుష్కరాల్లో వర్షంలో ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించిన ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే ఐ పి ఎస్



**భూపాల పల్లి మే 24 (పీపుల్స్ న్యూస్)**:శుక్రవారం రాత్రి కాళేశ్వరంలో కురిసిన భారీ వర్షానికి పార్కింగ్ స్థలాలు,హోల్డింగ్ పాయింట్లు బురద మయం కావడంతో రాత్రికి రాత్రే రంగంలోకి దిగిన కలెక్టర్, రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే సమన్వయంతో యుద్ధ ప్రాతిపతికన చర్యలు చేపట్టి కొన్ని ప్రత్యామ్నాయ పార్కింగ్ స్థలాలు, హోల్డింగ్ ప్రదేశాలను సిద్ధం చేశారు. శనివారం వేలాది వాహనాల్లో లక్షలాదిగా భక్తులు తరలి రావడంతో ట్రాఫిక్ జామ్ అయింది. దీంతో రంగంలోకి దిగిన ఎస్పీ కిరణ్ ఖరే కాలినడకన, ఏఎస్పీలు చేతన్ నితిన్, రాహుల్ రెడ్డి, సిఐ రామచందర్ రావుతో కలిసి కాళేశ్వరం నుంచి అన్నారం వరకు ట్రాఫిక్ జామ్ మార్గాన్ని వర్షంలో తడుస్తూ, సిబ్బందికి వాకి టాకీ ద్వారా ఎప్పటికప్పుడు చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేస్తూ, ట్రాఫిక్ పునరుద్ధరణకు చర్యలు తీసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ సరస్వతి పుష్కరాలకు లక్షలాదిగా తరలివస్తుండడంతో పాటు పుష్కర స్నానానికి మరో రెండు రోజులే మిగిలి ఉండటంతో భక్తులు పెద్ద ఎత్తున వాహనాల్లో తరలిస్తున్నారని,భక్తుల భద్రతా,ట్రాఫిక్ నియం త్రణకు పటిష్ఠ చర్యలు తీసుకోవాలని,పోలీసు యంత్రాంగం అనునిత్యం అప్రమత్తంగా వ్యవ హరించాలని అన్నారు.పుష్కరాల్లో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా సేవలు అందించాలని అన్నారు. ఎలాంటి ప్రమాదాలు జరగ కుండా సురక్షిత ప్రయాణాలు చర్యలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

### సరస్వతి పుష్కరాల ముగింపు రోజైన 26వ తేదీ సోమవారం సాయంత్రం సరస్వతి ఘాట్ వద్ద ప్రత్యేకమైన "సరస్వతి నవరత్నమాలా హారతి" కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు



**భూపాల పల్లి మే 24 (పీపుల్స్ న్యూస్)**:. ఈ హారతిని కాశీ నుండి వచ్చిన ప్రముఖ పూజారులు నిర్వహించనున్నారని తెలిపారు. అదేరోజు ఉదయం, భక్తుల ఆధ్యాత్మికతకు అనుగుణంగా కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో కూడా ప్రత్యేక హారతి కార్యక్రమం నిర్వహించబడుతుం దని,ఈ ఘట్టాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హారతిని దర్శించవలసిందిగా కలెక్టర్ సూచించారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందించిన శాసన మండల ప్రతిపక్ష నేత సిరికొండ..



**రేగొండ,మే 24(పీపుల్స్ న్యూస్)**: భూపాలపల్లి నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన లబ్ధిదారుకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను తెలంగాణ తొలి మాజీ స్పీకర్, శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి అందజేశారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన లబ్ధిదారులకు సమాచారం అందించి సీఎంఆర్ఎఫ్ చెక్కులను శాసన మండలి ప్రతిపక్షనేత సిరికొండ అందించారు.భూపాలపల్లి నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన శాసన మండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారి చేతుల మీదుగా రేగొండ మండలం రంగయ్యపల్లి గ్రామానికి చెందిన బింగి బిక్షపతి, కొత్తగట్టు గ్రామానికి చెందిన సంపత్, కన్నెబోయిన ఐలయ్య, బంగ్లాపల్లి గ్రామానికి చెందిన గోనెల అశోక్, చింతలపల్లికి చెందిన రెడ్డబోయిన కుమార్, ముష్క నర్సయ్య, పర్ష అఖిల తదితరులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందుకున్నట్లు రేగొండ మండల యూత్ నాయకులు బింగి బిక్షపతి తెలిపారు.

## ముగిసిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

**.క్రికెట్ పోటీల్లో వెంకటాపూర్ క్రీడాకారుల ప్రతిభ.**
**.విజేతగా వెంకటాపూర్ (రామప్ప).**
**.రన్నర్ గా భూపాలపల్లి.**




**ములుగు ప్రతినిధి మే 24 (పీపుల్స్ న్యూస్)**:ములుగు జిల్లా వెంకటాపూర్ ( రామప్ప) మండలానికి, చెందిన క్రికెట్ క్రీడాకారులు జయశంకర్ జిల్లా భూపాలపల్లి లో, జరిగిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో పాల్గొని,అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు.మొత్తంగా 45 టీములతో తలపడి, జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచారు.అంజనిపుత్ర ఎస్టేట్ వారు స్పాన్సర్ చేసిన ట్రోఫీ తో పాటు,50 వేల రూపాయల నగదు,గెలుచుకున్నారు.ఈ సందర్భంగా క్రీడాకారులను, వెంకటాపూర్ మండలానికి చెందిన పలువురు క్రీడాకారులు, క్రికెట్ అభిమానులు, ప్రజలు అభినందించారు. భవిష్యత్తులో, రాష్ట్ర స్థాయి క్రికెట్ లో పాల్గొని వెంకటాపూర్ మండలానికి, ములుగు జిల్లాకు, మంచి గుర్తింపుని తీసుకురావాలని ఆకాంక్షించారు.

## విజయవంతంగా ముగిసిన వ్యాయామ విద్య ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం..

**రేగొండ,మే24(పీపుల్స్ న్యూస్)**:జడ్పీహెచ్ఎస్ ఘన్పూర్ ఉన్నత పాఠశాలలో గత ఐదు రోజుల నుండి వ్యాయామ విద్య ఉపాధ్యాయులకు జరుగుతున్న శిక్షణా కార్యక్రమం విజయ వంతంగా శనివారంతో ముగిశాయని సెంటర్ ఇంచార్జ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేసు సతీష్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఐదు రోజుల నుండి డిఆర్పిలు ఎంతో కష్టపడి ప్రణాళిక బద్ధంగా వ్యాయామ విద్య ఉపాధ్యాయులకు శిక్షణను ఇవ్వడం జరిగిందని, వారిచ్చిన శిక్షణ పట్ల వర్షం వ్యక్తం చేశారు పాఠశాల విద్యాశాఖ పక్షాన శిక్షణ ఇచ్చిన నలుగురు డిఆర్పి లకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ కుమార్ ఘన సన్మానం చేయడం జరిగిందన్నారు.





అనంతరం సన్మాన గ్రహీతలు సిరంగి రమేష్ తమ్మనవేని రాజయ్య సూదం సాంబమూర్తి నూకల లింగయ్య మాట్లాడుతూ.. ఈ ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం లో షెడ్యూల్ ప్రకారం ప్రణాళిక బద్ధంగా వ్యాయామ విద్య ఉపాధ్యాయులు అందరికీ శిక్షణను ఇవ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో ఇద్దరు వ్యాయామ విద్య ఉపాధ్యాయులకు జి విజిత, గుండెల్లి రాజయ్యలకు బెస్ట్ పార్టిసిపేషన్ అప్రిసియేషన్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఊరుగొండ ఉప్పలయ్య డిఆర్పిలు సిరంగి రమేష్ తమ్మనవేని రాజయ్య సూధం సాంబమూర్తి నూకల లింగయ్య పాఠశాల స్థానిక ఫిజికల్ డైరెక్టర్ కోసరి సరిత జి సురేష్ జి విజిత సరస్వతి ప్రసాదు గాజర్ల శ్రీనివాస్ స్వరూప రాణి జ్యోతి సందీప్ రెడ్డి పూర్ణిమ సుమత హేమలత రాజేశ్వరి సంగీత రాజబాబు రవళి సులోచన తదితరులు పాల్గొన్నారు.

## అటవీ సమస్యల ,పర్యావరణం, అడవులు, శాస్త్ర & సాంకేతిక విజ్ఞానం ( ఎఫ్ఓ ఆర్ ఐ) విభాగం పై పిఆర్&ఆర్డి, మహిళా & శిశు సంక్షేమ శాఖ మంత్రితో కలిసి, పూర్వ వరంగల్ , ఆదిలాబాద్ జిల్లాల అన్ని ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు & ఆర్&బి అధికారులు & పంచాయతీరాజ్ అధికారులతో అటవీ సమస్యలపై సమీక్షా సమావేశం

**ములుగు ప్రతినిధి మే 24 (పీపుల్స్ న్యూస్)**:వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ దివాకర I టి.ఎస్. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హల్ నుండి పాల్గొన్నారు.ఉమ్మడి వరంగల్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలలో పంచాయతీ, ఆర్ అండ్ బీ, మౌలిక వసతులకల్పన సంబంధిత పనులకు అటవీ శాఖ అనుమతులకి ఏర్పడిన ఇబ్బందులను పరిష్కరించేందుకు రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం.హాజరైన ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్, పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ... ఈ రెండు ఉమ్మడి జిల్లాల పరిధిలోని కలెక్టర్లు, ఎంఎల్ఏ, ఎం ఎల్సీ, సీసీఎఫ్, డీఎఫ్ఓ, ఐటిడిఏ అధికారులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో పాల్గొన్న మంత్రి సీతక్క మాట్లాడుతూ హైదరాబాద్ వంటి నగరాల్లో స్కై వేలు, హైవేలు, ఆరు వరుసల రోడ్లు వస్తున్నాయి అటవీ అభయారణ్య చట్టాల కారణంగా ములుగు వంటి ప్రాంతాల్లో సింగల్ రోడ్లు కూడా రావడం లేదు రహదారి సదుపాయం లేకపోతే మా ప్రాంతాలు ఎలా అభివృద్ధి సాధిస్తాయి మా ప్రాంతం అభివృద్ధి కావద్దా సరైన రహదారులు సదుపాయాలు రాక మేము చీకట్లోనే మగ్గిపోవాలా అడవి ప్రాంతాలు,ఆదివాసి ప్రాంతాల్లో అభివృద్ధి జరగనీయక పోతే అంతరాలు పెరుగుతాయి ఆదివాసీలు ఆదిమ మానవులగానే మిగిలిపోతారు ఆదివాసి ప్రజల కోసం ఏజెన్సీలో బైక్ అంబులెన్సను అందుబాటులోకి తెచ్చాము వర్షాకాలంలో రోడ్డు లేకపోవడంతో బురదలో కూరుకు పోతున్నాయి ఏజెన్సీ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు అటవీశాఖ సహకరించాలని అన్నారు.అడవి చట్టాలను ఉల్లంగించాలని చెప్పడం లేదు వన్యప్రాణులకు ప్రమాదం అని రహదారులు వేయనీయకపోతే ఎలా?వన్యప్రాణులకు ప్రత్యేక బ్రిడ్జిలు వేయడం ద్వారా వాటిని కాపాడొచ్చు ఇతర రాష్ట్రాల్లో ఏ రకంగానైతే అటవీ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారో ఇక్కడ కూడా అవే నిబంధనలను అమలు చేయాలని కోరుతున్నాము ప్రజల సౌకర్యార్థం అటవీ అభయారణ్య చట్టాల్లో కొన్ని సడలింపులు ఉన్నాయి వాటిని వర్తింపజేసి ములుగు అదిలాబాద్ భద్రాద్రి కొత్తగూడెం బండి ప్రాంతాల్లో రోడ్ల సదుపాయం కల్పించండిమేడారం జాతర కోసం ప్రత్యామ్నాయ రోడ్ల నిర్మాణానికి అనుమతులు ఇవ్వండి





## లొంగిపోయిన మావోయిస్టులకు రివార్డు అందజేత

**ములుగు ఎస్పీ శబరీష్**






**ములుగు ప్రతినిధి మే 24 (పీపుల్స్ న్యూస్)**:తెలంగాణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మావోయిస్టుల లొంగుబాటు పాలసీలో భాగంగా ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ముందు సరెండర్ అయిన, మడివి మంగలి ఉరఫ్ నవ్య కు లక్ష రూపాయల రివార్డును, దూది జయరాం కి 25 వేల రూపాయల నగదు చెక్కును రివార్డు కింద అందజేసిన ఎస్పీ

## జేరిపోతుల ఐలమ్మ కుటుంబాన్ని పరామర్శించిన మేస్త్రి సంఘం నాయకులు



**రేగొండ 24 మే (పీపుల్స్ న్యూస్)**: జేరిపోతుల ఐలయ్య కుటుంబాన్ని పరామర్శించిన మేస్త్రి సంఘ సభ్యులు గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన జేరిపోతుల సారమ్మ కుటుంబాన్ని శనివారం పరామర్శించి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మేస్త్రి సంఘ సభ్యులుఇట్టి కార్యక్రమంలో మేస్త్రి సంఘం మండల అధ్యక్షులు పసుల రాకేశ్ సీపీఐ మండల ఉపాధ్యక్షుడు కాతరాజు తిరుపతి. యూనియన్ సీనియర్ లీడర్ బూర బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## సీసీఐ జిన్నింగ్ మిల్లులు వ్యవసాయ శాఖ అధికారుల పై రాష్ట్ర ప్రభుత్వం వేసిన కమిటీ త్వరగా నెగ్గు తేల్చాలి

**అఖిల భారత కిసాన్ ఫెడరేషన్ రాష్ట్ర కోశాధికారి జి చంద్రయ్య డిమాండ్.**

**ములుగు ప్రతినిధి మే 24 (పీపుల్స్ న్యూస్ )**:2024- 25 సంవత్సరంలో ములుగు జిల్లాలో పత్తి పండించిన రైతులను, సిసిఐ కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర రాకుండా ఎం.ఎస్.పి రేటు రూ. 7400 నుండి, 7500 వరకు కేంద్ర జౌళి శాఖ సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. ములుగు జిల్లాలో జిన్నింగ్ మిల్లులు వద్ద కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన సిసిఐ రైతులను నిలువు దోపిడీ చేసింది నేరుగా రైతులు పత్తి తీసుకువస్తే అనేక కొర్రీలు పెట్టి, తేమ శాతం ఎక్కువ ఉన్నదని క్వాలిటీ లేదని ఇబ్బందులు పెట్టి ఖరీదు చేయకుండా వారు తీసుకొచ్చి నటువంటి బండ్లను, వెహికల్స్ లను రోజుల తరబడి అన్లోడ్ కాకుండా ఇబ్బందులకు గురి చేసినారు. ఇబ్బందులను తట్టుకోలేక రైతులు సీసీఐ కొనుగోలు కేంద్రాల వద్దకు రైతులు అమ్ముకోవడానికి ఇబ్బంది పడ్డారు. ప్రతిని అమ్ముకోలేక పోయినారు. మధ్య దళారీలైన గ్రామాల్లో ప్రైవేటు వ్యాపారులను ప్రోత్సహించి, మిల్లు యజమానులు, వ్యవసాయ శాఖ అధికారులు, సీసీఐ అధికారుల కుమ్మక్కై దళారులు గ్రామాల్లో ఇంటింటి కి తిరిగి ఇంటి వద్దనే 6000 కింటాకు, 6200 కింటాకు రెండు కిలోల కటింగ్ తో పెద్ద ఎత్తున రైతులను దోచుకున్నారు. దళారులు తెచ్చిన ప్రత్తిని సీసీఐ అధికారులు ఎటువంటి కొర్రీలు పెట్టకుండా కొనుగోలు చేసినారు. దీనికి ప్రతిఫలంగా ఎమ్మెస్పీ ధర 7400 నుంచి, 7500 కు రేటు పెట్టి, సీసీ అధికారులు కొనుగోలు చేసినారు. కమిషన్లకు ఆశపడి సీసీఐ అధికారులు వ్యవసాయ శాఖ అధికారులు కౌలు రైతుల పేరుతో పత్తి అమ్ముకునే విధంగా అనుమతి పత్రాలను జారీ చేసిన వ్యవసాయక అధికారులు జిన్నింగు మిల్లు, వ్యవసాయ శాఖ సీసీఐ , ప్రైవేటు వ్యాపారులు కుమ్మక్కై పెద్ద ఎత్తున రైతులను దోచుకున్నారు. ఆరుగాలం కష్టపడి ఎండనకా, వాననకా చీడ,పీడల బెడద నుండి కూలి రేట్ల బాధ నుండి అనేక ఖర్చులను పెట్టి సేద్యం ఖర్చులు విపరీతంగా పెరిగి కష్టపడ్డ రైతుకు మార్కెట్లో అమ్ముకునేటప్పుడు ఈ విధంగా దోపిడి జరిగినందుకు పత్తి రైతు నిలువు దోపిడీ గురైనారనీ, వ్యవసాయం చేయలేక చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారనీ కొంత మంది రైతులు పట్టణాలకు వెళ్లి కూలి పనులు చేసుకుంటున్నారు. పత్తి రైతులు ఇంకో విధమైన దోపిడి కూడా ఎదుర్కొన్నారు తన పండించుకున్నటు వంటి పంటను ఒక వెహికల్ లో కొనుగోలు కేంద్ర వద్దకు తీసుకు వచ్చినప్పుడు సీసీఐ అధికారులు కొనుగోలు చేసిన తర్వాత మిల్లు గోదాములో అన్లోడ్ సమయంలో పత్తి బాగాలేదని అన్లోడ్ చేయమని, బండి రిటర్న్ తీసుకుపోవాలని పత్తి బాగాలేదని భయ భ్రాంతులకు గురిచేసి, లోడు కాంట వేసినటువంటి వేటును తగ్గించి ఒక వెహికల్ కు 50 కిలోలు, డీసీఎం అయితే 100 కిలోలు 20 కిలోల బాట్లు వేసి, తూకం తగ్గించి కాంట పట్టి రైతు చేతిలో పెట్టిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఈ రకమైన దోపిడీ అరికట్టడం లో సంబంధిత అధికారులు పర్యవేక్షణ లేకపోవడం ఇష్టానుసారంగా రైతులు దగబడ్డారు. ఇంత దోపిడీ జరిగిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇంక్వియర్ కమిటీ వేసినారు. ఆ కమిటీ పారదర్శకంగా విచారణ చేసి, దోషులను కఠినంగా శిక్షించాలి అక్రమ సంపాదనకు అలవాటు పడ్డ అధికారులు జిన్నింగు మిల్లు యజమానులపై పీడీ యాక్ట్ పెట్టి తగిన చర్యలు తీసుకోవాలని, 2025- 26 సంవత్సరానికి పత్తి కొనుగోలు గోల్మాల్ జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అఖిల భారత ఫెడరేషన్ రాష్ట్ర కోశాధికారి జి చంద్రయ్య డిమాండ్ చేశారు.



## పెద్ది శృతి ముదిరాజ్ మరణం బాధాకరం

**యువత క్షణికావేశంతో తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దు.**
**యువత చదువులో పాస్ కావడం ముఖ్యం కాదు జీవితంలో పాస్ కావలి.**
**పులి దేవేందర్ ముదిరాజ్**
**మెపా వ్యవస్థాపక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు**



**ములుగు ప్రతినిధి మే 24 (పీపుల్స్ న్యూస్)**:తాడ్వాయి మండల కేంద్రములోని ఇంద్రనగర్ కు చెందిన పెద్ది శృతి మరణ వార్త తెలుసుకోని ఈరోజు వారి నివాసానికి వెళ్లి శృతి చిత్రపటానికి పూలమాల వేసి, మౌనం పాటించిన మెపా వ్యవస్థాపక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ ,రాష్ట్ర,ములుగు జిల్లా కమిటీ సభ్యులు.ఈ సందర్భంగా పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ జాతి యువత క్షణికావేశంతో తొందరపాటు నిర్ణయాలు తీసుకోని,కన్న తల్లిదండ్రులకు గర్భశోకం తీసుకురవద్దని, మంచి ఉన్నత విద్యాభ్యసించి భవిష్యత్తులో ఉన్నతమైన స్థాయిలో ఉంటూ తల్లిదండ్రుల ఆశయాలను నేరవేర్చి, సమాజానికి ఆదర్శంగా ఉండాలని, యువత చదువులో పాస్ కావడం ముఖ్యం కాదు జీవితంలో పాస్ కావలి అని తెలిపారు.అనంతరం మెపా ములుగు జిల్లా అధ్యక్షులు అచ్చునూరి కిషన్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ బిడ్డలు మెపాను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని విద్య, ఉద్యోగ, సాధికారత కోసం కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి ముదిరాజ్, సింగారపు రామకృష్ణ ముదిరాజ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్ళ రవీందర్ ముదిరాజ్, ములుగు జిల్లా గౌరవ అధ్యక్షులు బండి రాజు ముదిరాజ్, వెంకటయ్య, ములుగు నియోజక వర్గం అధ్యక్షులు ద్యాగల సలేందర్, రాజేందర్, తాడ్వాయి కుల పెద్దలు కళ్లబోయిన భద్రయ్య, రంగరబోయిన జగదీష్ ముదిరాజ్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆదివారం,
మే 25, 2025
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# చెరువును చెర పట్టడం ఖాయం


**- మాయమౌతున్న మెహబూబ్ కుంట..!**

**- హైడ్రా దృష్టి పెట్టాలంటున్న ప్రజలు.**

**- ఒక్కప్పుడు నీటితో తొణికిసలాడే కుంట.!**

**కుత్బుల్లాపూర్ : మే 24 (పీపుల్స్ న్యూస్)**

కుత్బుల్లాపూర్ రెవెన్యూ పరిధిలో మరో చెరువు ప్రజలకు కనిపించకుండా మాయం అయ్యే సమయం దగ్గర పడు తున్నట్లు కనిపిస్తుంది. అనేక చెరువులు కుంటలు గతంలో కబ్జాకు సంగతి తెలిసిందే.. ఇక కొత్తగా సూరారం కాలనీలోని సర్వేనెంబర్ 183 మెహబూబ్ కుంటను మాయం చేసేందుకు కొందరు ఇప్పటికే ఏర్పాట్లు చేస్తున్నట్లు కనిపిస్తోంది. మొత్తం 6 ఎకరాల 37 గుంటలు విస్తీర్ణంలో నిండుకుండలా తోనికి సలాడే ఈ చెరువును కొందరు కబ్జా చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఇప్ప టికే చెరువు కొంత భాగాన్ని పూడ్చి ఫెన్సింగ్ వేసుకుం టున్న దృశ్యం కనిపిస్తోంది. స్థానికంగా ఉండే కొందరు ఏదో ఒక విధంగా చెరువును చెర పట్టడం ఖాయం గా కనిపిస్తుందని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





**ప్రభుత్వ ఆస్తులను అధికారులే కాపాడాలి..!**


భావితరాల అవసరాల కోసం ప్రభుత్వ స్థలాలను కాపాడుకోవాల్సిన బాధ్యత రెవిన్యూ అధికారుల పైనే ఉందని ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికే అనేక ప్రాంతాలలో చెరువును పూడ్చి నిర్మాణాలు చేస్తున్న సంఘటనలు కంటికి కనిపిస్తున్నప్పటికీ, మరో చెరువు మాయమయ్యేందుకు సిద్ధ పడుతుండగా దానిని కట్టడి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులదే. సూరారం కాలనీలోని సర్వేనెంబర్ 183 మహబూబ్ కుంట చెరువు సుమారు 6 ఎకరాల 37 గుంటల విస్తీర్ణంలో ఉండేది, కానీ కొందరు దానిని కబ్జా చేసేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. చెరువుకు సమీపంలో ఉండే కొందరు వ్యక్తులే ఈ కార్యక్రమానికి పూనుకుంటున్నట్లు తెలుస్తోంది



**అధికారులు మహబూబ్ గుంటను పరిశీలించాల్సిందే..! ?**





సూరారం కాలనీలోని ఉన్న మేహబూబ్ కుంటను కాపాడాలని స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నారు. సర్వేనెంబర్ 183 సూరారం కాలనీలో ఉన్న మెహబూబ్ కుంట కొన్ని రోజుల తర్వాత మాయమయ్యే పరిస్థితి కనిపిస్తోంది. ప్రభుత్వ ఆస్తులను కాపాడుకోవాల్సినటువంటి అధికారులు తమకేం పట్టదు అన్నట్లు వ్యవహరిస్తూ ఇష్టారాజ్యంగా ముడుపులు తీసుకుంటున్నట్లు స్పష్టమైన సమాచారం ఉంది. ఇక్కడ ఉన్న మెహబూబ్ కుంట అనేక పశు పక్షాదులకు దాహార్తి తీర్చడంతో పాటు స్థానికుల అవసరాలకు సైతం ఉపయోగపడగలుగుతుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు మహబూబ్ కుంటను సర్వే చేసి ఆక్రమణకు గురైన మెహబూబ్ కుంటస్థలాన్ని మొత్తం రాబట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఒకవేళ కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వహిస్తే.. ఆ బాధ్యత అధికారుల దేనిని ప్రజల స్పష్టం చేస్తున్నారు.

# 303 ప్లాట్ నెంబర్

## శ్రీరామ్ నగర్ G+2 , అనుమతి G+4+ పెంట్ హౌస్. నిర్మాణం

## పట్టించుకోని అధికారులు.!





**కుత్బుల్లాపూర్ : మే 24 (పీపుల్స్ న్యూస్)** అక్రమ నిర్మాణాలు వలన ప్రభుత్వ ఖజానాకు భారీ ఘండి పడుతున్నప్పటికీ పట్టణ ప్రణాళిక విభాగపు అధికారులు మాత్రం తమకేం పట్టదు అన్నట్లు వ్యవహరిస్తున్న తీరు సర్వత్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గాజులరామారం సర్కిల్ 26 పరిధిలో అనేక అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. శ్రీరామ్నగర్ లోని ప్లాట్ నంబర్ 303 లో ఓ నిర్మాణదారుడు పట్టణ ప్రణాళిక విభాగపు అధికారుల నుండి ఇంటి నిర్మాణం కోసం కేవలం %+%ం2 అనుమతులు మాత్రమే తీసుకొని అనంతరం %+%ం4ం పెంట్ హౌజ్ నిర్మిస్తున్నారు. దీనివలన ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతున్నప్పటికీ పట్టించుకునే అధికారులే కనిపించడం లేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారులకు తెలిసే జరుగుతుందా..?**

గాజులరామారం సర్కిల్ 26 పరిధిలోని అక్రమ నిర్మాణాల కొనసాగింపు పట్టణ ప్రణాళిక విభాగపు అధికారులకు తెలిసే ఉంటుందని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎందుకంటే నిత్యం సర్కిల్ పరిధిలో పర్యటనలు చేసే అధికారులకు అక్రమ నిర్మాణాలు కంటపడకుండా ఉంటాయని ప్రజలు పేర్కొంటున్నారు. ఒక్కో నిర్మాణం దగ్గర పెద్ద ఎత్తున ముడుపులు తీసుకొని ఆపై అక్రమ నిర్మాణానికి ప్రత్యక్షంగా పరోక్షంగా సహకారం అందజేస్తున్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉండగా అనేక పర్యాయాలు అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు మాత్రం పట్టించుకోవడంలో విఫలమవుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు శ్రీరామ్నగర్ ప్లాట్ నెంబర్ 303 లో జరుగుతున్న అక్రమ నిర్మాణానికి నోటీసులు అందజేసే ఆ నిర్మాణం పై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**అధికారులకు వాటాలు వెళుతున్నాయా...!**







సర్కిల్ 26 పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను కట్టడంలో అధికారులు విఫలమవుతున్నారనే ప్రజల భావిస్తున్నారు. ఎందుకంటే ఎటు చూసినా పదుల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు దర్శనమిస్తున్నప్పటికీ కూడా వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోలేనందున ఇలాంటి విమర్శలు వస్తున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా అక్రమ నిర్మాణాల దగ్గర కిందిస్థాయి టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు పెద్ద ఎత్తున వసూలు చేసే వాటిని పై స్థాయి అధికారులకు సైతం అందిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా ప్రభుత్వ అధికారులుగా జీతభత్యాలు తీసుకుంటూ ప్రభుత్వా ఆదాయం కోసం పనిచేయాల్సిన అధికారులు వారి వ్యక్తిగత ఆదాయాలను పెంచుకోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు జరిగిన తప్పిదాలను సరి చేసుకునేందుకు ప్రస్తుతం సర్కిల్ 26 పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటే తప్ప, ప్రభుత్వ అధికారులను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ప్రజలు బహిరంగంగా పేర్కొంటున్నారు.

## ప్రతి ఒక్కరు రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలి

### ఏసీపీ జి. శంకర్ రాజు



**హైదరాబాద్ : క్రైమ్ బ్యూరో, మే 24, (పీపుల్స్ న్యూస్ )** ప్రతి ఒక్కరు రహదారులపై ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని ఏసీపీ జి. శంకర్ రాజు అన్నారు. హైదరాబాద్ కమీషనర్. సి.వి. ఆనంద్, ట్రాఫిక్ జాయింట్ సి.పి. జోయల్ డేవిస్, డి.సి.పి. ట్రాఫిక్-1 . రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు



శనివారం బేగంపేట టిటిఐ ఆధ్వర్యంలో ఏసీపీ జి. శంకర్ రాజు , ఇన్స్పెక్టర్ . నాగుల అశోక్ అమీర్ పేట్ లోని క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ సిబ్బందికి రోడ్డు ప్రమాదాలు , నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు . ఈ కార్యక్రమానికి నార్త్ జోన్ ఏ.సి.పి. జి. శంకర్ రాజు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ అతి వేగం అంతిమ ప్రయాణం అవుతుందని తెలిపారు. ట్రిపుల్ రైడింగ్, ఓవర్ స్పీడ్, సిగ్నల్ జంపింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ మొదలైన ట్రాఫిక్ ఉల్లంఘనలు చేయడం వలన రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. వారి అమూల్యమైన ప్రాణాలు పోగొట్టుకోవడమే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా హాని కలిగించడం వలన వారి యొక్క కుటుంబాలలో విషాదఛాయలు నెలకొంటున్నాయి అని చెప్పారు. టిటిఐ బేగంపేట ఇన్స్పెక్టర్ నాగుల అశోక్ మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదు ఇది చట్టరీత్యా నేరమన్నారు. ప్రతి ఒక్కరు వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం అతి ప్రమాదకరం అని చెప్పారు. ప్రమాదాలు ఉచితం కానీ అవయవాలు ఉచితం కాదు అన్నారు. వాహనాలు ఎప్పుడు కూడా నిర్లక్ష్యంగా నడపరాదన్నారు. రోడ్డు భద్రత నియమాలను అందరూ తప్పకుండా పాటించాలి అని తెలియజేసినారు. ఈ కార్యక్రమములో సుమారు 350 మంది సిబ్బంది, జోనల్ రిస్క్ మేనేజర్ రవికుమార్, జియో సేల్స్ మేనేజర్ పి .భాస్కర్ రెడ్డి, జిఓ రికవరీ మేనేజర్ వెంకట రమణ, జిఓ కలెక్షన్ మేనేజర్ జగన్ , ఎస్. ఆర్. నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్.ఐ. రాంబాబు, బేగంపేట టిటిఐ సిబ్బంది అయాన్, కృష్ణ పాల్గొన్నారు.




## రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిదిలో స్వాధీనం చేసుకున్న వాహనాలు వేలం





**రాచకొండ : క్రైమ్ బ్యూరో, మే 24, (పీపుల్స్ న్యూస్ )** రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిదిలో వివిధ పోలీస్ స్టేషన్లకు సంబంధించిన వీదులలో వదిలి వేయబడినటువంటి వివిధ రకములైన(261) ద్విచక్ర వాహనములను రాచకొండ సిటీ ఆర్మ్డ్ రిజర్వు హెడ్ క్వార్టర్స్ అంబర్ పెట్ నందు వివిధ పోలీస్ స్టేషన్ల ద్వారా జమ చేశారు. ఈ వాహనములను రాచకొండ పోలీస్ వారి ఆద్వర్యములో బహిరంగ వేలము వేయడానికి నిర్ణయించారు. వాహనములకు సంబంధించిన పూర్తీ వివరాలు వెబ్ సైట్ %www.rachakondapolice.telangana.gov.in (Citizan services-abandoned vehicle list% -2025) లో పొందు పరచరడమైనది ఈ యొక్క వెబ్ సైట్ నందు పొందుపరచిన వాహన యజమమానులెవారైనవుంటె ఆ వాహనమునకు సంబంధించిన తగిన ఆధారాలు తీసుకోని ఈ ప్రకటన వెలువడిన (06) నెలల కాలవ్యవది లోపల అంబర్ పేటలోని రాచకొండ డీసీపీ హెడ్ క్వాటర్స్ కార్యాలయము నందు సంప్రదించాలని తెలిపారు. అట్టి వాహనముల యొక్క పూర్తి ఆధారాలు పరిశీలించిన అనంతరము సంతృప్తి కరమైతే అట్టి వాహనాన్ని సంబంధిత యజమానులకు అప్పగించడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు ఫోన్ 8008338535 , 8712662661లకు సంప్రదించాలని కోరారు. పై ప్రకటన వెలువడిన (06) నెలల కాల వ్యవదిలో వాహన యజమానులు సంప్రదించని యెడల అట్టి వాహనాలను రాచకొండ పోలీస్ వారి ఆద్వర్యములో బహిరంగ వేలము వేయబడుతుందని తెలిపారు.

## కూకట్ పల్లి ఎసిపి కి శుభాకాంక్షలు



**కూకట్ పల్లి, మే 24, (పీపుల్స్ న్యూస్ ) :** కూకట్ పల్లి ఎసిపిగా నూతనంగా ఇటీవల భాధ్యతలు చేపట్టిన రవి కిరణ్ రెడ్డిని శనివారం ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు కర్క నాగరాజు ఏసీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా కర్కనాగరాజు ఆధ్వర్యంలో వారికి శాలువాతో సత్కరించి పూల బోకె తో శుభాకాంక్షలు తెలియజేసారు. ఏసీపీ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయం లో ముక్కుసూటి గా పనిచేస్తానని అందరు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఐ.యన్.టి.యు.సి నాయకులు జగన్, పాషా, రమేష్ పాటిల్,కర్క మహేష్, జక్కుల అశోక్ తదితరులు పాల్గొని శు భాకాంక్షలు తెలిపారు.

# ఆస్తి ఎంతున్నా కావాలి.. రాజధాని అమరావతి పరిమితేంది సామీ



**అమరావతి:**ఏపీ రాజధాని అమరావతి మీద తరచూ వినిపించే వాదన ఏమంటే.. అంత భూమి ఎందుకు? అంత భూమిని రైతుల నుంచి సేకరించాల్సిన అవసరం ఏమిటి? కాస్త భూమి తీసుకొని చకచకా నాలుగైదు భారీ భవనాలు కట్టించేస్తే సరిపోతుంది కదా అని. అందుకు వేలాది ఎకరాల అవసరం ఏమిటి? అన్న ప్రశ్నలు తరచూ ఎదురవుతుంటాయి. ఇలాంటి లెక్కలు మాట్లాడే వారికి ఒకే ఒక్క సూటిప్రశ్న. మన ఆస్తుల్ని పెంచుకోవటానికి అనుక్షణం తపిస్తుంటాం. ఎంత సంపద ఉన్నా.. ఇంకా ఇంకా కావాలని కోరుకుంటాం. వ్యక్తిగతంగా ఆస్తిపాస్తుల విషయంలోనే రాజీ పడనప్పుడు.. ఒక జాతికి చెందిన రాజధాని నిర్మాణం విషయంలో పరిమితులు ఎందుకు పెట్టుకోవాలి?పరిమిత భూమిలోనే ఎందుకు ఏర్పాటు చేసుకోవాలి. రాజధాని నగరం అన్నది ఒక జీవన విధానం. అదో కల్చరల్ సెంటర్ అవుతుంది. రాజధాని నగరం అన్నది నాలుగు ఎత్తైన భవనాలు మాత్రమే కాదు. తరతరాలు ఆ నగరంలో సౌకర్యవంత నివాసాలు ఉండేలా ప్లాన్ చేయాల్సి ఉంటుంది. భూమి పరిమితం. అలాంటప్పుడు రాజధాని పరిధిని పరిమితి చట్రాల్లో చుట్టేస్తే.. మహానగరంగా ఉండే అవకాశాన్ని మనమే మిస్ అవుతాం.హైదరాబాద్ ను తీసుకోండి. ఇప్పుడు కొన్ని రోడ్లను చూస్తే.. అక్కడ విస్తరణకు అవకాశం ఉండదు.కొండాపూర్ నుంచి గచ్చిబౌలికి నిత్యం లక్షలాది మంది ప్రయాణిస్తుంటారు. రద్దీ వేళల్లో.. ఆ రోడ్లను కాస్త విస్తరిస్తే బాగుండని అనుకుంటాం. కానీ.. అదెప్పటికి సాధ్యం కాదు. ఎందుకుంటే.. రోడ్డుకు అనుకొని ఆకాశాన్ని తాకే ఎత్తైన భవనాలు ఉంటాయి. వాటిని తీసేసి.. రోడ్డు విస్తరణ అసాధ్యం. పదిహేనేళ్ల క్రితం ఇదే రోడ్డును చూసినోళ్లు.. ఇంత పెద్ద రోడ్డు అవసరమా? అనోళ్లు ఉన్నారు. ఈ రోజున ఆ రోడ్డు సరిపోవటం లేదు. మరి.. మరో పాతికేళ్ల తర్వాత పరిస్థితి ఆలోచిస్తేనే భయం వేస్తుంది. పాలకులకు దూరద్రష్టి లేకపోతే ఇలాంటి ఇబ్బందే ఏర్పడుతుంది. ఇక్కడే మరో ఉదాహరణ ప్రస్తావిస్తా. అందరికి తెలిసిన హైదరాబాద్ ఓఆర్ఆర్ సంగతే చూస్తే.. గచ్చిబౌలి ఎంట్రన్స్ లోనూ.. కొన్ని ఎగ్జిట్ల వద్ద తీవ్రమైన ట్రాఫిక్ జాం అవుతోంది. ఇప్పుడే ఇలా ఉంటే.. వచ్చే పాతికేళ్లలో పరిస్థితి ఏమిటి? అన్నది ప్రశ్న. మొత్తంగా చెప్పేదేమంటే.. ఒక రాజధాని నగరాన్ని నిర్మించే వేళలో.. పరిమితులకు పోకూడదు. భవిష్యత్ ప్రయోజనాల్ని పరిగణలోకి తీసుకోవాలి. భూసేకరణ పరిమితం అనుకుంటే.. ఇప్పుడు బాగానే ఉంటుంది.కానీ.. భవిష్యత్తులో ఇంత చెత్తగా డిజైన్ చేసినోడు ఎవరంటూ బండ బూతులు తిట్టటం ఖాయం. ప్రతిది రెడీమెడీగా.. ఇన్ స్టెంట్ గా అయిపోవాలన్న యావ ఈ తరానికి ఎక్కువ. అందుకు తగ్గట్లే రాజకీయ నాయకులు సైతం తమ రాజకీయ అవసరాల కోసం రాజధాని నిర్మాణం మాయాబజార్ సినిమాలో సీన్ల మాదిరి.. వెనువెంటనే ఆవిష్కృతం కావాలని తపిస్తుంటారు. అలాంటి తొందరపాటుకు గురి కాకుండా.. తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. లేదంటే కష్టాలు ఖాయం. రాక రాక ఏపీకి రాజధాని నగరం తయారవుతున్న వేళ.. పొదుపు పరిమితులు పెట్టుకునే కన్నా.. భవిష్యత్ ప్రయోజనాలకు అనుగుణంగా డిజైన్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆ విషయాన్ని అస్సలు మర్చిపోకూడదు.

# 1.65 లక్షల భారతీయ వీసా అప్లికేషన్స్ రిజెక్ట్ వారికి రూ.1410 కోట్ల ఆదాయం




**యూరోప:**తాజాగా షెంజెన్ వీసాల తిరస్కరణకు సంబంధించిన కీలక విషయం తెరపైకి వచ్చింది. ఈ మేరకు యూరోపియన్ కమిషన్ విడుదల చేసిన నివేదికలో.. ఐరోపా దేశాల్లో పర్యటించేందుకు ఇచ్చే షెంజెన్ వీసా ధరఖాస్తుల్లో గతేడాది లక్షలాది సంఖ్యలో తిరస్కరణకు గురైనట్లు తెలిసింది. ఈ రిజెక్ట్ అయిన వీసాల్లో భారత్ మూడో స్థానంలో నిలవడం గమనార్హం.అవును... షెంజెన్ కంట్రీస్ లో పర్యటించేందుకు ఇచ్చే షెంజెన్ వీసా అప్లికేషన్స్ గత ఏడాది లక్షల్లో తిరస్కరణకు గురయ్యాయి. ఈ జాబితాలో భారత్ మూడో స్థానంలో నిలిచినట్లు నివేదికలు వెల్లడించాయి. ఇందులో భాగంగా.. భారత్ నుంచి వచ్చిన ధరఖాస్తుల్లో 1.65 లక్షల అప్లికేషన్లు రిజెక్ట్ అవ్వగా.. తద్వారా సుమారు రూ.136 కోట్లు కోల్పోయారు.వాస్తవానికి.. షెంజెన్ సభ్యదేశాలకు గత ఏడాది భారీ సంఖ్యలో వీసా దరఖాస్తులు రాగా.. అందులో ఏకంగా 17 లక్షల అప్లికేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. ఈ దరఖాస్తు రుసుములతో రూ.1,410 కోట్లు ఆదాయం వచ్చినట్లు అంచనా. ఈ క్రమంలోనే భారత్ నుంచి 11.08 లక్షల దరఖాస్తులు రాగా.. వాటిలో ఏకంగా 1.65 లక్షల అప్లికేషన్లు రిజెక్ట్ అయ్యాయి.ఇలా అత్యధిక సంఖ్యలో భారతీయుల వీసా అప్లికేషన్లు తిరస్కరించిన దేశాల్లో 31 వేల అప్లికేషన్స్ తో ఫ్రాన్స్ ముందుండగా.. తర్వాత స్థానాల్లో స్విట్జర్లాండ్ (26,000), జర్మనీ (15,000), స్పెయిన్ (15,000), నెదర్లాండ్స్ (14,500) కూడా భారీ సంఖ్యలో భారతీయుల వీసాలను తిరస్కరించిన దేశాల్లో ఉన్నాయి. ఇక్కడ మరో ఆసక్తికర విషయం ఏమిటంటే.. ఈ దేశాలే భారీ సంఖ్యలో వీసాలు జారీ చేశాయి!ఇక అత్యధికంగా షెంజెన్ వీసా తిరస్కరణకు గురైన దేశాల జాబితాను పరిశీలిస్తే...కాగా.. షెంజెన్ అంటే 29 ఐరోపా దేశాల సమాఖ్య అనే సంగతి తెలిసిందే. ఈ క్రమంలో.. ఆయా దేశాల్లో 90 రోజుల వరకూ పర్యటించేందుకు వీలుగా షెంజెన్ వీసాలను జారీ చేస్తుంటారు. ఏదైనా షెంజెన్ దేశం ఈ వీసాను జారీ చేస్తే... దానితో ఇతర షెంజెన్ దేశాల్లో పర్యటించేందుకు అనుమతి లభిస్తుంది. ఫ్రాన్స్, ఇటలీ, జర్మనీ, నెదర్లాండ్స్, బెల్జియం, ఆస్ట్రియా, బల్గేరియా, డెన్మార్క్ మొదలైన దేశాలు ఈ పరిధిలోకి వస్తాయి!

# వచ్చేస్తోంది శాటిలైట్ ఇంటర్నెట్ టారిఫ్ వివరాలివే





**హైదరాబాద్:**ఏ ప్రాంతంలో ఉన్నప్పటికీ అత్యధికవేగంతో ఇంటర్నెట్ సేవలు పొందే అవకాశం ఇప్పుడు భారత్ లోనూ అందుబాటులోకి వచ్చేస్తోంది. ఇందులో భాగంగా.. దేశంలో త్వరలో శాటిలైట్ ఇంటర్నెట్ సేవలు అందుబటులోకి రానున్నాయి. ఈ నేపథ్యంలో తొలిదశలో యూజర్లను ఆకట్టుకునేందుకు తక్కువ ధరలోనే డేటా సేవలను అందించనున్నారని తెలుస్తోంది.అవును... ఎలాన్ మస్క్ కు చెందిన స్టార్ లింక్ తో పాటు ఇతర కంపెనీలు కలిసి త్వరలో భారత్ లో శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నాయి. ఈ క్రమంలో డేటా సేవలను తక్కువ ధరకే అందించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇందులో భాగంగా.. నెలకు 10 డాలర్ల కంటే తక్కువ (సుమారు రూ.840)కే ప్లాన్ ధరలు ఉండొచ్చని అంటున్నారు.ముందు ఆయా కంపెనీలు తమ యూజర్ బేస్ ను పెంచుకోవడంపై దృష్టిసారించే అవకాశం ఉందని అంటున్నారు. ఈ నేపథ్యంలో 10 డాలర్ల కంటే తక్కువ ధరకే అన్ లిమిటెడ్ ఇంటర్నెట్ ను అందించే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ క్రమంలో ముందుగా 10 మిలియన్ కస్టమర్లను చేరుకోవడం ద్వారా స్పెక్ట్రం కాస్ట్ ను భర్తీ చేసుకోవడం సాధ్యమవుతుందని పరిశీలకులు పేర్కొంటున్నారు.వాస్తవానికి లైసెన్స్ ఫీజులు, స్పెక్ట్రం ఛార్జీలు ఎక్కువగానే ఉన్నాయని అంటున్నారు పరిశీలకులు! ఇందులో భాగంగా.. ఒక్కో అర్బన్ యూజర్ నుంచి రూ.500 చొప్పున ఫీజు వసూలు చేయాలని ట్రాయ్ ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఇది సాధారణ సర్వీసులతో పోలిస్తే చాలా ఎక్కువ! మరోపక్క ఎం.హెచ్.జెడ్ స్పెక్ట్రానికి ఏడాదికి మినిమం రూ.3,500 ఫీజును ట్రాయ్ ప్రతిపాదించింది.ఈ స్థాయిలో ఫీజులు, స్పెక్ట్రం ఛార్జీలు ఉన్నప్పటికీ ప్రస్తుతానికి వినియోగదారులను పెంచుకునే క్రమంలో తక్కువ ధరకే ఈ శాటిలైట్ ఇంటర్నెట్ సేవలు అందించనున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఈ నేపథ్యంలో.. దేశీయంగా స్టార్ లింక్ సేవలు ప్రారంభించేందుకు ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్ ఆమోదం తెలపాల్సి ఉంది. ఈ అనుమతులు లభిస్తే శాటిలైట్ ఇంటర్నెట్ సేవలు త్వరలోనే పౌరులకు అందుబాటులోకి రానున్నాయి.

# ఆ ప్రకటనతో సంబంధం లేదంటున్న విజయసాయిరెడ్డి



**అమరావతి:**మాజీ ముఖ్యమంత్రి జగన్ వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి పేరిట వచ్చిన ప్రకటనలపై ఆయన వివరణ ఇచ్చారు. ఆ ప్రకటనలకు తనకు సంబంధం లేదని స్పష్టం చేశారు. తాను ఏది చెప్పాలని అనుకున్నా అధికారిక 'ఎక్స్'ఖాతాలోనే చెబుతానన్నారు. జగన్ వ్యాఖ్యలను తాను ఖండిస్తూ పత్రికా ప్రకటనలో ఇచ్చానంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. తన ఎక్స్ అకౌంటులో ఈ మేరకు ట్వీట్ చేశారు."నా పేరు మీద సర్క్యులేట్ అవుతున్న పత్రికా ప్రకటన విషయం మీడియాలో కొందరు మిత్రుల ద్వారా తెలిసింది. ఆ ప్రకటన నాది కాదు. నేను చేసిన, చేయబోయే పత్రికా ప్రకటనలు నా అధికారిక 'ఎక్స్' ఖాతా ద్వారా మాత్రమే వెలువడతాయి . గమనించగలరు." అంటూ విజయసాయిరెడ్డి ట్వీట్ చేశారు. విజయసాయిరెడ్డి తన మూడున్నరేళ్ల ఎంపీ పదవిని వదులుకుని ముఖ్యమంత్రి చంద్రబాబుకు అమ్ముడుపోయారంటూ రెండు రోజుల క్రితం మాజీ ముఖ్యమంత్రి జగన్ విమర్శించిన విషయం తెలిసిందే. దీనిపై విజయసాయిరెడ్డి స్పందించి జగన్ పై తీవ్ర వ్యాఖ్యలు చేసినట్లు శనివారం ఉదయం నుంచి సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది."నేను ప్రలోభాలకు లొంగను.. ఎవరికీ భయపడను. నా వ్యక్తిత్వం ఎప్పుడూ ఇలాగే ఉంటుంది. మూడు దశాబ్దాలుగా నాకు రాజశేఖర్ రెడ్డి కుటుంబంతో అనుబంధం ఉంది. పదవి వచ్చాక నువ్వే మారిపోయావు." అంటూ జగన్ ను ఉద్దేశించి విజయసాయిరెడ్డి విమర్శలు చేసినట్లు సోషల్ మీడియాలో సర్క్యులేట్ అవుతోంది. అయితే ఈ ప్రకటన మాత్రం విజయసాయిరెడ్డి ట్విటర్ అకౌంటులో కనిపించలేదు. దీంతో ఆయన సన్నిహితులు విజయసాయిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లినట్లు చెబుతున్నారు.తాను చేయని ప్రకటన తనపేరుతో సర్క్యులేట్ అవడంపై విజయసాయిరెడ్డి స్పందించారు. తాను ఏది చెప్పాలన్నా తన అధికారిక ట్విటర్ అకౌంటు ద్వారానే చెబుతానని స్పష్టం చేశారు. దీంతో ఉదయం నుంచి జగన్ కు విజయసాయిరెడ్డి కౌంటరు ఇచ్చారంటూ జరుగుతున్న ప్రచారం ఫేక్ గా తేలిపోయింది. అయితే విజయసాయిరెడ్డి పేరుతో ఆ ప్రకటన ఎవరు తెరపైకి తెచ్చారనేది చర్చకు దారితీస్తోంది.గత కొంతకాలంగా వైసీపీ అధినేత జగన్ పై విజయసాయిరెడ్డి వ్యతిరేకతతో ఉన్నారు. ఆయన చుట్టూ ఉన్న కోటరీ వల్ల తనకు స్థానం లేకపోయిందన్న ఆవేదనతో వైసీపీకి రాజీనామా చేశారు. ఏకంగా రాజకీయాల నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటించారు. ఇదే సమయంలో లిక్కర్ స్కాంపై జరుగుతున్న దర్యాప్తులో ప్రభుత్వానికి విజయసాయిరెడ్డి సహకరిస్తు వైసీపీ నేతలను ఇరికించేలా కీలక సమాచారం ఇస్తున్నారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే జగన్ తన పార్టీ మాజీ నేత విజయసాయిరెడ్డిపై విమర్శలు చేశారని అంటున్నారు.

# విమానాల్లో కిటికీ తెరలు మూసి ఉంచాల్సిందే.. డీజీసీఏ అత్యవసర ఆదేశాలు



**ఢిల్లీ :**పాకిస్తాన్‌తో ఇటీవల సరిహద్దుల్లో ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో భారత పౌర విమానయాన నియంత్రణ సంస్థ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన వాణిజ్య విమానయాన సంస్థలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. రక్షణ శాఖకు చెందిన వైమానిక స్థావరాల (డిఫెన్స్ ఎయిర్‌బేస్‌లు) సమీపంలో విమానాలు టేకాఫ్, ల్యాండింగ్ అయ్యే సమయంలో విండో షేడ్స్ (కిటికీల తెరలు)ను తప్పనిసరిగా మూసివేయాలని సూచించింది. ముఖ్యంగా పాకిస్తా న్‌తో సరిహద్దును పంచుకునే పశ్చిమ భారత స్థావరాల వద్ద ఈ నిబంధనను కచ్చితంగా పాటిం చాలని స్పష్టం చేసింది.రక్షణ దృష్ట్యా కఠిన నిబంధనలువిమానం టేకాఫ్ అయిన తర్వాత 10,000 అడుగుల ఎత్తుకు చేరే వరకు, ల్యాండింగ్ సమయంలో ఈ ఎత్తుకు దిగిన తర్వాత విండో షేడ్స్ మూసి ఉంచాలనే నిబంధన వర్తిస్తుంది. అయితే, అత్యవసర కిటికీల (ఎమర్జెన్సీ ఎగ్జిట్స్) దగ్గర మాత్రం ఈ నిబంధన నుంచి మినహాయింపు ఉందని డీజీసీఏ తెలిపింది. పహల్గామ్ ఉగ్రదాడికి భారత బలగాలు 'ఆపరేషన్ సింధూర్'తో గట్టి బదులిచ్చిన తర్వాత భారత్-పాకిస్తాన్ మధ్య ఘర్షణలు తీవ్రమయ్యాయి. ఆ తర్వాత కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినా, దౌత్యపరమైన ఉద్రిక్తతలు ఇంకా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో డీజీసీఏ ఇచ్చిన ఈ సూచనలకు అత్యధిక ప్రాధాన్యత ఏర్పడింది.సైనిక స్థావరాల వద్ద ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీపై నిషేధండీజీసీఏ తన ప్రకటనలో మరో కీలక సూచన చేసింది. సైనిక స్థావరాల సమీపంలో ఉన్న విమానాశ్రయాల వద్ద ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీపై ఉన్న నిషేధం గురించి ప్రయాణికులకు ముందే తెలియజేయాలని విమానయాన సంస్థలకు ఆదేశించింది. ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే ఎదుర్కోవాల్సిన కఠిన చర్యల గురించి కూడా ప్రయాణికులకు స్పష్టంగా వివరించాలని సూచించింది. ఈ చర్యలు కేవలం ఆపరేషనల్ సేఫ్టీకి మాత్రమే కాకుండా, ప్రయాణికులు తమకు తెలియకుండానే రక్షణపరమైన కీలక సమాచారాన్ని (మిలిటరీ ఇన్ఫర్మేషన్) బయట వ్యక్తులతో పంచుకోకుండా నిరోధించడానికి ఉద్దేశించినవి అని డీజీసీఏ వివరించింది.కచ్చితంగా పాటించాల్సిన విమానాశ్రయాలులేహ్, శ్రీనగర్, జమ్ము, పఠాన్‌కోట్, ఆదంపుర్, చండీగఢ్, బఠిండా, జైసల్మేర్, నాల్, జోధ్‌పూర్, హిండన్, ఆగ్రా, కాన్పూర్, బరేలీ, మహారాజ్‌పూర్, గోరఖ్‌పూర్, భుజ్, లొహెగావ్, దాబోలిమ్ (గోవా), విశాఖపట్నం. ఈ విమానాశ్రయాలు ప్రధానంగా రక్షణ శాఖకు చెందిన ఎయిర్‌బేస్‌లకు సమీపంలో లేదా వాటితో అనుసంధానమై ఉన్నాయి.భారత్-పాక్ గగనతల నిషేధం పొడిగింపుఈ పరిణామాల మధ్య, పాకిస్తాన్‌కు చెందిన విమానాలు భారత గగనతలాన్ని వినియోగించకుండా కేంద్ర ప్రభుత్వం మరోసారి నిషేధాన్ని పొడిగించింది. గతంలో విధించిన గడువు మే 23న ముగిసింది. ఈ నేపథ్యంలో నిషేధాన్ని జూన్ 23 వరకు పొడిగిస్తూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. అదేవిధంగా, భారత విమానాలకు గగనతలాన్ని మూసివేస్తూ పాకిస్తాన్ కూడా మరో నెల పాటు నిషేధాన్ని పొడిగించింది. జూన్ 24 తెల్లవారుజామున 4:59 గంటల వరకు తమ గగనతలంలో భారత విమానాలను నిషేధిస్తున్నట్లు పాకిస్తాన్ విమానాశ్రయ అధికారులు వాయు సిబ్బందికి నోటీసులు జారీ చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలి

### బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, మే 24 , (పీపుల్స్ న్యూస్ ) :** ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచేలా కృషి చేయాలని బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. శనివారం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న "వృత్యంతర శిక్షణ" కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాల పెంపుకై అవసరమైన అన్ని వసతులను వినియోగించుకోవాలన్నారు. విషయ పరిజ్ఞానంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థుల్లో పెంపొందించాలన్నారు. ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులుగా మేము, విద్యార్థుల తల్లిదండ్రులు అందరం కలిసికట్టుగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మండల విద్యాధికారి కృష్ణ, మండల్ రిసోర్స్ పర్సన్ రమేష్, ఉపాధ్యాయ ఉపాధ్యాయినిలు తదితరులు పాల్గొన్నారు.

# కాలనీలలో మౌలిక వసతుల కల్పించాలి

### బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, మే 24 , (పీపుల్స్ న్యూస్ ) :** ప్రజలకు ఇబ్బందులు కలగకుండ కాలనీలలో మౌలిక వసతుల కల్పించాలని బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధ్యక్షతన నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్ల లో అభివృద్ధి పనుల పురోగతి పై వివిధ శాఖల అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్ల లో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఇప్పటికే పలుమార్లు ప్రత్యేకంగా క్షేత్రస్థాయిలో పర్యటించడం జరిగిందన్నారు. ఆయా కాలనీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు చేపట్టవలసిన చర్యలను అధికారులు చేపట్టి అభివృద్ధి పనులను పూర్తిచేయాలన్నారు. ఈ సమావేశంలో నిజాంపేట్ కార్పొరేషన్ కమీషనర్ సాబేర్ అలీ, డిప్యూటీ ఎమ్మెర్వో, వాటర్ వర్క్స్, విద్యుత్ శాఖ, విద్యాశాఖ లతో పాటు వివిధ శాఖల అధికారులు ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

### నడిరోడ్డుపై శృంలిగారం..

# బీజేపీ నేత బరితెగింపు

**ఢిల్లీ :**సభ్యసమాజం తలదించుకునే పనికి పాల్పడ్డారో బీజేపీ నాయకుడు! తాను నాయకుడన్న సంగతి కాసేపు పక్కనపెడితే.. కనీసం మనిషి అనే ఇంగితాన్ని కూడా మరిచి ప్రవర్తించాడు! ఇందులో భాగంగా... ముంబై – ఢిల్లీ ఎక్స్ ప్రెస్ వే పై ఒక మహి ళతో లైంగిక సంబంధం పెట్టుకున్నాడు! ఈ వ్యవహారం హైవేపై ఉన్న సీసీటీవీ కెమెరాలో రికార్డైంది. దీనిపై బీజేపీ పెద్దలు మౌనం వహించినట్లు తెలుస్తోంది!అవును... మధ్యప్రదేశ్ లోని మంద్ సౌర్ జిల్లాకు చెందిన బీజేపీ నాయకుడు మనోహర్ లాల్ ధాకడ్.. ముంబై – ఢిల్లీ ఎక్స్ ప్రెస్ వేపై ఒక మహిళతో లైంగిక సంబంధం పెట్టుకున్న వీడియో వైరల్ మారింది! హైవే పై ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలో రికార్డైన ఈ వీడియోపై నెటిజన్లు విరుచుకుపడుతున్నారు. ఈ నేపథ్యంలో అతడిపై బాన్పూరా పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైందిఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు మే 13 నాటివని తెలుస్తోంది. మనోహర్ లాల్ ధాకడ్ ఒక మహిళతో తెల్లటి కారులో నుంచి దిగిన తర్వాత అభ్యంతరకరమైన స్థితిలో కనిపించారు. దీనిపై స్పందించిన రత్లాం రేంజ్ డీఐజీ మనోజ్ కుమార్ సింగ్.. అతనిపై భారత శిక్షాస్మృతిలోని 285, 296, 3 (5) సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.కాగా.. ధాకడ్ భార్య మందసౌర్ లోని బని గ్రామంలో వార్డ్ నెంబర్ 8 నుంచి బీజేపీ మద్దతుతో ఎన్నికైన జిల్లా పంచాయతీ సభ్యురాలుగా ఉన్నారని తెలుస్తోంది. మరోపక్క ఈ ఘటనపై స్పందించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజేష్ దీక్షిత్... ఇలాంటి పనులు చేసే వ్యక్తులు పార్టీకి అవసరం లేదని అన్నారు.

### తీరంలో ఘోరం..

# మయన్మార్ లో 427 మంది మృతి

**మయన్మార్ :**మయన్మార్ తీరంలో తీవ్ర విషాదకర ఘటన చోటుచేసుకొంది. ఇందులో భాగంగా... రెండు ఓడలు మునిగిపోవడంతో సుమారు 427 మంది రోహింగ్యాలు ప్రాణాలు కోల్పోయినట్లు ఐక్యరాజ్యసమితి అంచనా వేసింది! మే 9, 10 తేదీల్లో ఈ ఘోర ప్రమాదాలు జరిగినట్లు వెల్లడించింది! ఈ రెండు ఓడ ప్రమాదాల్లోనూ సుమారు 87 మంది బతికి బయటపడినట్లు తెలుస్తోంది.అవును... మయన్మార్ తీరంలో రెండు ఓడలు మునిగిపోవడంతో సుమారు 427 మంది ముస్లిం రోహింగ్యాలు ప్రాణాలు కోల్పోయినట్లు ఐక్యరాజ్యసమితి అంచనా వేసింది. ఈ విషయం పూర్తిగా నిర్ధారణ అయితే ఈ ఏడాది ఇప్పటివరకూ రోహింగ్యా శరణార్థులకు సంబంధించిన సముద్రంలో జరిగిన అత్యంత ఘోరమైన విషాదం ఇదే అవుతుందని ఓ ప్రకటనలో తెలిపింది.ఈ సందర్భంగా స్పందించిన ఐక్యరాజ్యసమితి శరణార్థి ఏజెన్సీ (యూ.ఎన్.హెచ్.సీ.ఆర్)... ఈ నెల ప్రారంభంలో మయన్మార్ తీరంలో రెండు ఓడ ప్రమాదాల నివేదికలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని ఓ ప్రకటనలో తెలిపింది! ఈ ప్రమాదాలకు సంబంధించిన ఖచ్చితమైన పరిస్థితులను నిర్ధారించడానికి మరింత కృషి చేస్తున్నామని తెలిపింది.ప్రాథమిక సమాచారం ప్రకారం 267 మందితో కూడిన ఒక నౌక మే 9న మునిగిపోయిందని.. అందులో 66 మంది మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారని తెలిపింది! అనంతరం.. మే 10న 247 మంది రోహింగ్యాలతో వెళ్తున్న మరో నౌక బోల్తా పడగా అందులో కేవలం 21 మంది మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారని వెల్లడించింది.వాస్తవానికి రోహింగ్యాలు మయన్మార్ లో నివసిస్తుంటారు. ఈ క్రమంలో.. అక్కడ సైన్యం మారణహోమం నుంచి తప్పించుకునేందుకు లక్షలాది మంది 2017లో బంగ్లాదేశ్ కు తరలిపోయారు. ఈ క్రమంలో మయన్మార్ లో గతేడాది సైనిక తిరుగుబాటు అనంతరం ఆ వలసలు మరింత పెరిగాయి. దీంతో.. దక్షిణ బంగ్లాదేశ్ లో శరణార్థి శిబిరాలు కిక్కిరిసిపోయాయి.ఫలితంగా అక్కడి పరిస్థితులు క్షీణించడంతో వారంతా ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయేందుకు వలసబాట పడుతున్నారు. దీనికోసం ప్రమాదకర సముద్ర ప్రయాణాలను ఎంచుకుంటున్నారు. ఈ క్రమంలోనే.. యూ.ఎన్.హెచ్.సీ.ఆర్. లెక్కల ప్రకారం 2024లో ఈ ప్రాంత జలాల్లో సుమారు 657 మంది రోహింగ్యాలు మరణించారు. దీనిపై ఐరాస తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది

## అవును.. ఆ మంత్రులిద్దరూ కలిసిపోయారు



**గోదావరి:**కూటమి ప్రభుత్వంలో 25 మంది మంత్రులు ఉంటే.. వీరిలో జనసేన, బీజేపీ నుంచి కూడా మంత్రులు ఉన్నారు. అయితే.. ఎవరి సిద్ధాంతాలు వారివి.. ఎవరి పార్టీలైన్లు వారివి. ఈ క్రమంలో మంత్రులుగా ఉన్న ప్పటికీ.. కలివిడి మాత్రం లేకుండా పోయింది. అయితే.. జనసేన-టీడీపీకి చెందిన ఇద్దరు మంత్రులు మాత్రం కలిసిపోయారని తెలిసింది. ఈ వ్యవహారం పార్టీల్లోనూ మంత్రివర్గంలోనూ చర్చకు వచ్చింది.ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకుచెందిన వారిలో ఇద్దరు మంత్రులు వేర్వేరు పార్టీలకు చెందిన వారు ఉన్నారు. నిన్నటి వరకు వారు ఎవరికి వారుగా పనులు చేసుకున్నారు.ఎవరికి వారుగానే ఉన్నారు. దీంతో జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలకు విఘాతం ఏర్పడుతోందన్న చర్చ జోరుగా సాగింది. అంతేకాదు.. ఎవరికి వారు తమ తమ శాఖలకే పరమితం అయ్యారు. ఈ పరిణామాలు.. పార్టీలోనూ.. చర్చకు దారితీశాయి.ఇటీవల ఓ కార్యక్రమం నిర్వహణ విషయంలోనూ కొన్నికొన్ని జిల్లాల్లో మంత్రులు కలిసి రాలేదు. ఇది మరింత ఇబ్బందిగా మారి.. సదరు కార్యక్రమం కూడా పెద్దగా ఫోకస్ కాలేదు. దీనిపై మంత్రివర్గంలోనూ చర్చకు వచ్చింది. మంత్రులు కలివిడిగా ఉండాలని.. మీరే కలివిడిగా లేకపోతే.. ఎలా? అంటూ.. సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లు మంత్రులకు క్లాస్ ఇచ్చారు. ఇకపై ఇలా చేస్తే ఊరుకునేది కూడా లేదని సీఎం చంద్రబాబు తేల్చి చెప్పారు.ఈ పరిణామాల తర్వాత.. ఎక్కడ ఎవరు కలిసి పనిచేస్తున్నారో తెలియదు కానీ.. తూర్పులో మాత్రం ఇద్దరు మంత్రులు కలిసిపోయినట్టు తెలిసింది. ఇద్దరూ కలిసి కార్యక్రమాలకు హాజరు కావడం.. ప్రభుత్వం తరఫున పనులు చేసేందుకు రెడీ కావడం వంటివి కూటమి సర్కారులో చర్చగా మారింది. అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రులు ఇద్దరూ కలివిడిగా ఉండడం కూడా.. పార్టీలలోనూ చర్చకు దారి తీసింది. దీనివల్ల ప్రజలకు సరైన సంకేతాలు వెళ్తాయని అంచనా వేస్తున్నారు.


## ఫ్లాపు సినిమాకు ఇంత హడావిడి అవసరమా




**అమరావతి:**చిత్ర పరిశ్రమకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వార్నింగ్ ఇవ్వడంపై వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని ఫైర్ అయ్యారు. సినిమా వాళ్లను బెదిరించడానికి మీరెవరని, అసలు వాళ్ల సమస్యేంటనేది మీకు తెలుసా అని పవన్ ను ఆయన ప్రశ్నించారు. ప్రజలు తక్కువ ధరకే సినిమాలు చూడాలని గత ప్రభుత్వం కోరుకు ందని, కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో సిట్యుయేషన్స్ దానికి పూర్తి భిన్నంగా ఉన్నాయని ఆయన అన్నారు.జగన్ ప్రభుత్వంలో టికెట్ రేట్లు తగ్గించినప్పుడు పవన్ నోటికొచ్చినట్టు మాట్లాడారని, మా సినిమా మా ఇష్టమొచ్చినట్టు అమ్ముకుంటామని అన్నారని, కానీ ఇప్పుడు మీరేం చేస్తున్నారని ప్రశ్నించారు. పవన్ అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట, ప్రతిపక్షంలో ఉంటే మరో మాట మాట్లాడటం సరికాదని పేర్ని నాని పవన్ ను ఉద్దేశించి అన్నారు.చిత్ర పరిశ్రమను పవన్ కళ్యాణ్ ఉద్ధరిస్తారనుకుంటే థియేటర్ యాజమాన్యాలపైనే విచారణకు ఆదేశించారని, తను నటించిన హరిహర వీరమల్లు సినిమా రిలీజ్ అవుతుందనే కారణంతోనే పవన్ ఈ విచారణ జరిపించారని, ఆయన సినిమా కోసం థియేటర్ల యజమానులను ప్రభుత్వం బెదిరిస్తుందని, అయినా ఫ్లాపు సినిమా కోసం ఇంత హడావిడి అవసరమా అని పేర్ని నాని హరిహర వీరమల్లుపై కామెంట్స్ చేశారు.హరి హర వీరమల్లు విషయానికొస్తే కోవిడ్ కు ముందు మొదలైన

ఈ సినిమాకు ముందు క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించగా ఆ తర్వాత ఆయన కొన్ని కారణాల వల్ల ఈ ప్రాజెక్టు నుంచి తప్పుకున్నారు. దీంతో వీరమల్లును ఏఎం జ్యోతికృష్ణ పూర్తి చేశారు. నిధి అగర్వాల్ హీరోయిన్ గా, బాబీ డియోల్ విలన్ గా నటించిన ఈ సినిమా వచ్చే నెల 12న ప్రేక్షకుల ముందుకు రానున్న సంగతి తెలిసిందే.

## గన్నవరంలో హై అలర్ట్ 1000 మందికిపైగా పోలీసులు



**కృష్ణాజిల్లా:**ఉమ్మడి కృష్ణాజిల్లాలోని గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గంలో శనివారం ఉదయం పోలీసులు హై అలర్ట్ జారీ చేశారు. సెక్షన్ 144 అమల్లో ఉందని పేర్కొన్నారు. ఆ వెంటనే గంటల వ్యవధిలో నియోజకవర్గం మొ త్తాన్ని తమ స్వాధీనంలోకి తీసుకున్న పోలీసులు 1000 మందికిపైగా పోలీ సులను ఇక్కడ మోహరించారు. ఎవరూ బయటకు రావొద్దని.. సభలు, సమావేశాలు పెట్టరాదని మైకులు ద్వారా విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా వైసీపీనాయకుల ఇళ్లపై ప్రత్యేక నిఘా పెట్టినట్టు సమాచారం. ఎందుకు?గన్నవరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే , వైసీపీ నాయకుడు వల్లభనేని వంశీ ప్రస్తుతం పోలీసుల కస్టడీలో ఉన్నారు. నియోజకవర్గం పరిధిలోని బాపులపాడు మండలంలో 2019 ఎన్నికల సమయంలో రాత్రికి రాత్రి పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారని.. దీనిలో నకిలీ వ్యవహారం చోటు చేసుకుందని.. తహసీల్దార్, రెవెన్యూ అధికారుల సంతకాలను ఫోర్జరీ చేశారని పేర్కొంటూ.. ఓ కేసు నమోదైంది. దీనిని విచారిస్తున్న పోలీసులు వంశీని అరెస్టు చేశారు(జైల్లోనే).ఆ తర్వాత.. ఆయనకు కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. అనంతరం ఈ కేసును మరింత లోతుగా విచారించాలని భావించిన పోలీసులు.. వంశీని కస్టడీకి తీసుకున్నారు. శుక్రవారం విచారించారు. అయితే.. శనివారం ఉదయం ఆయన జైల్లో తీవ్ర అస్వస్థతకు లోనయ్యారు. ప్రస్తుతం పరిస్థితి ప్రమాదకరంగా ఉందన్న సంకేతాలు వినిపిస్తున్నాయి. విజయవాడలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో వంశీకి వైద్యసేవలు అందుతున్నాయి. వాస్తవానికి గత కొన్నాళ్లుగా వంశీ అనారోగ్యంతోనే ఉన్నారు.ఈ క్రమంలో వంశీ అనుచరులు, వైసీపీ నాయకులు గన్నవరం నియోజకవర్గంలో అల్లర్లకు పాల్పడే అవకాశం ఉందని.. దాడులకు దిగే ఛాన్స్ ఉందని పోలీసులు అంచనా వేశారు. ఈ నేపథ్యంలో వంశీ ఆరోగ్యం మెరుగు పడే వరకు.. గన్నవరం నియోజకవర్గంలో ఎలాంటి అల్లర్లకు, దాడులకు అవకాశం లేకుండా.. హై అలర్ట్ ప్రకటించారు. ఇదేసమయంలో టీడీపీఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు నివాసానికి కూడా భారీ భద్రత కల్పించారు.

## ఆ 'శవం'తో రాజకీయం చేస్తారా కేంద్రంపై హైకోర్టు ఫైర్



**ఢిల్లీ :**"ఆ శవంతో మీరు ఏం చేయాలని అనుకున్నారు. రాజకీయ నాయకుల మాదిరిగా రాజకీయం చేయాలని భావిసు న్నారా? చట్టం అంటూ ఒకటి ఉందని తెలుసా? దాని ప్రకారం నడుచుకునేందుకే మీరు యూనిఫాం వేసుకున్నారన్న విష యాన్ని ఎన్ని సార్లు గుర్తు చేయాలి. మీ ఇష్టానుసారం వ్యవహరించాలని అనుకుంటే జైలుకు వెళ్లండి. అక్కడ చట్టం అంటే ఏంటో అప్పుడు తెలుస్తుంది."- ఈ మాటలు అన్నది సాక్షాత్తూ హైకోర్టు. ఎవరిని ఉద్దేశించి అన్నదంటే.. ఛత్తీస్‌గఢ్, ఏపీ పోలీసులు, కేంద్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి!!.ఎందుకు?ఇటీవల రెండు రోజుల కిందట ఛత్తీస్‌గఢ్‌లో ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర బలగాలు, స్థానిక పోలీసులు నిర్వహించిన ఎదురు కాల్పుల్లో మావోయిస్టు అగ్ర నాయకులు మృతి చెందారు. వీరిలో మోస్ట్ వాంటెడ్, అదేవిధంగా మావోయిస్టు పార్టీని ముందుండి నడిపిస్తున్న జాతీయ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు.. ఉరవ్ బసవరాలు, అదేవిధంగా మరో అగ్ర నేత, మావోయిస్టు కీలక ఆపరేషన్ వ్యూహకర్త సజ్జా నాగేశ్వరరావు ఉన్నారు. అయితే.. వీరి కుటుంబ సభ్యులు వారి మృత దేహాలను తమకు ఇవ్వాలని పోలీసులను వేడుకున్నారు.ఈ క్రమంలో మానవ హక్కుల పోరాట సమితితో కలిసి కేంద్రానికి కూడా లేఖ రాశారు. కానీ, అటు ఛత్తీస్ గఢ్ పోలీసులు.. ఇటు ఏపీ పోలీసులు కూడా వారిని కనీసం మృత దేహాలను చూసేందుకు కూడా అనుమతించలేదు. పైగా ఎదురు కేసులు పెట్టి బొక్కలో వేస్తామని శ్రీకాకుళం ఎస్పీ తమను బెదిరించారని కేశవరావు సోదరుడు ఢిల్లీశ్వరరావు, తల్లి భారతమ్మలు ఆరోపించారు. ఈ క్రమంలోనే వారు హైకోర్టును ఆశ్రయించారు. శుక్రవారమే.. హౌజ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు.తాజాగా దీనిని విచారించిన కోర్టు.. పైవిధంగా పోలీసులు... కేంద్రంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. శవాలతో రాజకీయం చేయాలని అనుకుంటున్నారా? అని నిలదీసింది. ఎన్ కౌంటర్ బూటకమో కాదో.. తాము తేల్చే పనిలో లేమన్న కోర్టు.. మృత దేహాలను మానవీయ కోణంలో అయినా.. ఎందుకు అప్పగించలేదని ప్రశ్నించింది.

# అమెరికా టు యూకే.. తరలిపోతున్నారు




**అమెరికా:**ఎక్కడ స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, సమానత్వం, అవకాశాలు, ప్రశాంతత ఉంటుందో అక్కడికే అందరూ వెళ్లిపోతారు. ఒకప్పుడు అమెరికా కలల సౌధంగా ఇండియన్స్ కు ఉండేది. అందుకే తెలుగువాళ్లు అందరూ అక్కడకు ఎగేసుకుంటూ వెళ్లిపోయి ఎంతో సాధించారు. కానీ రోజులు ఎప్పుడూ అలాగే ఉండవు కదా.. అమెరికా కూడా మారింది. వలసలతో ఉక్కిరి బిక్కిరి అయ్యింది. ట్రంప్ లాంటి అధ్యక్షుడిని పుట్టించింది. ఇప్పుడు ట్రంప్ ఎఫెక్ట్ తో అమెరికన్స్ నే అమెరికాలో ఉండని పరిస్థితులు దాపురించాయి. అక్కడ ట్రంప్ అస్థవ్యస్థ విధానాలతో ఇప్పుడు అమెరికన్లు కూడా ఆ దేశాన్ని వీడి ప్రపంచంలోనే పురాతన ప్రజాస్వామ్య దేశమైన బ్రిటన్ కు వలసపోతున్న దుస్థితి అమెరికాలో కనిపిస్తోంది. ఈ ట్రెండ్ ఇప్పుడు వైరల్ అవుతోంది.అమెరికా నుంచి తరలిపోతున్నారు. ప్రపంచంలోనే పురాతన స్వేచ్ఛాయుత ప్రజాస్వామ్య దేశం యూకేకు వలసవెళుతున్నారు. అమెరికాలోని అనిశ్చితి, రాజకీయ మార్పులు, డొనాల్డ్ ట్రంప్ నిబంధనలు..ఆంక్షలు, విధానాలతో విసిగివేసారిన అమెరికన్లు తాజాగా సురక్షిత స్వేచ్ఛాయుత దేశమైన బ్రిటన్ కు వెళ్లిపోతున్నారు. అమెరికా రాజకీయాల్లో చోటు చేసుకున్న కీలక పరిణామాల నేపథ్యంలో అమెరికన్లు ఈ నిర్ణయం తీసుకుంటున్నారు. డొనాల్డ్ ట్రంప్ రెండవసారి అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణం చేసిన వెంటనే యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) పౌరసత్వం కోసం అమెరికన్ల నుండి అపూర్వమైన స్థాయిలో దరఖాస్తులు వెల్లువెత్తాయి. తాజా నివేదికలు ఈ స్పష్టమైన మార్పులు సూచిస్తున్నాయి.యూకే ఇమ్మిగ్రేషన్ విభాగం విడుదల చేసిన డేటా ప్రకారం, ట్రంప్ రెండవ దఫా అధ్యక్ష పదవిని చేపట్టే సమయంలో ముఖ్యంగా ప్రమాణ స్వీకారానికి ముందు , ఆ తర్వాత నెలల్లో అమెరికా పౌరుల నుంచి దరఖాస్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఇది కేవలం పెరుగుదల మాత్రమే కాదు.., ఒక రికార్డు స్థాయి పెరుగుదల అని విశ్లేషకులు చెబుతున్నారు.

"రాజకీయ అస్థిరత, సాంస్కృతిక విభజన , ప్రజాస్వామ్య విలువల పట్ల పెరుగుతున్న ఆందోళనల కారణంగా చాలామంది అమెరికన్లు ప్రత్యామ్నాయ నివాస, పౌరసత్వ మార్గాలను అన్వేషిస్తున్నారు" అని ఓ యూకే ఇమ్మిగ్రేషన్ కన్సల్టెంట్ కు వెల్లడించారు. "భాషా అనుకూలత, ప్రపంచ స్థాయి విశ్వవిద్యాలయాలు.. అమెరికాతో ఉన్న చారిత్రక సంబంధాల కారణంగా యూకే వారికి ఆకర్షణీయ గమ్యస్థానంగా మారింది," అని ఆయన పేర్కొన్నారు.ఇది ట్రంప్ మొదటి పదవీకాలంలోనూ చూసిన ట్రెండ్‌ను గుర్తుకు చేస్తోంది. అయితే ఈసారి దరఖాస్తుల పరిమాణం మరింతగా పెరిగిందని విశ్లేషకులు చెబుతున్నారు. ఇది కొందరు అమెరికన్లు తమ భవిష్యత్తును మరో దేశంలో చూసే అవకాశాన్ని సూచిస్తున్నట్లుగా కనిపిస్తోంది.ఈ పరిణామానికి సామాజిక మాధ్యమాలు కూడా గణనీయంగా ప్రేరణగా మారాయి. ట్రంప్ ప్రమాణ స్వీకారం అనంతరం అనే హ్యాష్‌ట్యాగ్ ట్రెండింగ్‌లోకి రావడం, పలువురు సెలబ్రిటీలు, స్టార్టప్ వ్యవస్థాపకులు, టెక్ ఉద్యోగులు వంటి వారు ద్వైపౌరసత్వం లేదా వలస అవకాశాలపై విచారణ చేయడం.. అమెరికా నుంచి అనువైన దేశాలకు తరలిపోవడంతో ఈ ట్రెండ్‌ను మరింత స్పష్టం చేస్తోంది.యూకే ప్రభుత్వ అధికారులు ఈ పెరుగుదలను నిజమేనని అంగీకరించారు. ప్రతి దరఖాస్తును పరిశీలిస్తామని తెలిపారు. "మేము ప్రతీ దరఖాస్తును సమగ్రంగా, మెరిట్ ఆధారంగా పరిశీలిస్తాం" అని యూకే హోం ఆఫీస్ ప్రతినిధి స్పష్టం చేశారు. ఈ ట్రెండ్ అమెరికాలో ప్రస్తుతం నెలకొన్న విభజన, అనిశ్చితి వాతావరణాన్ని ప్రతిబింబించడంతో పాటు, రాజకీయ అసంతృప్తి ఉన్న వ్యక్తులకు యూకే ఒక గ్లోబల్ ఆశ్రయం గమ్యంగా నిలుస్తున్నదనే అంశాన్ని కూడా హైలైట్ చేస్తోంది.

## అస్సాంలో ఎమ్మెల్యేతో పాటు ఇంతమంది పాక్ మద్దతుదారులా



**జమ్మూకశ్మీర్:**ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడితో భారత్ మొత్తం ఒక్కసారిగా రగిలిపోయిన సంగతి తెలిసిందే. దీంతో.. ప్రతీకార చర్యగా ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. దీంతో.. యావత్ భారత్ సంబరాలు చేసుకుంది! అయితే... ఈ రెండు సంఘటల్లోనూ పూర్తి విభిన్నంగా (పాక్ తరహాలో) ఫీలైన బ్యాచ్ ఒకటి భారత్ లోనే ఉందనే విషయం తాజాగా తెరపైకి వచ్చింది!అవును... జమ్మూకశ్మీర్ లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. దానికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సింధూర్ చేపట్టింది. ఆ సంగతి అలా ఉంటే.. మరోపక్క భారత్ లో ఉన్న పాకిస్థాన్ మద్దతుదారుల వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ సమయంలో అస్సాంలో పెద్ద బ్యాచ్ దొరికింది!ఇందులో భాగంగా... అస్సాం రాష్ట్రంలో పాకిస్థాన్ మద్దతుదారులపై కొనసాగుతున్న చర్య మరింత ముమ్మరం చేయబడిందని తెలుస్తోంది. ఈ సమయంలో ఆ రాష్ట్రంలో శుక్రవారం పట్టుబడిన ముగ్గురితో కలిపి ఇప్పటివరకూ 76 మంది పాకిస్థాన్ మద్దతుదారులను అరెస్ట్ చేసినట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ వెల్లడించారు.

శుక్రవారం నల్బరీ, దక్షిణ సల్మారా, కామరూప్ జిల్లాల నుంచి ఒక్కొక్కరిని అదుపులోకి తీసుకున్న అనంతరం.. శనివారం ఎక్స్ వేదికా స్పందించిన సీఎం హిమంత... పాకిస్థాన్ మద్దతుదారులపై చర్యలో భాగంగా అస్సాంలో ఇప్పటివరకూ 76 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అరెస్టైన వారిలో ప్రతిపక్షీ పార్టీ ఏఐయూడీఎఫ్ ఎమ్మెల్యే అమీనుల్ ఇస్లాం పేరు కూడా ఉండటం గమనార్హం!


పహల్గాం ఉగ్రదాడి అనంతరం, ఆ దాడిలో పాకిస్థాన్ పాత్రను సమర్థిస్తూ అమీనుల్ ఇస్లాం ఒక ప్రకటన చేశాడనే ఆరోపణల నేపథ్యంలో అతడిని అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. గతంలో కూడ ఆయనను దేశద్రోహం ఆరోపణలపై అరెస్ట్ చేశారు. ఆ కేసులో బెయిల్ వచ్చినప్పటికీ.. జాతీయ భద్రతా చట్టం కింద అతన్ని మళ్లీ అరెస్ట్ చేశారు!దీంతో.. ఈ వ్యవహారం రాష్ట్రంలో రాజకీయ వాతావరణాన్ని కూడా వేడెక్కించింది. ప్రతిపక్ష పార్టీలు దీన్ని రాజకీయ ప్రతీకారంగా అభివర్ణించాయి. ప్రభుత్వం కావాలనే మైనారిటీలను లక్ష్యంగా చేసుకుంటుందని ఆరోపించాయి. దీనిపై స్పందించిన సీఎం.. దేశ ద్రోహుల పట్ల ఎలాంటి దయ చూపబడదని పేర్కొన్నారు.

## కర్ణాటక సర్వే ఫలితం..రేవంత్ చంద్రబాబు ప్రభుత్వాలకు గట్టి హెచ్చరికే




**కర్ణాటక:**సరిగ్గా రెండేళ్లు అవుతోంది కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి.. గెలిచిన వెంటనే సీఎం పదవి కోసం రేస్ మొదలైంది. చివరకు చెరో రెండున్నరేళ్లు సిద్ధరామయ్య, డీకే శివకుమార్ లు సీఎంలుగా ఉండేలా ఒప్పందం కుదిర్చింది అధిష్ఠానం. ఇప్పుడు మరో ఆరు నెలల్లో సిద్ధరామయ్య పదవి నుంచి దిగిపోవాల్సి ఉంది. ఈలోగానే కర్ణాటకలో పీపుల్స్ పల్స్ రీసెర్చ్ సంస్థ, కొడెమో టెక్నాలజీస్ 10,481 శాంపిల్స్ తో ఏప్రిల్ 17- మే 18 మధ్య నిర్వహించిన సర్వే పెద్ద బాంబు పేల్చింది.కర్ణాటకలో మొత్తం 224 అసెంబ్లీ స్థానాలున్నాయి. ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహిస్తే.. ప్రతిపక్ష బీజేపీ ఏకంగా 51 శాతం ఓట్లతో 136 నుంచి 159 సీట్లతో ఘన విజయం సాధిస్తుందని సర్వే పేర్కొంది. కాంగ్రెస్ 40.3 శాతం ఓట్లతో కేవలం 62-82 స్థానాలకు పడిపోతుందని.. జేడీఎస్ మరింత ఘోరంగా 5 శాతం ఓట్లతో 3-6 స్థానాలు మాత్రమే గెలుచుకుంటుందని తెలిపింది.ఈ సర్వే ప్రకారమే చూస్తే.. అధికార కాంగ్రెస్ పై బీజేపీ 10 శాతం పైగా ఓట్ల ఆధిక్యంలో ఉంది. రెండేళ్ల కిందటి ఎన్నికల్లో కాంగ్రెస్ 42.88 శాతం ఓట్లతో 135 స్థానాలు, బీజేపీ 36 శాతం ఓట్లతో 66, జేడీఎస్ 13.29 శాతం ఓట్లతో 19 సీట్లు నెగ్గాయి. నాడు బీజేపీ అవినీతి పాలన, యడియూరప్ప స్థానంలో బొమ్మైను సీఎంగా చేయడం, ఇతర వైఫల్యాలతో ఓడిపోయింది. కానీ, రెండేళ్లలోనే సీన్ మారిపోయింది. బీజేపీ బాగా పుంజుకొంది. దీనికితోడు ఇటీవల పాకిస్థాన్ పై మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు బీజేపీ మైలేజీని బాగా పెంచాయని తెలుస్తోంది.ఇక సూపర్ సిక్స్ అంటూ హామీలతో కర్ణాటకలో నెగ్గిన కాంగ్రెస్.. వాటిని అమలు చేయడంలో నానాతిప్పలు పడుతోంది. ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, కర్ణాటకకే చెందిన మల్లికార్జున ఖర్గే అయితే.. సాధ్యం కాని హామీలు ఎందుకిచ్చారు? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు కూడా. వీటికితోడు పాలనా వైఫల్యాలు కూడా హస్తం పార్టీని కర్ణాటకలో దెబ్బకొట్టేలా కనిపిస్తున్నాయి.కర్ణాటక మోడల్ నే ఫాలో అవుతూ.. ఏడాదిన్నర కిందట జరిగిన ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చింది. ఇక్కడా కొన్ని ఇబ్బందులు పడుతూనే వాటిని అమలు చేస్తోంది. ప్రధానంగా రైతు రుణమాఫీపై విమర్శలు బాగా వచ్చాయి. దీనికితోడు ఖజానా ఖాళీ కావడం, మంత్రివర్గం పూర్తిస్థాయిలో లేకపోవడం, కొన్ని పాలనా నిర్ణయాలు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెనక్కు లాగుతున్నాయి.కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ విజయాలను చూసి ఏపీలో సూపర్ సిక్స్ పేరిట టీడీపీ కూటమి హామీలు ఇచ్చింది. టీడీపీ/జనసేన మ్యానిఫెస్టోను విడుదల కూడా చేశాయి. అయితే, వీటిలో చాలా తేలికైన మహిళలకు ఉచిత బస్సు వంటి పథకాలనే అమలు చేయలేకపోతోంది చంద్రబాబు ప్రభుత్వం. ప్రతిపక్ష వైసీపీ దాడి నుంచి తప్పించుకోలేక నానా తిప్పలు పడుతోంది. మరి ఆరు నెలల్లో తెలంగాణలో, వచ్చే ఏడాది నాటికి ఏపీలో ప్రభుత్వాలు రెండేళ్లు పూర్తి చేసుకుంటాయి. అప్పటికి ఏదైనా సంస్థ సర్వే చేస్తే ఫలితాలు ఎలా ఉంటాయో?

## పిల్లి కంటే పెద్ద ఎలుక.. 2.5 అడుగుల పొడవు, రెండు కిలోల బరువు




**హైదరాబాద్:**ఈ ప్రపంచంలో ఇప్పటికీ మనం చాలా జీవులను చూడలేదు. అలాంటి జీవులు మన కంట పడినప్పుడు ఆశ్చర్యం కలుగుతుంది. అలాంటి ఆశ్చర్యం కలిగించే ఒక జీవి ఇప్పుడు వార్తల్లో నిలిచింది. ప్రస్తుతం అలాంటి జీవి మరేదో కాదు ఒక ఎలుక. దీనిని ఇటీవలే కనుగొన్నారు. దీని సైజు నిజంగా ఒక పిల్లి కంటే పెద్దదిగా ఉంది. ఈ ఎలుకను చూసి శాస్త్రవేత్తలు సైతం ఆశ్చర్యపోయారు. మొదటి చూపులోనే అసలు ఇంత పెద్ద ఎలుక ఉంటుందా అని ఆలోచనలో పడ్డారు.2.5 అడుగుల పొడవు.. కత్తి లాంటి పళ్లు!

మిర్రర్ వెబ్‌సైట్‌లో వచ్చిన ఒక నివేదిక ప్రకారం.. ఈ ఎలుకలు పాపువా న్యూ గినియాలోని ఎత్తైన కొండ ప్రాంతాల్లో దొరికాయి. వీటి పొడవు 2.5 అడుగుల (సుమారు 76 సెంటీమీటర్లు) కంటే ఎక్కువ ఉంటుంది. వీటికి కత్తి లాంటి బలమైన పళ్లు, దట్టమైన బొచ్చు ఉన్నాయి. ప్రస్తుతం శాస్త్రవేత్తలు దీనికి 'సబ్-ఆల్పైన్ వూలీ ర్యాట్' అని పేరు పెట్టారు. డైలీ మెయిల్ అనే ఇంగ్లీష్ వెబ్‌సైట్‌లో వచ్చిన వార్త ప్రకారం.. ఈ ఎలుక మొదటిసారిగా ప్రపంచానికి కనిపించింది. అది ఆహారం కోసం వెతుకుతున్నప్పుడు. శాస్త్రవేత్తల ప్రకారం.. ఈ ఎలుక పాపువా న్యూ గినియాలోని మౌంట్ విల్‌హెమ్ శిఖరాల్లో కనిపిస్తుంది.ఈ జీవిని ఎవరు కనుగొన్నారు?మీడియా నివేదికల ప్రకారం.. ఈ ఎలుకను కనుగొన్న ఘనత ఫ్రాంటిసెక్ వెజ్మెల్కా అనే శాస్త్రవేత్తకు దక్కుతుంది. ఈయన చెక్ అకాడమీ ఆఫ్ సైన్సెస్, చెక్ రిపబ్లిక్‌లోని సౌత్ బోహేమియా యూనివర్సిటీలోని బయాలజీ సెంటర్‌లో శాస్త్రవేత్తగా పనిచేస్తున్నారు. ఈ జీవి గురించి ఆయన మాట్లాడుతూ.. "ఇప్పటివరకు ఈ జీవులను మ్యూజియంలలో బొమ్మల రూపంలోనే చూసేవాళ్ళం. అందుకే దీని గురించి ప్రజలకు పెద్దగా తెలియదు. అయితే, ఈ జీవిని చూస్తే ఉష్ణమండల పర్వతాల జీవవైవిధ్యం గురించి ఇంకా చాలా తెలుసుకోవాల్సి ఉందని అర్థమవుతుంది" అని అన్నారు.రెండు కిలోల బరువు"ఈ జీవి గురించి నాకు తెలిసిన వెంటనే, నేను వెంటనే దాని కోసం వెతుకుతూ బయలుదేరాను. ఆరు నెలల ట్రిప్‌లో వెజ్మెల్కా చాలా ఆదివాసీ తెగలతో కలిసి ఈ రహస్య జీవి గురించి సమాచారం సేకరించాడు. ప్రపంచం కోసం నేను దాని నిజమైన ఆవాస స్థలాల ఫోటోలను కూడా తీశాను. అది ప్రపంచానికి తెలిసినప్పుడు అందరూ ఆశ్చర్యపోయారు" అని అన్నారు.

ఈ జీవి బరువు దాదాపు రెండు కిలోలు ఉంటుంది. ఇది రాత్రిపూట తిరిగే జీవి (నిశాచరి), చా లా రహస్యంగా జీవిస్తుంది. ప్రకృతిలో ఇంకా ఎన్నో వింతలు, విశేషాలు దాగి ఉన్నాయని ఈ ఆవిష్కరణ నిరూపిస్తుంది.

## 233 ఏళ్ల నాటి 'పెన్నీ' కాయిన్‌కు ఇక సెలవు అమెరికాకు ఏటా రూ.477 కోట్లు ఆదా



**అమెరికా:**అమెరికాలో అత్యంత తక్కువ విలువైన కాయిన్ 'పెన్నీ' (1 సెంట్) త్వరలో చరిత్రలో కలిసిపోనుంది. ఈ మేరకు అమెరికా ట్రెజరీ డిపార్ట్‌మెంట్ ఓ ప్రకటన జారీ చేసింది. దాని ప్రకారం.. 2026 ప్రారంభం నుంచి కొత్త పెన్నీ కాయిన్‌ల ఉత్పత్తిని పూర్తిగా నిలిపివేస్తారు. ఈ నిర్ణయం ఆ నాణేన్ని తయారు చేయడానికి అయ్యే ఖర్చు, దాని తక్కువ వినియోగాన్ని దృష్టిలో ఉంచుకొని తీసుకున్నారు. ఈ నిర్ణయం వల్ల అమెరికాకు ఏటా దాదాపు రూ.477 కోట్లు ఆదా అవుతుంది.ఏటా రూ.477 కోట్ల ఆదా.. ఎలా?ప్రస్తుతం ఒక పెన్నీ కాయిన్‌ను తయారు చేయడానికి దాదాపు 3.7 సెంట్లు (మన రూపాయల్లో సుమారు రూ.3.08) ఖర్చవుతుంది. అంటే, దాని ముద్రిత విలువ కంటే ఇది దాదాపు నాలుగు రెట్లు ఎక్కువ. 2024లో అమెరికా మింట్ (నాణేలు ముద్రించే సంస్థ) 3.17 బిలియన్ పెన్నీ కాయిన్‌లను తయారు చేసింది. దీనికి దాదాపు 85 మిలియన్ డాలర్లు (మన రూపాయల్లో సుమారు రూ.710 కోట్లు) ఖర్చయింది. ఈ ఉత్పత్తిని ఆపేయడం వల్ల ప్రభుత్వానికి ఏటా దాదాపు 56 మిలియన్ డాలర్లు (సుమారు రూ.477 కోట్లు) ఆదా అవుతుంది.పాత పెన్నీ కాయిన్‌లు ఏం అవుతాయి?కొత్త పెన్నీ కాయిన్‌ల ఉత్పత్తిని ఆపేసినా ఇప్పటికే చెలామణిలో ఉన్న కాయిన్‌లు మాత్రం చెల్లుబాటు అవుతాయి. అంటే వాటిని ఉపయోగించుకోవచ్చు. ప్రస్తుతం అమెరికాలో దాదాపు 114 బిలియన్ల పెన్నీ కాయిన్‌లు చెలామణిలో ఉన్నాయి.నగదు లావాదేవీలపై ప్రభావంపెన్నీ ఉత్పత్తి నిలిచిపోయిన తర్వాత నగదు లావాదేవీలలో ధరలను దగ్గరి 5 సెంట్ల వరకు రౌండ్ ఆఫ్ చేస్తారు. కెనడా, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో ఇది ఇప్పటికే అమల్లో ఉంది. డిజిటల్ లావాదేవీలపై దీని ప్రభావం ఏమీ ఉండదు. పెన్నీ కాయిన్ మొదటిసారిగా 1793లో విడుదలయ్యింది. 1909 నుంచి దీనిపై అప్పటి అధ్యక్షుడు అబ్రహం లింకన్ బొమ్మ ముద్రిస్తున్నారు.

## టీపీసీసీ అధ్యక్షుడు జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు చేసిన కాంగ్రెస్ నాయకులు



**నిజామాబాదు :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, శాసనమండలి సభ్యుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదినం సందర్భంగా ఆర్మూర్ మండలం ఇస్సాపల్లి గ్రామంలో వెంకటేశ్వర స్వామి ఆలయం లో ఎమ్మెల్సీ బాల్మూరి వెంకట్, రాష్ట్ర ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ తిరుపతి, ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమం లో మాజి గ్రంథాలయ చైర్మన్ మార చంద్ర మోహన్ ,ఆర్మూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయి బాబా గౌడ్ , వైస్ చైర్మన్ జీవన్ , మాజీ మునిసిపల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఖాందేశ్ శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్,వైస్ చైర్మన్ మున్ను భాయ్,నాయకులు జిమ్మీ రవి,అజ్జు భాయ్ పాల్గొన్నారు.

## చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలకు రిమాండ్

**చంద్రాయణ గుట్ట :** ఇళ్లలో చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను శాలిబండ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నగర టాస్ ఫోర్స్ అదనపు డిసిపి అందే శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం. బహుదూర్‌పుర ప్రాంతానికి చెందిన అబ్దుల్ వసీం (41). బండ్లగూడకు చెందిన అబ్దుల్ వహీద్ (42) వీళ్లు ఇద్దరూ తాము చేసే పనులకు వచ్చే వేతనం సరిపోక కుటుంబ పోషణ భారం కావడంపై చెడు అడువాట్లకు బానిసవ్వడంతో దొంగతనాలు చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలోనే శాలిబండ పోలీస్ స్టేషన్ పరిధిలోని వహిద్ బంధువు మహమ్మద్ ఖలీద్ ఇంటి తాళం పగలగొట్టి బీరువాలో దాచిన బంగారం. వెండి ఆభరణాలు చోరీ చేశాడు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. వీరి కదలికలను దక్షిణ మండలం టాస్క్ ఫోర్స్ ఇన్ స్పెక్టర్ ఎస్ రాఘవేంద్ర, శాలిబండ ఇన్ స్పెక్టర్ మహేష్ గౌడ్‌ల బృందం గుర్తించి సంయుక్తంగా దాడులు చేసి వారి వద్ద నుంచి రూ.1.6 లక్షల విలువైన13.43 గ్రాముల బంగారం, 37.64 గ్రాముల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు.




## యువకుడి పై కత్తితో దాడి

**చంద్రాయణ గుట్ట :** యువకుడిపై కత్తితో దాడి చేసిన ఘటన ఛత్రినాక పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం. జంగం మెట్ ఖద్రి చమన్ ప్రాంతానికి చెందిన మహమ్మద్ ఆమేర్(25) రాజన్న బావి సాయి బాలాజీ వైన్స్ షాప్ వద్దకు రాత్రి 8.45 నిమిషాలకు మద్యం సేవించేందుకు వచ్చాడు. మద్యం తాగుతున్న క్రమంలో గుర్తుతెలియని యువకుడు అతనికి మధ్య గొడవ జరిగింది. కోపోద్రిక్తుడైన ఆ యువకుడు ఆమెర్ తల. చాతి భాగంలో కత్తితో దాడి చేసి పరారయ్యాడు. స్థానికుల సమాచారం మేరకు ఛత్రినాక ఇన్ స్పెక్టర్ కే నాగేంద్ర ప్రసాద్ వర్మ ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రుడిని తన కారులోనే చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## ప్రాణాలు కాపాడండి సాయం కోసం ఓ నిరుపేద కుటుంబం ఎదురుచూపు



**నెల్లికుదురు:** తీవ్ర జ్వరంతో అస్వస్థతకు గురై వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్న నిరుపేద యువకుని ప్రాణాలను నిలబెట్టాలని కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమవుతూ వేడుకుంటున్నారు. షేక్ పాషా నుగుల్ (26) మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం శ్రీరామగిరి గ్రామానికి గత 10 సం.ల క్రితం బ్రతుకు దెరువు కోసం తొర్రూరు మండలం గోపాలగిరి గ్రామం నుంచి వచ్చి ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈయనకు భార్య ఇద్దరు చిన్న కుమారులు ఉన్నారు. ఉన్నట్టుండి 10 రోజుల క్రితం తీవ్ర జ్వరంతో అస్వస్థతకు గురయ్యాడు. చికిత్స కోసం మానుకోట, వరంగల్, అక్కడి నుంచి హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు వెంటిలేటర్ పై చికిత్స అందిస్తున్నారు. ఇప్పటికే రూ.5 లక్షలు అప్పు చేసి చికిత్సకు ఖర్చు చేశారు. చేతిలో చిల్లి గవ్వలేదని, ప్రభుత్వమే మెరుగైన చికిత్స అందించాలని, దాతలు ఆపన్న హస్తం అందించి ఆదుకోవాలని విలపిస్తూ భార్య పిల్లలు కోరుతున్నారు. సహాయం చేసేవారు 90100 93449 మొబైల్ నెంబర్ కు ఫోన్ పే చేయగలరని వేడుకుంటున్నారు.

## ఎమ్మెల్యే నాని రాజేందర్ రెడ్డికి స్వాగతం పలికిన కార్పొరేట్ సిరంగి సునీల్

**హనుమకొండ :** హనుమకొండ జిల్లా, వర్ధన్నపేట నియోజకవర్గం, 56 వ డివిజన్ గోపాలపురానికి విచ్చేసిన వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు 56 వ డివిజన్ కార్పొరేటర్ సిరంగి సునీల్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ కందుకూరి పూర్ణచందర్, కాంటెస్టెడ్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్, టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్ కందుకూరి రజినీకాంత్, తుపాకుల దశరథం. కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## డీఈఓ, ఎమ్మెల్యేలకు ఉపాధ్యాయ సంఘాల సన్మానం



**మహబూబాబాద్ :** హబూ బాబాద్ జిల్లా కేంద్రంలో ప్రధానోపాధ్యాయుల శిక్షణ తరగతులకు హాజరైన మహబూబాబాద్ శాసన సభ్యులు భూక్య మురళీనాయక్, జిల్లావిద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డిని ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లాఅధ్యక్షులు ఇస్లావత్ లచ్చిరాం నాయక్, సంఘ బాధ్యులు ఘనంగా గజమాలతో సత్కరించారు.

## చర్చి ప్రహరీ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన



**హనుమకొండ :** హనంకొండ ఖాజీపేట రహమత్ నగర్ 62వ డివిజన్లో రూ.15 లక్షలతో సెయింట్ జాన్స్ చర్చి ప్రహరీ నిర్మాణం కోసం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం ప్రజలకు ఇల్లు ఉన్నత విద్య ఉద్యోగం అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతుందని అన్నారు. కార్యక్రమంలో 62 డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, 63 డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ రజాలి, %జూ×% ఫాదర్ చర్చి కమిటీ సభ్యులు, మాజీ కార్పొరేటర్ సుంచు అశోక్, అంకుష్, ఆరూరి సాంబయ్య, సిరిల్ లారెన్స్, ఎండీ రఫీ, దొంగల కుమార్, పోగుల శ్రీనివాస్, ఇప్ప శ్రీకాంత్ కాంగ్రెస్ అధ్యక్షులు నిలక్క, రజియా బేగం, భైరబోయిన అశోక్, రమేష్, రఫీ బొంద్యాలు, శివరాం, రాము, కర్ణాకర్, రవీ , క్రైత రాజు, కూకట్ల రమేష్, ప్రశాంత్, పాక భాస్కర్, జైరాజ్, మాతంగి స్వామి, సుంచు ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు మహిళా సోదరీమణులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

## వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు

**ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి**
**ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, కుడా చైర్మన్**

**హనుమకొండ :** వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిని ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఎంజీఎం సూపరింటెండెంట్ తో కలిసి ఆస్పత్రిలోని పలు విభాగాల్లో ఆకస్మిక తనిఖీలు చేశారు. ఆసుపత్రిలో సౌకర్యాల పై కార్యనిర్వహ ణాధికారితో చర్చించారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశిం చారు. నాణ్యమైన వైద్యం అందించాలని తెలిపారు. కాలం చెల్లుతున్న వైద్య పరికరాల స్థానంలో కొత్త పరికరాలను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలతో పాటు ఫార్మసీ విభాగంలో ఉన్న మందుల వివరాలను పరిశీలించారు. వివిధ వ్యాధుల కు ఆసుపత్రిలో తీసుకుంటున్నటువంటి చర్యల అడిగి తెలుసుకున్నారు.వచ్చిన పేషంట్లకు అంకిత భావంతో సేవలు అందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య పరిరక్షణకు వైద్య ఆరోగ్య శాఖను బలోపేతం చేస్తూ చర్యలు తీసుకుంటుందని, అందుకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందాలని డాక్టర్లకు, వైద్య సిబ్బందిని ఆదేశించారు. అనతరం ఆకస్మిక తనిఖీలో భాగంగా రోజువారి ఓపీ వివరాలు, అందుబాటులో గల మందుల వివరాలు,108వాహనం ద్వారా అందించే సేవలు,చిన్నపిల్లల వార్డును, క్యాంటీన్, అత్య వసర సమయాలలో అందించే వైద్య సదుపాయాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలు అందించడంలో ఎటువంటి సమస్యలు ఉన్న వాటిని పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. రోజు వారి ఓపీ రిజిస్టర్‌ను పరిశీలించి పేషంట్లకు సంబంధించిన సమగ్ర వివరాలను, వారి ఆరోగ్య సమస్యలను పూర్తిస్థాయిలో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తెలుగుదేశం మహానాడుకు భారీగా జన సమీకరణ




**ఆమనగల్లు :** ఆంధ్రప్రదేశ్ లోని కడప జిల్లాలో ఈనెల 27 నుంచి 29 వరకు నిర్వహించే టిడిపి మహానాడుకు కల్వకుర్తి నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున జన సమీకరణ చేస్తున్నట్లు టిడిపి రాష్ట్ర సీనియర్ నాయకుడు అండే కార్ యాదిలాల్ తెలిపారు. ఏపీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించే మహానాడులో తెలుగు రాష్ట్రాల అభివృద్ధి తోపాటు అనేక విషయాలపై చర్చించి తీర్మానం చేయడం జరుగుతుందన్నారు. ఆమనగల్లు పట్టణంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యాదిలాల్ మాట్లాడుతూ.. మహానాడుకు టిడిపి నాయకులు కార్యకర్తలు ఉత్సాహంగా తరలిరావాలని యాది లాల్ పిలుపునిచ్చారు. తెలంగాణలో టిడిపికి త్వరలోనే పూర్వ వైభవం లభిస్తుందని చెప్పారు. టిడిపి జెండా పేదలకు కొండంతా అండ అన్నారు. టిడిపి ఆవిర్భవించాకే పేదల్లో రాజకీయ చైతన్యం పెరిగిందని, అనేక పదవుల్లో అవకాశాలు లభించాయన్నారు. తెలుగు రాష్ట్రాల ప్రజల ఆత్మ గౌరవాన్ని పెంచిన ఘనత దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కే దక్కిందన్నారు. తెలుగు జాతి ఉన్నంతవరకు టిడిపి మనుగడ ఉంటుందని యాదిలాల్ పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు పంచాక్షరి, అర్థం నరసింహ, కాలే శివ, ఖండే భాస్కర్, ఎంగలి శ్రీధర్ తదితరులున్నారు.

## ఎంపీ వద్దిరాజు మాజీ ఎమ్మెల్యే సండ్రతో కలిసి నూతన వధూవరులకు ఆశీస్సులు

**తిరువూరు :** ఆంధ్రప్రదేశ్ తిరువూరులోని శ్రీరస్తు కన్వెన్షన్ హాలులో శుక్రవారం రాత్రి జరిగిన మాదాల రామారావు - స్వర్ణ కుమారి దంపతుల కుమార్తె సౌజన్య పెళ్లి సాయిరాంతో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, మందడపు అశోక్ కుమార్, ఎం వెంకటేశ్వరావు తదితర ప్రముఖులు అక్షింతలు వేసి నూతన వధూవరులకు తమ ఆశీస్సులు అందజేశారు. వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



## అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన



**హనుమకొండ :** మెప్మా భవానికి మరమ త్తుల కోసం 41.5 రూపా యల నిధులతో ఎమ్మెల్యే నాగరాజు శంకుస్థాపన చేశారు.ప్రజలందరూ పార్టీలకు అతీతంగా అభివృద్ధికి సహకరించాలి కోరిన ఎమ్మెల్యే నాగరాజు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 44వ కడిపికొండ రాజీవ్ గృహకల్ప నందు 48లక్షల రూపాయల నిధులతో అంతర్గత రోడ్లు నిర్మాణం సైడ్ డ్రైన్ ల నిర్మాణం కోరకు మెప్మా భవానికి 41.5 లక్షల రూపాయల నిధులతో భవన మరమ్మతులు %డ% ప్రహరీ నిర్మాణం కోసం నగర మేయర్ గుండు సుధారాణి తోకలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వర్షాకాలం ప్రారంభం దృష్ట్యా నగరంలో %ూదీజ% కేటగిరీలుగా ప్రాంతాలను ఎంపిక చేసిన అత్యవసర కాలనీలకు త్వరగతిన పనులను పూర్తే చేసే పనిలో భాగంగానే శంకుస్థాపనలు చేపడుతున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోనే అధిక నిధులను మంజూరు చేసి అబివృద్ధి కార్యక్రమాల్లో అండగా నిలిచిన సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. శరవేగంగా జరుగుతున్న అభివృద్ధి పనులలో భాగస్వామ్యం అవుతున్న ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని విలీన గ్రామాల అభివృద్ధికి మరింత కృషి చేస్తామని ప్రజల సహకారం ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జలగం అనిత రంజిత్ రావు, డివిజన్ అధ్యక్షుడు రాజారాపూ స్వామి, మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు

**ఖమ్మం :** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పదవ తరగతి (ఎస్ఎస్సీ)బోర్డ్ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన గోగమ్ పూజితాలక్ష్మీకి తన ఆశీస్సులు అందజేశారు. ఖమ్మం ఖానాపురం హవేలీ వాస్తవ్యులు సురేష్ కుమార్ - సత్య దంపతుల కూతురు పూజితాలక్ష్మీ ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్షల ఫలితాలలో మొత్తం 600కు గాను 582 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర శనివారం ఉదయం బురహాన్ పురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమెను శాలువాతో సత్కరించి ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు. ఎంపీ వద్దిరాజుతో పాటు మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తోట రామారావు తదితరులు పూజితా లక్ష్మి, ఆమె తల్లిదండ్రులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



## ఎంపీ వద్దిరాజు ఖమ్మం టీఆర్ఆర్ ఆస్పత్రిలో మంచికంటికి పరామర్శ



**ఖమ్మం :** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఖమ్మం టీఆర్ఆర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు మంచికంటి నరేశ్‌ను పరామర్శించారు. నరేష్ రోడ్డు ప్రమాదానికి గురై ఆస్పత్రిలో చేరినట్లు తెలియడంతో ఎంపీ రవిచంద్ర శనివారం ఉదయం తన సన్నిహితులు ఆకుల గాంధీ, తోట రామారావు తదితరులతో కలిసి ఆయన్ను పరామర్శించి త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయనకు అందుతున్న వైద్య సేవలు, ఆరోగ్య పరిస్థితి, యోగాక్షేమాల గురించి కుటుంబ సభ్యులను ఎంపీ రవిచంద్ర అడిగి తెలుసుకుని, మరింత మెరుగైన చికిత్స అందించాల్సిందిగా డాక్టర్ తోట లక్ష్మణ్‌ను కోరారు. ఎంపీ వద్దిరాజుతో కలిసి తెలంగాణ ఉద్యమకారులు పగడాల నరేందర్, లింగబోయిన సతీష్, కోడిరెక్క ఉమాశంకర్ తదితరులు నరేశ్‌ను పరామర్శించారు.

## ఆకుల అంజయ్యకు ఎంపీ వద్దిరాజు ఘన నివాళి

**ఖమ్మం :** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన సన్నిహితులు ఆకుల గాంధీ, తోట రామారావు తదితరులతో కలిసి శనివారం ఖమ్మం సారథినగర్ వాస్తవ్యులు స్వర్గీయ ఆకుల అంజయ్య నివాసాన్ని సందర్శించారు. ఆయన ఈనెల 9వతేదీన దివంగతులయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర, గాంధీ, రామారావులు స్వర్గీయ అంజయ్య చిత్రపటానికి పూలుజల్లి ఘనంగా నివాళులర్పించి, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. అంజయ్య సతీమణి భరతమ్మ, కుమారులు శేఖర్, సత్యం, నర్సింహారావులను వారు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.



## పచ్చి రొట్ట విత్తనాల పంపిణీ





**మహబూబాబాద్ :** మహబూబా బాద్ మున్సిపాలిటీ బైపాస్ రోడ్డులో గల రైతు వేదికలో మహబూబా బాద్ జిల్లా, వ్యవసాయం శాఖ వారి ఆధ్వర్యంలో జరిగిన పచ్చి రొట్ట విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డా. మురళీ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పచ్చి రొట్ట ఎరువులు వాడడం వాళ్ల భూమి మంచి నాణ్యత విత్తనాలు, ఆర్గానిక్ ఫార్మింగ్ దిశగా రైతులను ప్రోత్సహించాలి,రాబోయే తరాలకు నాణ్యమైన తిండి అందించాలి భవిష్యత్తుకు వ్యవసా యమే రక్షా అన్నారు. వాతావరణంను పరిరక్షంచకపోతే రాబోయే రోజుల్లో గాలిని కొనే దుస్థితి రాకుండా ముందగా జాగ్రత్త పడాలని హెచ్చరించారు. దయచేసి పంట చేతికి వచ్చాక మిగిలిన చెత్తను కాల్చకూడదుని, దాని వాళ్ల భూమిలో ఉంటే ఎరువు, తేమ తగిపోతుందని వాతావరణం కలుషితం అవుతుంది అలాగే తర్వాత వేసే పంట కూడా నష్టపోతుందని సూచించారు. నకిలీ విత్తనాలు కొని మోసపోకండి, నకిలీ విత్తనాలు అమ్మితే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ నియోజకవర్గ అన్ని మండలాల డిస్ట్రిక్ట్ అగ్రికల్చర్ అధికారులు రైతులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ



**షాద్‌నగర్ :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం లో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీ రామ నామస్మరణ మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్ర చార్య, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ భక్తులు నియమనిష్టలతో చౌడమ్మగుట్ట ఆంజనేయస్వామిని పూజిస్తే తమ కోరికలు నెరవేరుతాయని, ఎంతో మహిమగల దేవుడని ప్రతి ఒక్కరు విశ్వసిస్తారని అన్నారు. ఐదు శనివారాలు భగవంతు నికి ప్రదక్షిణలు చేసి భక్తితో బలంగా కోరుకుంటే తమ కోరికలు నెరవేరుతాయని తెలిపారు. దేవాలయ అభివృద్ధికి అన్నదానానికి సహకరిస్తున్న దాతలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం భక్తులకు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. పట్టణానికి చెందిన యాదయ్య 25 కిలోల బియ్యం నూనె కూరగాయలు, మోతిఘనపూర్ గ్రామానికి చెందిన బాలాజీ 1100 రూపాయలు విరాళం అందజేశారు. వారికి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్, అన్నారం రఘు గౌడ్, జి.వసంతరావు, గడ్డమీద రమేష్ ముదిరాజ్, శంకర్ గౌడ్, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మీకాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకరయ్య, వీఆర్వో బచ్చన్న, యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్,గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మొగిలిగిద్ద గ్రామంలో వైభవంగా రంగనాయక స్వామి కళ్యాణం



**షాద్‌నగర్ :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం, ఫరక్ నగర్ మండలం లోని మొగిలిగిద్ద గ్రామంలో గోదా రంగనాయక స్వామి దేవాలయంలో శనివారం బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీదేవి, భూదేవిలతో గోదా రంగనాయక స్వామి యొక్క కళ్యాణం అత్యంత వైభవంగా, వేద పండితులు ఎస్‌టీఎస్ రాము చార్యులు బృందం వేదమంత్రాలు మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు. ధర్మకర్తలు ఎస్‌టీఎస్ పురుషోత్తమాచార్యులు, ఎస్‌టీఎస్ కేశవాచార్యులు, ఎస్‌టీఎస్ రాజగోపాల్ ఆధ్వర్యం లో ఈ కార్యక్రమంలో ఈఓ శివకుమార్, కక్కునూరి వెంకటేష్ గుప్తా,అనుమారి వెంకటయ్య, కక్కునూరి బాలచంద్రశేఖర్, పల్లె గడ్డి శ్రీనివాస్, సిరిగిద్ద యాదయ్య, ర్యాకల మల్లేష్, మెరుగు యాదగిరి, తుపాకుల రవి, ర్యాకల తిమ్మాయి నరసింహ, విశ్రాంతి టీచర్ వీరభద్రప్ప, బోర యాదయ్య, గండ్ల మల్లేష్, అనంతం రాజేందర్ రెడ్డి,రాధాకృష్ణ,బొబ్బిలి చైతన్య, రవి రాజు, నారని బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 9వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ



**షాద్‌నగర్ :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపల్ 9 వార్డులో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి నేతలు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్, 9 వార్డు ఇంఛార్జి మాధువలు, నేతలు కృష్ణ రెడ్డి, ఇబ్రహీం, బలరాజ్ గౌడ్, భాస్కర్ గౌడ్, నర్సింలు కరుణాకర్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## బోర్డు తిప్పేసిన ప్యూరోపాల్ ఐటీ సంస్థ బాధిత నిరుద్యోగులకు న్యాయం చేయాలి

**ఆప్ కన్వీనర్ డా. సుధాకర్..**




**బషీర్ బాగ్:** నేరపూరిత నమ్మక ద్రోహం చేస్తున్న హైదరాబాద్ మాదాపూర్, గచ్చి బౌలి లోని స్కిల్ హబ్ వంటి నకిలీ ఐటీ జాబ్ కన్సల్టెన్సీ లను మూసివేయాలని, బోర్డు తిప్పేసిన ప్యూరోపాల్ క్రియేషన్స్, ఐటీ సోలు షన్స్ కంపెనీ బాధిత నిరుద్యోగులకు న్యాయం చేయాలని ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్ చేశారు. ప్యూరోపాల్ ఐటీ సంస్థ బాధిత నిరుద్యోగులకు న్యాయం చేయాలనీ, నకిలీ ఐటీ జాబ్ కన్సల్టెన్సీ లను మూసివేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్, ఇందిరా పార్క్, ధర్నా చౌక్ వద్ద శనివారం ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. బాధిత నిరుద్యోగులతోపాటు పాల్గొన్న డాక్టర్ దిడ్డి సుధాకర్ ధర్నానుద్దేశించి మాట్లాడుతూ.. ఐటీ కంపెనీల్లో ఉద్యోగాలు ఉన్నాయని, తమ వద్ద శిక్షణ పొందితే ఆయా సంస్థల్లో జాబ్ గ్యారెంటీ అంటూ నిరుద్యోగులను ఆకర్షించి మాదాపూర్ లోని స్కిల్ హబ్ కన్సల్టెన్సీ సంస్థ మోసపూరితంగా గచ్చి బౌలిలోని ప్యూరోపాల్ ఐటీ సోలుషన్స్ లో ఉద్యోగాలు ఇప్పించిందని, ప్యూరోపాల్ ఐటీ సోలుషన్స్ ఒక్కొక్కరి నుండి లాప్ టాప్, సెక్యూరిటీ డిపాజిట్ కింద రెండు లక్షలు తీసుకొని ఉద్యోగాలు ఇచ్చిందని, చేరిన రెండు నెలలకే జీతాలు కూడా ఇవ్వకుండా ఆ కంపెనీ బోర్డ్ తిప్పేసిందని, దింతో దాదాపు 200 మంది ఉద్యోగులు రోడ్డున పడ్డారని చెప్పారు.గచ్చి బౌలి పోలీస్ స్టేషన్ లో బాధితులు ఫిర్యాదు చేసి వారం రోజులు గడిసిన ఇప్పటివరకు పోలీసులు వారిపై చెర్యలు తీసుకోలేదని అయన వాపోయారు. నకిలీ ఐటీ జాబ్ కన్సల్టెన్సీలు, కంపెనీలు భారీ మొత్తంలో డబ్బు వసూలు చేస్తూ తప్పుడు హామీలతో అనేక మంది ఐటీ ఉద్యోగ ఆశావహులను మోసం చేస్తున్నారని అన్నారు. నకిలీ ఐటీ జాబ్ రాకెట్‌లను అరికట్టేందుకు ప్రత్యేక స్పెషల్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలనీ డాక్టర్ దిడ్డి సుధాకర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఆప్ యువజన విభాగం రాష్ట్ర నేత విజయ్ మల్లంగి మాట్లాడుతూ హైదరాబాద్ మాదాపూర్, గచ్చి బౌలీలలో రోజురోజుకు భారీగా ఐటీ ఉద్యోగాల మోసాలు వెలుగులోకి వస్తున్నాయని, నకిలీ ఐటీ కంపెనీ ఏర్పాటు చేసి, ఉద్యోగాల పేరిట నిరుద్యోగులను మోసం చేస్తున్నాయని తెలిపారు. నకిలీ ఐటీ జాబ్ కన్సల్టెన్సీ, ఐటీ కంపెనీలపై పోలీసులు నిఘా పెట్టి వారిపై కఠిన క్రిమినల్ చెర్యలు తీసుకోవాలన్నారు. ఆప్ రాష్ట్ర నేత బుర్ర రాము గౌడ్ మాట్లాడుతూ ప్యూరోపాల్ ఐటీ సోలుషన్స్ కంపెనీ మోసం పై గుచ్చి బౌలి పోలీస్ స్టేషన్ లో ఆమ్ ఆద్మీ పార్టీ ఫిర్యాదు చేస్తుందని, వారి డబ్బులు వారికీ ఇప్పించి ప్రభుత్వం బాధితులకు న్యాయం చేయాలనీ కోరారు. ఈ ధర్నాలో ఆప్ నేతలు డా. లక్ష్య నాయుడు, రాకేష్ రెడ్డి, బాబూలాల్ పవార్, అజీమ్ బేగ్, రాకేష్ రెడ్డి, షాబాజ్, లియాఖత్ ఖాన్, హేమ జిల్లోజు, మదన్ లాల్, గుత్తా నాగేశ్వర్ రావు, టి. రాకేష్ సింగ్, సోహైల్, దర్శనం రమేష్, అబ్బాస్, జీషాన్, రామన్ స్వామి, భాదితులు, తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభాకార్యాలకు హాజరైన ఎమ్మెల్యే వీరేశం



**రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన కూరెళ్ల నర్సింహ కుమారుడి వివాహానికి, రామన్నపేట పట్టణానికి చెందిన సిందం లింగయ్య కుమారుడి వివాహానికి హజరై, ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన మల్లం లక్ష్మమ్మ మనుమరాలి వివాహనికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## భ్రూణ హత్యలు నివారించాలి

**జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బీ రవి రాథోడ్**



**మహబూబాబాద్ :** శనివారం కలెక్టరేట్‌లోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో డిస్ట్రిక్ట్ లెవెల్ కోఆర్డినేషన్ కమిటీ మీటింగ్, మెడికల్ టర్మినేషన్ ప్రెగ్నెన్సీ, పిసిపిఎన్‌డిటి ఆక్ట్ లపై జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఫిమేల్ లింగ నిష్పత్తి తక్కువగా ఉందని, అబార్షన్స్ రేట్ ఎక్కువగా ఉందని, ఎక్కడైతే ఫిమేల్ లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న మండలాల్లో ప్రజల్లో అవగాహన కల్పిస్తామని, ఆరోగ్య సిబ్బంది ఎక్కడైనా ఏ హాస్పిటల్లో నైనా అబార్షన్స్ జరిగితే చెప్పాలని, ఎంటిపి ఆక్ట్ ప్రకారం వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లు డాక్టర్ జగదీశ్వర్ పీడియాట్రిషన్, నగేష్, గవర్నమెంట్ ప్లీడర్, డాక్టర్.మీనాక్షి గైనకాలజిస్ట్, సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ డాక్టర్ నాగవని , ఐసిడిఎస్ సూపర్వైజర్ వాహిని, కౌన్సిలర్ రమేష్, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ వెంకటేష్, ఆరోగ్య విద్యా బోధకులు కేవీ రాజు, హెచ్ ఈ ఓ లోక్య, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, అరుణ్, మనోహర్ ఎల్. డి కంప్యూటర్స్, సిసి అనిల్ కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

## గ్రామపాలన అధికారుల పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



**మహబూబాబాద్ :** ఆదివారం జరగ బోయే గ్రామ పాలన అధికారుల రాత పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగే జిపిఓ పరిక్ష ఏర్పాట్లను రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మ చారీ తోకలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రం దగ్గర లోని నోటీస్ బోర్డులో సీటింగ్ అమరికను పరిశీలించారు. ఈ సీటింగ్ అమరిక,తరగతి గదిలోని సీటింగ్ ఒకేలా ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.కంప్యూటర్ గదిని పరిశీలించారు.ఎలక్ట్రిసిటీ, త్రాగునీరు, తదితర మౌళిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. నిర్వహణ పై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఎక్కడ కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా చూడాలన్నారు. పక్కాగా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిపించాలన్నారు. కలెక్టర్ వెంట డి.ఈ.ఓ డాక్టర్ ఏ.రవీందర్ రెడ్డి, స్థానిక ఎం.ఆర్.ఓ చంద్ర రాజేశ్వర్, పట్టణ సి.ఐ పి.దేవేందర్, సి.సెక్షన్ సూపరింటెండెంట్ వినోద్, ఈ.డి.యం ప్రశాంత్ తదితరులున్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వీరేశం



**రామన్నపేట:** శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలలోని వివిధ గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శంకుస్థాపన చేశారు. రామన్నపేట మండలం లక్ష్మాపురం గ్రామం నుండి కొత్తగూడెం గ్రామం వరకు 1 కోటి రూపాయలతో నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రామన్నపేట మండల కేంద్రంలో రూ.10-00 లక్షల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు, 5-00 లక్షల వ్యయంతో నిర్మించనున్న ముస్లిం స్మశానవాటిక ప్రహరి గోడ నిర్మాణం, 05:00 లక్షల వ్యయంతో నిర్మించనున్న ముస్లిం స్మశానవాటిక స్టోర్ రూమ్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. రామన్నపేట మండలం, నిదాన్ పల్లి గ్రామంలో 05-00 లక్షల వ్యయంతో నిర్మించనున్న పాఠశాల గదుల మరమ్మతు పనులకు శంకుస్థాపన చేశారు. రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామంలో 05-00 లక్షల వ్యయంతో నిర్మించనున్న సి.సి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రామన్నపేట మండలం భోగారం గ్రామంలో రూ.5 లక్షల వ్యయంతో నిర్మించనున్న సి.సి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రామన్నపేట మండలం లక్ష్మాపురం గ్రామంలో రూ.5 లక్షల వ్యయంతో నిర్మించనున్న భూగర్భ డ్రెయినేజీ నిర్మాణ పనులను శంకుస్థాపన చేశారు. సిరిపురం గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న డ్రెయినేజీ సిసి రోడ్లు నిర్మాణ పనులను శంకుస్థాపన చేశారు.

## బొడ్రాయి, గ్రామ దేవతల ఉత్సవాల్లో ఎమ్మెల్యే వీరేశం ప్రత్యేక పూజలు



**రామన్నపేట:** దాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, లక్ష్మాపురం, కొత్తగూడెం గ్రామాల్లో నిర్వహించిన బొడ్రాయి, గ్రామ దేవతల తృతీయ వార్షికోత్సవ పండుగ చివరి రోజున హెూమం, నాభిశిలకు పంచామృత అభిషేకం, అనంతరం బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం రామన్నపేట మండలం శోభనాద్రిపురం గ్రామంలో నిర్వహించిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణ మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొన్ని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## సీఐ కైగురి నాగరాజు మంజు పెళ్లిరోజు సందర్భంగా అన్నదానం



**నార్కట్ పల్లి :** మనం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 267రోజున కైగురి నాగరాజు మంజు వారి పెళ్లిరోజు సందర్భంగా నిరుపేదలకు బాటసారులకు నిస్సహాయులకు 100 మందికి అన్నదానం చేయడం జరిగింది. కష్టపడి చదువుకొని ఎదగాలి,మన సంపాదనలో కొంచం తోటి నిరుపేదలకు అండగా నిలవాలి.నా పెళ్లిరోజు నా ఇంత మందికి అన్నదానం చేయడం చాలా సంతోషంగా ఉంది అని వెంకట్ రావు తెలిపారు. మారే ఈతర ముఖ్య వేడుకలు వున్న ఇక్కడే జరుపుకుంటాం అని తెలియజేశాడు. ఇంట్లో వేడుకలు లక్షలు పెట్టి పక్షన్ హాల్ లో వృథాగా ఖర్చు చేసే కంటే ఇక్కడ నిరుపేదల ఆకలి తీరిస్తే కలిగే ఆనందం కోట్లల్లో కలిగింది అని చిట్యాల సీఐ కైగురి నాగరాజు మంజు వారి కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. నార్కెట్ పల్లి లో మనం స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తున్న ప్రతిరోజూ ఉచిత భోజనం కార్యక్రమం కు దాతలు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గిరి, పోలే రాజు, మేడి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బలమైన పునాది వేసేది గురువు

**ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి**



**పరిగి:** పట్టణంలోని జెడ్పిహెచ్ఎస్ నెంబర్ వన్ పాఠశాలలో శనివారం ఎంఈఓ గోపాల్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి సర్వతో ముఖాభివృద్ధి చెందే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తు కు ఉపాధ్యాయుల కీలకమని మారుతున్న టెక్నాలజీని దృష్టిలో ఉంచుకొని అధునాతన పద్ధతుల ద్వారా విద్యార్థులకు నైపుణ్యం పెంచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యార్థులకు దేశం పట్ల, సమాజం పట్ల, తోటి వ్యక్తుల పట్ల గౌరవం పెంపొందించే విధంగా విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలన్నారు. విద్యార్థులను దేశం కోసం దేశ రక్షణలో భాగంగా ఆర్మీలో పంపించే విధంగా ఉపాధ్యాయుల విద్యార్థులను ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధాంతి పార్థసారథి, మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కృష్ణ, ప్రధానోపాధ్యాయులు ఉస్మాన్ అలీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన హక్కుల సాధనకై ఛలో ఖమ్మం రాష్ట్ర సభను విజయవంతం చేయాలి

**ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్**



**పరిగి:**పరిగి పట్టణంలోని పాలసీ తాళికరణ కేంద్రంలో ఛలో ఖమ్మం జూన్ 8న జరిగే గిరిజన హక్కుల సాధానకై రాష్ట్రస్తాయి ఉద్యమ కార్యాచరణ సభ కరపత్రాన్ని ఎల్‌హెచ్ పిఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎల్‌హెచ్‌పిఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పాండు నాయక్, జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్ట్యా నాయక్, మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణనలో లంబాడి ల జనాభా సంఖ్యను బహిర్గతం చెయ్యాలన్నారు. కేంద్ర ప్రభుత్వం గోర్ బోలి బాషను అధికారికంగా గుర్తించి రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ లో చేర్చాలన్నారు. గిరిజన రిజర్వేషన్ 10% ను కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలోని షెడ్యూల్ 9 లో చేర్చాలని కేంద్రంలో గిరిజనులకు ఉన్న 7.5 % నుంచి 14 శాతం రిజర్వేషన్ పెంచాలి అని అన్నారు. బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలన్నారు. గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములను రాష్ట్ర ప్రభుత్వం పక్క పట్టలు ఇవ్వాలని అన్నారు. నూతనగా ఏర్పాటైనా తండా గ్రామ పంచాయితీలను రెవెన్యూ గ్రామ పంచాయితీ లుగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలన్నారు. ఈ హక్కుల సాధనకై గిరిజన ప్రజలు మేధావులు, యూవకులు, ఉద్యోగులు, నిరుద్యోగులు రాష్టం నలు మూలలనుండి భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి నేనావత్ హరి నాయక్, దోమ మండల అధ్యక్షులు రవీందర్ నాయక్, బాలకృష్ణ నాయక్, రాంచందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ ఉనికి కోసమే లెటర్ డ్రామాలు



**సిద్దిపేట :** బీఆర్‌ఎస్ పార్టీ తన ఉనికిని కాపాడుకునేందుకే లెటర్ల పేరిట డ్రామాలకు తెరలేపిందని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని పార్టీ నాయకులు, కార్యకర్తలు శనివారం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొన్నారు. అనంతరం పేద ప్రజలు, రోగులకు పండ్లు పంపిణీ చేసి.. అన్నదానం చేశారు. ఈ సందర్భంగా అత్తు ఇమామ్ మాట్లాడుతూ మహేష్‌కుమార్ గౌడ్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో బలోపేతమవుతోందని చెప్పారు. పార్టీని నమ్ముకున్న కార్యకర్తలను అధిష్ఠానం గుర్తిస్తుందని, అందుకు ఉదహరణే మహేష్ కుమార్ అని చెప్పారు. బీఆర్‌ఎస్‌లో అంతర్గత పోరు ఉందని కవిత లెటర్ ద్వారా స్పష్టమైందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ ఆలకుంట మహేందర్, పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యాదరి మధు, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గయాజుద్దీన్, మైనార్టీ స్టేట్ సెక్రెటరీ హర్షద్, మైనార్టీ పట్టణ అధ్యక్షుడు సలీం, ఇమ్రాన్ అలీ, ఫయాజ్, నవాజ్, డి.రాజు, బోదాసు యాదగిరి, బోదాస్ సందీప్, పల్లపు రాజు, విజయ, డానియల్ రవితేజ, సంపత్ దయాకర్, రాజు రాకేష్, చోటు తదితరులు పాల్గొన్నారు.

## మార్క సతీశ్ ఆధ్వర్యంలో వేడుకలు



**సిద్దిపేట :** కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మార్క సతీశ్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు గాంధీ చౌరస్తాలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం సతీశ్ మాట్లాడుతూ పేద ప్రజలతో మమేకమయ్యే వ్యక్తి మహేశ్ కుమార్ గౌడ్ అని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు అందజేయడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. సంబరాల్లో రాష్ట్ర నాయకుడు దాస అంజన్న, జిల్లా కోర్టు పీపీ జీవన్‌రెడ్డి, అర్బన్ మండల అధ్యక్షుడు భిక్షపతి, నవీన్ కుమార్ గౌడ్, గౌడ సంఘం అర్బన్ మండల అధ్యక్షుడు మల్లేశం, సీనియర్ నాయకుడు సడిమెల బాలయ్య, బైరి వెంకటస్వామి, పుట్ల యేసుభవాని తదితరులు పాల్గొన్నారు.

## జీపీవో పరీక్షకు లోటుపాట్లు ఉండొద్దు



**సిద్దిపేట:** జీపీవో పరీక్షకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా, పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ మనుచౌదరి అధికారులను ఆదేశించారు. ఈనెల 25తేదీన జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో నిర్వహించే పరీక్ష ఏర్పాట్లను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్ష నిర్వహించే గదుల్లోకి గాలి, వెలుతురు వచ్చేలా చూడాలని, గోడ గడియారం ఏర్పాటు చేయాలని, తాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసులను ఆదేశించారు. అభ్యర్థులను ఉదయం 9:30నిమిషాలకు పరీక్ష హాల్లోకి అనుమతించి 1:30నిమిషాల వరకు పరీక్ష పూర్తయ్యే దాకా బయటకు పంపొద్దని సూచించారు. 142మంది పరీక్షలు రాస్తారని.. అభ్యర్థులు తమవెంట హాల్ టికెట్‌తో పాటు రెండు పాస్ ఫొటో సైజ్ ఫొటోలు, బ్లాక్, బ్లూ బాల్ పాయింట్ పెన్ను, గుర్తింపు కార్డును తీసుకు రావాలని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ సునీత, డీఆర్డీవో జయదేవ్ ఆర్య, కలెక్టరేట్ ఏవో అబ్దుల్ రెహమాన్, తహశీల్దార్ సలీమ్ మియా, అసోసియేట్ ప్రొఫెసర్ అయోధ్యరెడ్డి తదితరులున్నారు.

# దుబారా పథకాలను సమీక్షించాలి !

ఈ మధ్య తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులు ఆదాయం పెంచడమెలా అన్న దానిపై అధికారులతో వరుస సమీక్షలు చేశారు. ఆదాయాలు తెచ్చిపెట్టే శాఖల్లో అలసత్వం లేకుండా చూడాలని, అవసరమైతే ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఉపయోగించాలని సూచించారు. ఉన్న ఆదాయాలను ఎకాకెకిన డబుల్ కావాలని కోరుకుంటున్నారు. ఎందుకంటే వీరు ఓటు బ్యాంక్ కోసం అమలు చేస్తున్న పథకాలకు నిధులు కావాలి. చేసిన అప్పులకు వడ్డీలు కట్టాలి. ప్రస్తుతం ఇరు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న టాస్క్ ఇదే..రోడ్లు వేయడం, ఆస్పత్రులు కట్టడం, విద్యారంగానికి కేటాయింపులు పెంచడం,ఉద్యోగ ఖాళీలను పూర్తిగా భర్తీ చేయడం వంటివన్నీ తదుపరి ప్రాధాన్యంలో ఉన్నాయి. అప్పులకు వడ్డీలు కట్టడం, జీతాలు, పెన్షన్లు ఇవ్వడంతోనే ప్రభుత్వాల పనితీరు సరిపోతోంది. కొత్త పథకాలు. ఆలోచనలు లేకుండా పోతున్నాయి. దీనికంతటికీ గుదిబండ పథకాలు,పెన్షన్లే ప్రధాన కారణమని చెప్పుకోవాలి. అయితే ఆదాయం పెరగాలని చూస్తున్న ముఖ్యమంత్రులు ఖర్చులను తగ్గించుకోవడం, దుబారాలు తగ్గించడం, గుదిబండ పథకాలను పక్కన పెట్టడంపై ఆలోచన చేయడం లేదు. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వం అందచేస్తున్న కిలో రూపాయి బియ్యం పథకం గుదిబండగా మారింది. ఇటీవల ఇంటింటికి బియ్యం సరఫరా పేరుతో జరిగిన దోపిడీకి ఎపి ప్రభుత్వం అడ్డుకట్ట వేసింది. ఇచ్చే రూపాయి బియ్యం కూడా వాహనాల ద్వారా ఇంటింటికి పంపిణీకి గత జగన్ ప్రభుత్వం చేపట్టగా దానిని ఇటీవల కూటమి ప్రభుత్వం రద్దు చేసింది. గుడ్డిలో మెల్ల అన్నచందంగా ఇది కొంత ఆదా అయినట్లే భావించాలి. అలాగే దీనివల్ల లబ్ధిపొందుతున్న వారిలో ఎంతమంది అర్హులో గుర్తించడం లేదు. గుడ్డిగా బియ్యం సరఫరా చేస్తున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కనీసం సగం కార్డుదారులు అనర్హులని ఏ గ్రామం వెళ్లినా ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇలాంటి వారిని ఏరివేస్తే సగం భారం తప్పుతుంది. కానీ ఓట్లతో ఇమిడివున్న పథకం కావడంతో పాలకులు దీనిజోలికి పోవడం లేదు. పేదలకు పట్టెడన్నంపెట్టాల్న సంకల్పంతో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆరామారావు 1983 ఉగాది రోజు ప్రారంభంచారు. పేదలకు అన్నం పెట్టాలన్న ఆలోచనతో ఉమ్మడి ఎపిలో కిలో రెండు రూపాయల బియ్యం పథకాన్ని ప్రవేశ పెట్టారు. దాదాపు 42 ఏళ్ల కిందటి మాట. కానీ ఇప్పుడు అదే బియ్యం ధర 40 నుంచి 50కిచేరింది. కానీ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కిలో రూపాయకే బియ్యం ఇస్తున్నారు. ఈ బియ్యాన్ని అమ్మకోవడం, వ్యాపారం చేసుకోవడం అన్నది జరుగుతోంది. చాలామంది హోటళ్లకు అమ్ముకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం దీనిపై దాదాపు 26రూపాయలకు పైగానే సబ్సిడీ ఇస్తోంది. ఇలా ఖర్చుతో కూడుకున్న పథకం అమలు చేయడం ఎంతవరకు న్యాయం. ప్రజల డబ్బును దుబారా చేస్తున్న ఈ పథకం విధానాన్ని సమీక్షించాలి. ఆదాయ పథకాలపై కాకుండా దుబారా పథకాలపైనా సమీక్షిస్తే నిజాయితీ తెలుస్తుంది. పక్కదారి పడుతున్న పథకంపై కన్నేయాల్సిందే. నిరుపేదలకు ఉచిత పథకాలపై సమీక్షించ కుంటే తెలుగు రాష్ట్రాల్లో ఆర్థికమాంద్యం కూడా తీవ్ర ప్రభావం చూపగలదు. ప్రజలు చెమటోడ్చి పన్నుల రూపంలో కట్టిన డబ్బులు వృధా పథకాలతో దుబారా చేస్తున్న పథకాలకు చరమగీతం పలకాలి. ప్రజల డబ్బులకు జవాబుదారీగా ఉండాల్సిన పాలకులు తమకు అనుగుణంగా, ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం పథకాలను కొనసాగించడం సరికాదు. నిరుపేదల కడుపు నింపడానికి పంపిణీ చేయాల్సిన రాయితీ బియ్యం యథేచ్ఛగా నల్ల బజారుకు తరలి అక్రమార్కుల జేబులు నింపుతోంది. సిబ్బంది కొరత, కొరవడిన తనిఖీలకు ప్రజల అమాయకత్వం జత కలవడంతో ప్రజా పంపిణీ వ్యవస్థ గాడి తప్పింది. బియ్యం అక్రమ రవాణా చేయడం నిత్యకృత్యంగా మారినా అరికట్టాల్సిన అధికారులు చేష్టలుడిగి ప్రేక్షక పాత్రకు పరిమితమవు తున్నారు. ఈ పథకాన్ని సక్రమంగా అమలు చేస్తే కనీసం ఓ వేయికోట్లు నెలకు ఆదా అవుతాయని ప్రజలు కూడా అంటున్నారు. కొందరు డీలర్లు కార్డులను తమ వద్దే ఉంచుకొని బియ్యాన్ని స్వాహా చేస్తూ రాష్ట్రాలను దాటిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అమాయక ప్రజలు చేసేది లేక ఆవేదన చెందుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆనాటి ముఖ్యంత్రి ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాలకు బియ్యం అందచేయాలన్న లక్ష్యంతో కిలో రెండు రూపాయల బియ్యం పథకాన్ని అమలు చేశారు. ఆనాడది సంచలన నిర్ణయంగా నిలిచింది. ఆ తరవాత చంద్రబాబు సిఎం అయ్యాక దానిని ఐదు రూపాయలకు పెంచారు. దీంతో కొంత దుబారా తగ్గిందనే చెప్పాలి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మళ్లీ కిలో రెండు రూపాయలకు చేశారు. ఇలా చేయడం వల్ల కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాలు దాగి ఉన్నాయి. దీనిని కిరణ్ కుమార్ రెడ్డి సర్కార్ కిలో రూపాయికే మార్చడం ద్వారా దుబారాకు తెరలేపారు. కిలో రూపాయికి బియ్యం ఇవ్వడం వల్ల ఏదో ఘనకార్యం చేశామని గొప్పగా ప్రకటించుకున్నారు. తెలంగాణలో మరో అడుగు ముందుకేసి ఇప్పుడు సన్నబియ్యం సరఫరా చేసి గొప్పలు చెప్పుకుంటున్నారు. పేదవారి ఇంట్లో సన్నబియ్యంతో భోజనం చేశామని మంత్రులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గొప్పలు చెబుతున్నారు. రూపాయికి కూడా లభించని ఈ రోజుల్లో ఇంకా ఈ పథకాన్నికొనసాగించడం ఆర్థిక భారం తప్ప మరోటి కాదు. చంద్రబాబు మరో అడుగు ముందుకు వేసి దీనిని కూడా నగదు బదిలీగా మార్చాలని చూస్తున్నారు. అంటే నేరుగా డబ్బులు పందేరం చేయడమన్న మాట. ఇంతకన్నా దౌర్భాగ్యం మరోటి ఉండదు. ఓట్ల కోసం ఎంతకైనా తెగిస్తారనడానికి ఈ ఒక్క పథకం చాలు. ఆర్థిక మందగమనం నేపథ్యంలో అనేక పథకాలను సమీక్షించాల్సి ఉంది. ఆదాయాలు తెచ్చే శాఖలపై కాదు..ఆదాయాలు పోతున్న శాఖలపైనా సమీక్షించాలి. కిలో బియ్యం పథకంతో పాటు, పేదల కు ఇస్తున్న పెన్షన్లు తదితర పథకాలను కూడా సమీక్షించాలి. ఖచ్చితంగా నిరుపేదలకే పథకాలు అమలయ్యేలా



## సరిహద్దులు దాటుతున్న సన్నబియ్యం

- ఆదాయ వనరుగా రూపాయి కిలో పథకం
- విషయం తెలిసినా పట్టించుకోని అధికారగణం

**నిజామాబాద్,మే24:** బియ్యం పథకంపై ఆజమాయిషీ లేకపోవడం వల్ల చౌక బియ్యాన్ని తినడానికి బదులు అమ్ముకోవడానకే ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. ఇది కొందరికి వనరుగా, మరికొందరికి ఆదాయ వనరుగా మారింది. ఈ బియ్యంతో హోటళ్లలో టిఫిన్లు తయారవు తున్నాయి. అలాగే సరిహద్దులు దాటి సన్నబియ్యంగా మారుతున్నాయి. పాలకుల దూరాలోచన లేని కారణంగా ఈ బియ్యం కేవలం వ్యాపార దృక్పథంతో సాగుతున్నాయి. సన్నబియ్యం రూపాయికే వస్తాయా అన్నది ఆలోచించడం లేదు. రాయితీ బియ్యం అక్రమ రవాణాను కొందరు వృత్తిగా మార్చుకున్నారు. తెలంగాణ జిల్లాలకు మహారాష్ట్ర అతి సమీపంలో ఉండటం, అక్కడ బియ్యం ధర అధికంగా ఉండటంతో పేదల ఆకలి తీర్చాల్సిన రాయితీ బియ్యాన్ని అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. రైళ్లలో అక్రమ రవాణా జరుగుతున్నా, బియ్యాన్ని పోలీసులు పట్టుకోవడం నిత్యం జరుగుతున్నా అవకతవకలకు అడ్డుకట్ట పడడం లేదు. దీనిపై సమీక్షించి కఠినంగా వ్యవహరించడంతో పాటు కిలో రూపాయిని కనీసం ఐదు రూపాయలకు పెంచాల్సిన అవసరం ఉంది. ఈ మొత్తాన్ని రైతుల కు మద్దతు ధరలకు కేటాయిస్తే మరీ మంచిది. వేలకోట్లు దండగమారి పథకానికి ఖర్చు చేస్తున్నారు. ఎపి విడిపోయిన తరవాత కూడా ఇంకా ఈ పథకాన్ని అమలు చేస్తున్న తీరు కారణంగా అవినీతి పెరిగి పోతోంది. వేలకోట్లు ఈ పథకం కోసం ఖర్చవుతున్నా మళ్లీ సమీక్ష చేయలేక పోతున్నారు. ఎక్కడ ఓట్లు పోతాయో అన్న అభయం వెన్నాడుతున్నట్లుగా ఉంది. రేషన్ కార్డులు తగ్గించడమంటే పేదవా రికి బియ్యం దక్కకుండా అడ్డుకోవడం కాదు. రేషన్ బియ్యం తినే ప్రతిఒక్కరికీ బియ్యం అందిస్తాం అంటూ ప్రజలు కట్టే పన్నులకు పాతరేస్తున్నారు. చౌకధరలకు తీసుకుని బయట అమ్ముకునే వారిని గుర్తించి తొలగించడం లేదు. కార్డులు తగ్గించకున్నా అక్రమాలపై దృష్టి పెట్టడం లేదు. పేదలకు బియ్యం అందించాలన్న సదుద్దేశ్యాన్ని ఎవరూ కాదనలేరు. కానీ రూపాయికే ఇవ్వాలనుకోవడం, అలా ఇచ్చిన బియ్యం అక్రమంగా తరలకుండా కఠినంగా చర్య తీసుకోకపోవమే ఆక్షేపణీయం.



## కశ్మీర్ విద్యార్థులు నేరస్థులా?



ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన మారణకాండను యావద్దేశం గర్హించింది. పర్యాటకులు ఏ మతం వారో పట్టిపట్టి ఆరా తీసి ఉగ్రవాదులు కాల్పులు జరపడం దేశం మొత్తం ముక్తకంఠంతో ఖండించింది. ఇప్పుడు అదే రీతిలో కశ్మీర్‌లోయ కాకుండా బయట ఉత్తరాది ప్రాంతాల్లో కశ్మీరీలపై దాడులు చేయడం ఆందోళన కలిగిస్తోంది. కశ్మీరీ అయితే చాలు వారి దాడులకు బలైనట్టే. ఈ దాడులకు పాల్పడుతున్న వారికి ఉగ్రవాదులకు తేడా ఏం లేదు. పహల్గాం ఉగ్రదాడితో ఎలాంటి సంబంధం లేకపోయినా, విద్యార్థులను, వ్యాపారులను నేరస్థులుగా ఇతర ప్రాంతాల్లో అనుమానించడం, దాడులు చేయడం తరచుగా జరుగుతున్నాయి. పహల్గాం సంఘటన జరిగిన ఆరురోజుల్లోనే ఈవిధంగా దేశం మొత్తం 17 సంఘటనలు జరిగాయి. ఎక్కువగా మత ఉద్రిక్తతలను రెచ్చగొట్టడానికి జరుగుతున్న ప్రయత్నాల్లో ఒక వర్గానికి చెందిన మితవాద వర్గాల దురుసుతనమే ఈ సంఘటనల వెనుక కనిపిస్తోంది. పంజాబ్‌లో కశ్మీర్ విద్యార్థులను క్యాంపస్‌లోనే కర్రలతో, పదునైన ఆయుధాలతో దాడి చేశారు. ఉత్తరాఖండ్‌లో కాలేజీలనుంచి వెళ్లిపోవాలని బెదిరించారు.ఢిల్లీలో జామియా, మిలియా ఇస్లామియా విద్యార్థిపై దౌర్జన్యం చేశారు. హిమాచల్‌ప్రదేశ్, ముస్సోరీలో కశ్మీరీ శాలువాలు విక్రయించే వ్యాపారులపై దాడులు జరిగాయి. కశ్మీర్‌లో ఏదైనా హింస జరిగితే కశ్మీరీలంతా అనుమానితులవుతుండడం పరిపాటిగా సాగుతోంది. పహల్గాం ఉగ్రదాడి బాధాకరమైన వాస్తవాన్ని వెల్లడించింది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో చదువుకుంటున్న కశ్మీర్ విద్యార్థులకు భద్రత గాలిలో దీపంలా తయారైంది. దేశంలో వీరికి భద్రత కల్పించే పటిష్టమైన, వ్యవస్థాపరమైన యంత్రాంగం లేదు. అలాగని వారి భద్రతను ప్రజల భావోద్వేగాలతో మారుతున్న అభిప్రాయాలకు విడిచిపెట్టకూడదు.పహల్గాం వంటి దాడులకు పాల్పడే ముష్కరుల లక్షం కేవలం చంపడమే కాదు, సమాజాన్ని చీల్చడం, ప్రజల్లో నమ్మకాన్ని పోగొట్టడం, సామాజిక సామరస్యాన్ని విచ్ఛిన్నం చేయడం, సామాజిక వర్గాల్లో అనుమానాలను ప్రేరేపించడం. ఈ నేపథ్యంలో మనం స్పష్టంగా తెలుసుకోవలసింది కశ్మీరీ విద్యార్థులను హింసించడం దేశభక్తిలో భాగం కాదు.దేశాన్ని అంతర్గతంగా చీల్చాలనుకుంటున్న వారికి విద్యార్థులను దాసోహం చేయడమే అవుతుంది. ఈ హింసాకాండలు కొత్తేమీ కావు. కశ్మీర్ లోయలో ఏదైనా హింసాత్మక సంఘటన జరిగినా లేదా సైనికులు ముష్కరులకు బలైపోయినా, కశ్మీరీ విద్యార్థులకే తరచుగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. చాలా మంది విద్యార్థులు పేదరికంతోను, సంఘర్షణలతోను సతమతమవుతున్నా ఉన్నత చదువుల ద్వారా చక్కని భవిష్యత్ కోసం నిరీక్షిస్తున్నారు. వీరికి అన్ని విధాలా సహకారం అందడానికి బదులు కేవలం కశ్మీరీ అయినందున నేరస్థులుగా అనుమానించడం శోచనీయం. యూనివర్శిటీలు, ఇతర విద్యాసంస్థలు వీరిని పీడించే బందిఖానాలుగా మారుతుంటే పాలనా యంత్రాంగాలు పట్టించుకోవడం లేదు. కాలేజీ నిర్వాహకులు, చట్టాలు, పౌరసమాజం వారిని దేశసంక్షోభ సమయాల్లో బలిపశువులు కాకుండా చూడాలి. వారి ఫిర్యాదులను పరిష్కరించే అధికారులను నియమించాలి.వివక్షకు తావు లేని విధానాలు అమలు చేయాలి. స్థానిక పోలీస్‌ల సహకారంతో వారికి మూకుమ్మడి దాడులనుంచి రక్షణ కల్పించాలి. విధానాలకు అతీతంగా వారి మానసిక క్షోభను నివారించే ప్రయత్నం చేయాలి. క్లిష్ట పరిస్థితుల్లో ఈ విద్యార్థులు తీవ్ర ఆవేదనకు, మానసిక నైరాశ్యానికి గురవుతున్నారు. దేశం పట్ల వారు తమ విధేయతను నిరూపించుకునేలా అవకాశం కల్పించాలి. దేశంలోని మరే ఇతర విద్యార్థి వర్గాలకు ఇలాంటి దుస్సంఘటనలు ఎదురు కాకుండా చూడాలి. ఇలాంటి చర్యలు తీసుకోకుంటే విద్యార్థుల్లో భయం పెరిగి, తమ గుర్తింపు ఎవరికీ తెలియకుండా కాలేజీ క్యాంపస్‌ల్లో దాక్కొనే పరిస్థితి ఏర్పడుతుంది. తమ బాధలు ఎవరికీ చెప్పుకోలేక సుదీర్ఘకాల ఆందోళనలో మగ్గిపోవలసి వస్తుంది. పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన 26 మంది జ్ఞాపకాలను నిజంగా మనం మన్నించాలనుకుంటే మతపరమైన ప్రతీకార ఉచ్చులో మనం ఇరుక్కోకూడదు. సంస్థాగత సంకల్పానికి మనం స్పందించాలి. అంతర్గతంగా సాగుతున్న ఈ సమస్యలను పరిష్కరించడానికి కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో కార్యాచరణ రూపొందించాలి. క్లిష్టపరిస్థితుల్లో కశ్మీరీ విద్యార్థులకు ఎక్కడా, ఏ విద్యాసంస్థల్లోనూ వేధింపులు, బెదిరింపులు, దాడులు ఎదురు కాకుండా ఒక జాతీయ స్థాయి విద్యావిధానాన్ని అమలు చేయడం తప్పనిసరి. సామాజిక, సామరస్య వాతావరణాన్ని విచ్ఛిన్నం చేయడానికి ఒక హింసాత్మక సంఘటన చాలన్న ముష్కరుల జోస్యానికి అవకాశం ఇవ్వరాదు. హింసకు మన సమాధానం ఐక్యత తప్ప పగ, ప్రతీకారం కారాదు. మనబలం కరుణే తప్ప ప్రతిదాడి కారాదు. కశ్మీరీ విద్యార్థులు కోరుకునేది మన నుంచి అనుమానం కాదు, మనం అందించే సంఘీభావం. ఇప్పుడు మనకు కావలసింది కశ్మీరీ విద్యార్థులకు పటిష్టమైన భద్రతా చర్యలు కల్పించడం. అమాయకులైన యువత నేరారోపణకు బలికాకుండా వారిని రక్షించుకోవడానికి మనం కృతనిశ్చయులమై ఉండాలి. పహల్గాం దాడి సమయంలో వివిధ ప్రాంతాల పర్యాటకులను కులమతాలకు అతీతంగా

# టీమ్ఇండియా కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్



- వైస్ కెప్టెన్‌గా రిషబ్ పంత్ నియామకం
- ఇంగ్లండ్ పర్యటనకు టీమిండియా జట్టు ప్రకటన

భారత టెస్టు క్రికెట్ లో నూతన శకం షురూ అయ్యిందని చెప్పవచ్చు. సుదీర్ఘ ఫార్మాట్ లో రోహిత్ శర్మ, వారసుడిగా యువ ఆటగాడు శుభ్ మన్ గిల్ ను బీసీసీఐ శనివారం ఎంపిక్ చేసింది. అందరూ ముందుగానే ఊహించినట్లుగానే టెస్ట్ జట్టు కెప్టెన్సీ పగ్గాలను గిల్ చేతిలో పెట్టింది. ఈ మేరకు వచ్చే నెలలో ఇంగ్లండ్ పర్యటనకు టీమిండియా జట్టును బీసీసీఐ శనివారం ప్రకటించింది. సారథిగా శుభ్ మన్ గిల్, వైస్ కెప్టెన్ గా రిషబ్ పంత్ ను సెలక్ట్ చేసింది. మొత్తం 18 మంది ఆటగాళ్లతో జట్టును ప్రకటించింది బీసీసీఐ. జూన్ 20 నుంచి ఇంగ్లండ్ తో 5 టెస్టుల సిరీస్ జరగనున్న సంగతి తెలిసిందే. కాగా గిల్ టీం ఇండియాకు 37వ టెస్ట్ కెప్టెన్ కానున్నాడు. 25 ఏళ్ల గిల్ టీం ఇండియాకు 5వ అతి పిన్న వయస్కుడైన టెస్ట్ కెప్టెన్. ఇంగ్లాండ్ గడ్డపై బ్యాట్‌తోనే కాకుండా కెప్టెన్సీలోనూ బాగా రాణించడం ఇప్పుడు గిల్ ఎదుర్కొనే కఠినమైన సవాలు. అర్ష్‌దీప్ సింగ్ తొలిసారి టెస్ట్ జట్టులోకి ఎంపికయ్యాడు. శార్దుల్ ఠాకూర్ కూడా జట్టులోకి తిరిగి వచ్చాడు. ఆస్ట్రేలియా పర్యటనలో అద్భుతంగా రాణించిన ఓపెనర్ యశస్వి జైస్వాల్, ఆల్ రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి తమ స్థానాన్ని నిలుపుకోగలిగారు. సాయి సుదర్శన్, కరుణ్ నాయర్ కూడా జట్టులో ఉన్నారు. IPL 2025లో గుజరాత్ టైటాన్స్ తరపున అద్భుతమైన బ్యాటింగ్ చేసినందుకు సుదర్శన్ కు బహుమతి లభించింది. కరుణ్ నాయర్ 8 సంవత్సరాల తర్వాత టీమ్ ఇండియాలోకి తిరిగి వచ్చాడు. 2024-25 రంజీ ట్రోఫీలో విదర్భ తరపున ఆడుతున్నప్పుడు అతను 863 పరుగులు చేశాడు. అందుకే ఇప్పుడు సెలెక్టర్లు అతనికి చాలా కాలం తర్వాత అవకాశం ఇచ్చారు.ఇంగ్లండ్లో జస్‌ప్రీత్ బుమ్రా బౌలింగ్‌లో పేస్ అటాక్‌కు నాయకత్వం వహిస్తాడు. అర్ష్‌దీప్ సింగ్, మహ్మద్ సిరాజ్ వంటి ఫాస్ట్ బౌలర్లు కూడా బుమ్రాకు మద్దతుగా ఉంటారు. స్పిన్ బౌలింగ్ బాధ్యత కుల్దీప్ యాదవ్, జడేజా భుజాలపై ఉంటుంది. భారత్ VS ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్ మొదటి టెస్ట్ మ్యాచ్ లీడ్స్‌లో జరగనుండటం గమనించదగ్గ విషయం. దీనితో, 2025-27 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ చక్రం ప్రారంభమవుతుంది. రెండవ టెస్ట్ బర్మింగ్‌హామ్‌లో, మూడవ టెస్ట్ లార్డ్స్‌లో నాల్గవ టెస్ట్ మాంచెస్టర్‌లో జరుగుతుంది. టెస్ట్ సిరీస్‌లోని చివరి 5వ మ్యాచ్ కెన్నింగ్టన్ ఓవల్‌లో జరుగుతుంది. కాగా 2020లో ఆస్ట్రేలియాపై గిల్ టెస్టు క్రికెట్‌లో ఎంట్రీ ఇచ్చాడు. టెస్టుల్లోనూ గిల్ ఓపెనర్‌గానే ప్రస్థానం ప్రారంభించాడు. వచ్చీ రావడంతోనే ఓపెనర్‌గా బరిలోకి దిగిన గిల్ రెండు ఇన్నింగ్స్?ల్లో వరుసగా 45, 35లి స్కోర్లు నమోదు చేశాడు. అలా ఓపెనింగ్ స్థానాన్ని పరిమితం చేసుకున్న గిల్, ఇంటాబయట అనేక విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. 32 టెస్టులకుగానూ గిల్ 59 ఇన్నింగ్స్?ల్లో బ్యాటింగ్‌కు దిగాడు. 35 యావరేజ్?తో 1893 పరుగులు చేశాడు. ఇందులో 5 సెంచరీలు, 7 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 128 టెస్టుల్లో గిల్?కు అత్యధిక స్కోర్?గా ఉంది. ఇందులో ఆసియాలో 1177 పరుగులు చేశాడు. ఇటీవల కాలంలో టీమ్ఇండియాకు అతి తక్కువ వయసులోనే కెప్టెన్‌గా ఎంపికైన ప్లేయర్‌గా గిల్ రికార్డ్ కొట్టాడు. ఇక ఇదివరకు వన్డే, టీ20 ఫార్మాట్‌లలో టీమ్ఇండియాకు వైస్ కెప్టెన్?గా వ్యవహరించిన అనుభవం ఉంది. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ నెగ్గిన టీమ్ఇండియా జట్టులో కెప్టెన్ రోహిత్?కు శుభ్?మనే డిప్యూటీగా వ్యవహరించాడు.అటు ఐపీఎల్?లోనూ గిల్ కెప్టెన్?గా తనదైన మార్క్ చూపిస్తున్నాడు. 2024లో తొలిసారి గుజరాత్ టైటాన్స్? పగ్గాలు అందుకున్న గిల్ ఆ సీజన్?లో కాస్త తడబడ్డాడు. అయినప్పటికీ ప్రస్తుత సీజన్‌లో కెప్టెన్సీ, బ్యాటింగ్? రెండింట్లోనూ తనదైన మార్క్ చూపిస్తున్నాడు. ఈసారి గుజరాత్?ను ఇప్పటికే ప్లేఆఫ్స్?కు చేర్చాడు. అటు బ్యాట్?తోనూ అదరగొడుతున్న గిల్ 13 మ్యాచ్?ల్లో 636 పరుగులు చేశాడు. కాగా, రోహిత్ రిటైర్మెంట్? తర్వాత టీమ్ఇండియాకు కొత్త కెప్టెన్ ఎవరా అని పెద్ద చర్చే జరిగింది. తొలి నుంచి ప్రచారం జరిగినట్లుగానే సెలక్టర్లు కూడా గిల్ పేరు ఖరారు చేశారు. దీంతో రోహిత్ వారసుడిగా గిల్ కొత్త అధ్యాయం మొదలు పెట్టనున్నాడు. అయితే అంతర్జాతీయ క్రికెట్?లో జట్టును నడిపించడం సవాలుతో కూడుకున్న పనే. అందులోనూ అత్యుత్తమ జట్టైన టీమ్ఇండియాకు కెప్టెన్సీ వహించడంతో గిల్?పై భారీగానే అంచనాలు ఉన్నాయి. కెప్టెన్?గా తొలి సిరీస్?తోనే గిల్?కు కఠిన పరీక్ష ఎదురుకానుంది. ఇంగ్లాండ్ గడ్డపై సిరీస్? నెగ్గడం గిల్ ముందున్న అసలైన సవాల్. పైగా ఈ సిరీస్?తోనే డబ్ల్యూటీసీ సైకిల్ ప్రారంభం అవ్వనుండడం వల్ల టీమ్ఇండియా ఫ్యాన్స్? ఘనమైన ఆరంభం ఆశిస్తున్నారు. ఇక జట్టులో తనకంటే సీనియర్లు బుమ్రా, రాహుల్, జడేజాను ఎలా సమన్వయం చేస్తాడన్నది ఆసక్తికరం. ఐసీసీ ఈవెంట్లలో భారత్? ఇప్పటివరకు డబ్ల్యూటీసీ టైటిల్ మాత్రమే నెగ్గలేదు. ఈ టోర్నీలో రెండుసార్లు ఫైనల్?కు చేరుకున్నా, డబ్ల్యూటీసీ టైటిల్ భారత్?కు కలగానే మిగులుతోంది. విరాట్ కెప్టెన్సీలో 2021, రోహిత్ సారథ్యంలో 2023లో టీమ్ఇండియాకు ఫైనల్?లో నిరాశే మిగిలింది. ఇక కొత్త కెప్టెన్ గిల్ నేతృత్వంలోనైనా భారత్ డబ్ల్యూటీసీ 'గద' అందుకోవాలని టీమ్ఇండియా ఫ్యాన్స్ అతడికి ఫ్యాన్స్ ఆల్ ది బెస్ట్ చెబుతున్నారు.






## బుమ్రాకు టెస్ట్ కెప్టెన్సీ బాధ్యతలు ఎందుకివ్వలేదు?

చాలా కాలంగా, జస్‌ప్రీత్ బుమ్రా కూడా టెస్ట్ జట్టు కెప్టెన్సీ రేసులో ఉన్న సంగతి తెలిసిందే. కానీ సెలెక్టర్లు గిల్ వైపే మొగ్గు చూపారు. అయితే ఈ నిర్ణయం వెనుక కారణం కూడా వెలుగులోకి వచ్చింది. జట్టు ప్రకటన తర్వాత చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ టెస్ట్ కెప్టెన్‌గా బుమ్రాను కాదని.. శుభ్‌మాన్ గిల్‌ను ఎందుకు ఎంచుకున్నారో వివరించారు. అయితే బుమ్రా మొత్తం సిరీస్ ఆడతాడనే గ్యారెంటీ లేదని అగార్కర్ అన్నారు. ఇంగ్లాండ్‌తో జరిగే ఐదు టెస్టులకూ బుమ్రా అందుబాటులో ఉంటాడని తాను అనుకోలేదని అగార్కర్ అన్నారు. అతను మూడు మ్యాచ్‌లు ఆడినా లేదా నాలుగు మ్యాచ్‌లు ఆడినా, మనం ఫిజియో బృందంతో కలిసి దీనిని అంచనా వేయాల్సి ఉంటుందని తెలిపారు. బుమ్రా ఫిట్‌నెస్, పనిభారాన్ని దృష్టిలో ఉంచుకుని సెలక్షన్ కమిటీ ఈ నిర్ణయం తీసుకుందని అజిత్ అగార్కర్ చేసిన వ్యాఖ్యలను బట్టి స్పష్టంగా అర్థం అవుతోంది. ఒక ఫాస్ట్ బౌలర్‌గా, ఇంగ్లాండ్‌లో వరుసగా ఐదు టెస్టులు ఆడటం ఏ ఆటగాడికైనా సవాలు వంటిది. దానికి తోడు, కెప్టెన్సీ బాధ్యతను చేపట్టడం అతనికి మరింత ప్రమాదకరంగా ఉండేది. బుమ్రా గాయం చరిత్ర కూడా ఈ నిర్ణయానికి ఒక ముఖ్యమైన కారణం అయ్యింది. ఆస్ట్రేలియా పర్యటనలోని తొలి టెస్ట్ మ్యాచ్‌లో బుమ్రా భారత జట్టును విజయపథంలో నడిపించాడు కానీ చివరి టెస్ట్ మ్యాచ్‌లో నిరంతరం బౌలింగ్ చేస్తూ గాయపడ్డాడు. దీని తరువాత, అతను మైదానంలోకి తిరిగి రావడానికి చాలా సమయం పట్టింది. శుభ్ మన్ గిల్ అన్ని టెస్టులు ఆడేందుకు ఫిట్ గా ఉండటం, అందుబాటులో ఉండటం ఒక కారణమైతే..తన కెప్టెన్సీలో అవగాహన, సహనాన్ని ప్రదర్శించాడు. ముఖ్యంగా ఐపీఎల్ 2025లో గుజరాత్ టైటాన్స్ కు కెప్టెన్ గా ఉన్నప్పుడు గిల్ తనను తాను వ్యూహాత్మకంగా ఉంటాడనే నమ్మకాన్ని నిరూపించుకున్నాడు. అందుకే భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సెలక్షన్ కమిటీ సైతం అతనికి జట్టు నాయకత్వాన్ని అప్పగించింది. ఇంగ్లండ్ ను ఎదుర్కొండంపై క్లిష్టపరిస్థితుల్లో ఫాస్ట్ బౌలర్లపై కాస్త ఒత్తిడి ఎక్కువగానే ఉంటుంది. బుమ్రా పనిభారాన్ని నిర్వహించడం చాలా ముఖ్యం. అందుకే బుమ్రా ఎలాంటి ఒత్తిడి లేకుండా తన బౌలింగ్‌పై మాత్రమే దృష్టి పెట్టగలిగేలా కెప్టెన్సీ బాధ్యతను గిల్‌కు ఇచ్చారు. ఇప్పుడు అందరి దృష్టి ఇంగ్లాండ్ క్లిష్ట పరిస్థితుల్లో తన కొత్త పాత్రలో టీమ్ ఇండియాను ఎలా నడిపిస్తాడనే దానిపై ఉంటుంది. **టీమిండియా జట్టు ఇదే:** శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వికెట్ కీపర్, వైస్ కెప్టెన్), యశస్వీ జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్,

## పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి ఆర్సీబీ

ఐపీఎల్ 2025లో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుతో జరిగిన మ్యాచ్??లో సన్?రైజర్స్ హైదరాబాద్ టీమ్ ఘన విజయం సాధించింది. శుక్రవారం జరిగిన మ్యాచ్?లో 42 పరుగుల తేడాతో గెలుపొందింది. తద్వారా పాయింట్ల పట్టికలో అగ్రస్థానంపై కన్నేసిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు షాక్ ఇచ్చింది హైదరాబాద్ జట్టు. అయితే ఈ ఓటమితో ఆర్సీబీ పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి పడిపోయింది. పంజాబ్ కింగ్స్ జట్టు రెండో స్థానానికి చేరుకుంది. అదే సమయంలో పాయింట్ల పరంగా (17) ఇరు జట్లకు ఒకటే కాగా నెట్‌రన్‌రేట్‌లో మాత్రం పంజాబ్ (ం0.389) కంటే ఆర్సీబీ (ం0.255) వెనుకబడింది. అందుకే ఆర్సీబీని వెనక్కినెట్టింది పంజాబ్. ఆ జట్టుకు ఇంకా రెండు మ్యాచులు ఆడాల్సి ఉండగా బెంగళూరుకు ఒకటే మిగిలి ఉంది.టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ జట్టు, నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 231 పరుగులు చేసింది. తొలి డౌన్‌లో వచ్చిన ఇషాన్ కిషన్ (94లిబీ 48బంతుల్లో 7ఐ4, 5ఐ6) అర్ధశతకంతో చెలరేగాడు. త్రుటిలో శతకం తప్పినా తన ఇన్నింగ్స్?తో అదరగొట్టాడు. క్రీజులో నిలదొక్కుకుంటూ బౌండరీల వర్షం కురిపించాడు. అభిషేక్ శర్మ(34బీ 17 బంతుల్లో 3ఐ4, 3ఐ6), అనికేత్ వర్మ (26బీ 9 బంతుల్లో 1ఐ4, 3ఐ6), క్లాసెన్ (24బీ 13 బంతుల్లో 2ఐ4, 2ఐ6) బాగానే ఆడారు.హైదరాబాద్ బ్యాటర్లలో నితీశ్ రెడ్డి (4) మినహా మిగతావారంతా కనీసం ఒక్క ఫోర్ కొట్టకుండా క్రీజును వీడలేదు. అభినవ్ మనోహర్ (12బీ 11 బంతుల్లో 1ఐ4), కమిన్స్ ( 13లిబీ 6 బంతుల్లో 1ఐ4) ఫర్వాలేదనిపించారు. బెంగళూరు బౌలర్లలో రొమారియో షెపర్డ్ 2 వికెట్లు పడగొట్టగా, భువనేశ్వర్, లుంగి ఎంగిడి, సూయష్, కృనాల్ తలో వికెట్ పడగొట్టారు. భారీ లక్ష్యంతో రాయల్? ఛాలెంజర్స్ బెంగళూరు 189 పరుగులకే ఆలౌటైంది. ఓపెనర్లు ఫిలిప్ సాల్ట్, విరాట్ కోహ్లీ తప్ప మిగతా నిరాశపరిచారు. తద్వారా ఓటమి చవిచూసింది.



## విరాట్ అలసిపోయినట్లు అనిపిస్తుంది

- టెస్ట్ ఫార్మాట్ నుంచి చాలా త్వరగా రిటైర్ అయ్యాడు
- కోహ్లీ రిటైర్మెంట్‌పై వీరేంద్ర సెహ్వాగ్ కీలక ప్రకటన

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకోవడంపై కొంతమంది అభిమానులకు ఇప్పటికీ నమ్మకం లేదు. చాలా మంది విరాట్ కోహ్లీ తన రిటైర్మెంట్‌ను తిరిగి తీసుకొని టెస్ట్ క్రికెట్‌కు తిరిగి రావాలని కోరుకుంటున్నారు. అదే సమయంలో కొంత మంది మాజీ భారత క్రికెటర్లు కూడా విరాట్ కోహ్లీ కొంచెం ముందుగానే రిటైర్ అయ్యారని భావిస్తున్నారు. ఇందులో వీరేంద్ర సెహ్వాగ్ పేరు కూడా ఉంది. విరాట్ కోహ్లీ రిటైర్మెంట్‌పై వీరేంద్ర సెహ్వాగ్ నుంచి మరోసారి కీలక ప్రకటన వెలువడింది. ఐపీఎల్ 2025లో శుక్రవారం రాత్రి సన్‌రైజర్స్ హైదరాబాద్, ఆర్సీబీ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ 43 పరుగుల మంచి ఇన్నింగ్స్ ఆడాడు. దీన్ని చూసిన వీరేంద్ర సెహ్వాగ్ మరోసారి తాను ఇంకా రెండేళ్లు టెస్ట్ క్రికెట్ ఆడగలిగేవాడని అన్నాడు. ఖచ్చితంగా విరాట్ టెస్ట్ ఫార్మాట్ నుంచి చాలా త్వరగా రిటైర్ అయ్యాడని తాను అనుకుంటున్నట్లు చెప్పుకొచ్చాడు. విరాట్ కోహ్లీ తన ఫిట్‌నెస్‌ను గమనిస్తే.. ఇంకా రెండు సంవత్సరాలు సులభంగా ఆడగలిగేవాడని వీరేంద్ర సెహ్వాగ్ అభిప్రాయపడ్డాడు. కానీ ఈ నిర్ణయం వెనుక గల కారణాలను విరాట్ కోహ్లీ మాత్రమే చెప్పగలడని పేర్కొన్నాడు. ఇది కోహ్లీ వ్యక్తిగత నిర్ణయమని లేదా విరాట్ అలసిపోయినట్లు అనిపిస్తుందని సెహ్వాగ్ అన్నాడు. ఐపీఎల్ 2025 తర్వాత టీమిండియా జూన్‌లో ఇంగ్లాండ్‌లో పర్యటించనుంది. భారత్, ఇంగ్లాండ్ 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌కు ముందే విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. మే 12న సోషల్ మీడియాలో ఒక పోస్ట్‌ను షేర్ చేయడం ద్వారా విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. విరాట్ కోహ్లీ కంటే ముందు రోహిత్ శర్మ మే 7న సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం ద్వారా ఈ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు. ఇద్దరు



# జూన్ 1 నుంచి థియేటర్ల బంద్ లేదు

**● కావాలనే కొందరు తప్పుడు ప్రచారం**



జూన్ 1వ తేదీ నుంచి తెలుగు రాష్ట్రాల్లోసినిమా థియేటర్ల బంద్ ఏమీ లేదని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ప్రకటించింది. థియేటర్లకు కూడా పర్సంటేజీ విధానం అమలు చేయాలని డిమాండ్ చేసిన నేపథ్యంలో శనివారం ఫిల్మ్ ఛాంబర్‌లో డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లతో నిర్మాతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. అనంతరం సమావేశానికి సంబంధించిన వివరాలను ఫిల్మ్ ఛాంబర్ కార్యదర్శి దామోదర ప్రసాద్ వెల్లడించారు. థియేటర్ల బంద్ అనేది తప్పుగా చిత్రీకరించారు. చర్చలు జరగకపోతే, జూన్ 1వ తేదీ నుంచి అలాంటి నిర్ణయం తీసుకోవాల్సి వస్తుందన్నది మాత్రమే నిజం. కానీ, అందరూ థియేటర్లు మూసి వేస్తారన్న సమాచారాన్నే ప్రచారం చేశారు. ప్రస్తుతం అలాంటిదేమీ లేదు. కేవలం ఒక్క సినిమాను దృష్టిలో పెట్టుకుని థియేటర్‌లను బంద్ చేస్తున్నామనడం సరికాదు. కొన్ని వార్తలు బిజినెస్‌ను దెబ్బతీస్తాయి. చిత్ర పరిశ్రమలో వంద సమస్యలు ఉన్నాయి. అన్నీ ఒకదానితో ఒకటి కనెక్ట్ అయి ఉన్నాయి. వాటిని ఒక్కొక్కటీ పరిష్కరించుకుంటూ రావాలి. థియేటర్ల పర్సంటేజీ విషయమై కొన్నేళ్లుగా ఎలాంటి చర్చ జరగలేదు. ప్రస్తుతం జరుగుతోంది. తర్వాత రోడ్ మ్యాప్ ఏంటనేది నిర్ణయిస్తాం. మూడు సెక్టార్ల నుంచి కమిటీ– వేస్తున్నాం. నిర్ణీత సమయంలోగా సమస్యలు పరిష్కరించుకుంటాం. ఈనెల 30న జరిగే సమావే శంలో కమిటీ ఎవరనేది నిర్ణయిస్తాం అని వివరిం చారు. అయితే థియేటర్ల బంద్ ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దు. తెలుగు ఫిల్మ్ ఛాంబర్, దాని ప్రతినిధుల నుంచి వచ్చే సమాచారమే అధీకృతం. దానికి మేము సమాధానాలు చెబుతాం. ఫిల్మ్ ఛాంబర్‌లో ఏం జరుగుతుందో తెలుసుకోకుండా రాయడం సరికాదన్నారు. . ఏపీ మంత్రి కందుల దుర్గేష్‌ను కలిసి ఇండస్ట్రీలోని సమస్యలను వివరిస్తామని ఫిల్మ్ ఛాంబర్ కార్యదర్శి దామోదర ప్రసాద్ అన్నారు.



# ప్రభాస్ ..సో కూల్ మ్యాన్

**● మాళవిక ఆసక్తికర వ్యాఖ్యలు**

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ గురించి మాళవిక షాకింగ్ కామెంట్స్ చేసింది. ఆమె చేసిన కామెంట్లు– ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. వీరిద్దరూ కలిసి ది రాజాసాబ్ మూవీలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రభాస్ గురించి బయట విని నిజంగా అతను చాలా సైలెంట్ గా ఉంటాడేమో.. ఎలా మాట్లాడాలి అనుకుంటూఉన్నాను. కానీ నా అంచనాలు పూర్తిగా ఫెయిల్ అయింది. ఎందుకంటే ప్రభాస్ చాలా సింపుల్ గా అందరికీ సరదాగా ఉంటారు. అంత పెద్ద స్టార్ అయినా సరే ఎలాంటి ఫ్రౌడ్ ఉండదు. అందరితో కలిసి సరదాగా మాట్లాడుతూ కనిపిస్తారు. ఆయన సెట్ లో ఉన్నంత సేపు సందడిగా ఉంటుంది. అస్సలు బోర్ కొట్టదు. జోక్స్ వేసి నవ్విస్తారు. ఎలాంటి వారిని అయినా ఒకే విధంగా పలకరిస్తారు' అంటూ చెప్పుకొచ్చింది మాళవిక. త్వరలోనే రాజాసాబ్ టీజర్ రిలీజ్ అయ్యే అవకాశాలు ఉన్నాయని అంటూ తెలిపింది. మారుతి డైరెక్షన్ లో వస్తున్న ఈ సినిమాపై మంచి అంచనాలు ఉన్నాయి. ఫస్ట్ –టైమ్ ఇందులో ప్రభాస్ హర్రర్ సినిమాలో కనిపిస్తున్నారు. రీసెంట్ గానే డబ్బింగ్ వర్క్ స్టార్ట్ అయింది. త్వరలోనే టీ–జర్ వస్తుందనే వార్తలు వినిపిస్తున్నాయి. రీసెంట్ గానే హాలిడే ట్రిప్ నుంచి ప్రభాస్ ఇంటికి వచ్చిన సంగతి తెలిసిందే. వచ్చిన వెంటనే రాజాసాబ్ పనుల్లో బిజీగా గడుపుతున్నాడు.



# విజయ్ రౌడీ జనార్ధన్‌లో కీర్తి సురేశ్

మహానటి' చిత్రంతో జాతీయ ఉత్తమ నటిగా గుర్తింపు పొందిన కీర్తి సురేష్ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే అవుతుంది. గ్లామర్ పాత్రలకు దూరంగా ఉండి, నటనకు ప్రాధాన్యమున్న చిత్రాలను ఎంచుకున్న కీర్తి సడెన్‌గా, తన పాత్రల ఎంపిక విషయంలో రూట్ మార్చింది. తన 'వెర్షన్ 2.0' ని ఆవిష్కరించేందుకు సిద్ధమవుతున్నట్టు– తెలుస్తోంది. ఈ మార్పుకు నిదర్శనం విజయ్ దేవరకొండతో ఆమె నటించబోయే సినిమా 'రౌడీ జనార్దన్' అని చెప్పాలి. రవికిరణ్ కోలా దర్శకత్వంలో దిల్ రాజు నిర్మిస్తున్న ఈ 'రౌడీ జనార్దన్' చిత్రంలో కీర్తి సురేష్ రొమాంటిక్ పాత్రలో కనిపించబోతుంది. అంతే కాదు ఈ చిత్రంలో విజయ్ దేవరకొండతో లిప్ లాక్ సన్నివేశాలు కూడా ఉండవచ్చని పుకార్లు వినిపిస్తున్నాయి. ఇప్పటివరకు కీర్తి సురేష్ ఏ హీరోతో లిప్ లాక్ సన్నివేశాల్లో నటించలేదు. 'సర్కారు వారి పాట' చిత్రంలో మహేష్ బాబుతో రొమాంటిక్ సన్నివేశాలు ఉన్నప్పటికీ లిప్ లాక్ మాత్రం లేదు. మరి, 'రౌడీ జనార్దన్' లో మాత్రం ఇది నిజం కావచ్చని అంచనా వేస్తున్నారు. ఎందుకంటే ప్రజంట్ కీర్తి ఐడియాలజీ మొత్తం చేంజ్ అయ్యింది.. తన కెరీర్‌లో ప్రయోగాలు చేయడానికి వెనుకాడటం లేదు. నెట్‌ప్లిక్స్ కోసం 'అక్క' అనే వెబ్ సిరీస్‌లో బోల్డ్‌గా నటించబోతున్నట్లు తెలుస్తుంది. పాత పద్ధతిలో వెళితే పని అవ్వదని గ్రహించిన ఈ అమ్మడు రూట్ మార్చినట్లు– తెలుస్తుంది.

# ప్రశాంత్ వర్మను ఆడేసుకుంటున్న నెటిజన్లు

డైరెక్టర్ ప్రశాంత్ వర్మ 'హను మాన్' సినిమాతో సంచలనం సృష్టించాడు. దీంతో వర్మ రేంజ్ ఒక్కసారిగా మారిపోయింది. టాలీవుడ్ లో మాత్రమే కాదు.. బాలీవుడ్ కూడా అతని టాలెంట్ గుర్తించింది. అయితే తన డైరెక్షన్‌లో ఎనౌన్స్ చేసిన అధీర, జై హనుమాన్ ఎంత వరకు వచ్చాయో అప్డేట్ లేదు. కథ అందించిన 'మహాకాళి' కి హీరోయిన్ ఫిక్స్ కాలేదు. ప్రభాస్‌తో మూవీ అంటూ వార్తలొచ్చాయి.. ఉందో లేదో కూడా తెలియదు. మరీ హనుమాన్ డైరెక్టర్ ఏం చేస్తున్నట్లు– ..? జై హనుమాన్, అధీరా ఈ రెండు సినిమాలకు కనీసం హీరో ఎవరో ఆడియన్స్‌కు తెలుసు. కానీ ఈ లేడీ ఓరియెం–టె–డ్ ప్రాజెక్ట్ 'మహాకాళి' లో ఫిమేల్ లీడ్ ఎవరో తెలియదు. ఇక హనుమాన్ జయంతి రోజున, జై హనుమాన్ మూవీ అప్డేట్ ఇస్తాడేమో, అనుకుని చూస్తున్న ఆడియన్స్‌కు పెద్ద షాక్ ఇచ్చాడు ప్రశాంత్. మూవీలకు కామ పెట్టి పీవీసీయు అనే క్లాతింగ్ వెబ్ సైట్ స్టార్ట్ చేశారు. ఇక ఈ ఎనౌన్స్ మెంట్ చూసిన మూవీ లవర్స్‌కు కోపం కట్టలు తెంచుకుంది .దీంతో నెటిజన్లు మండిపడుతున్నారు.





# బాలీవుడ్ నటుడు ముకుల్ దేవ్ కన్నుమూత

**● సంతాపం తెలిపిన జూనియర్ ఎన్టీఆర్ తదితరులు**

బాలీవుడ్ నటుడు ముకుల్ దేవ్ (54) కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఇబ్బందిపడుతున్న ఆయన ముంబయిలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందారని కుటుంబసభ్యులు, సన్నిహితులు ఈ విషయాన్ని తెలియజేశారు. ముకుల్ దేవ్ మరణం దిగ్భ్రాంతికి గురిచేసిందంటూ సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు. ముకుల్ దేవ్‌తో ఉన్న అనుబంధాన్ని టాలీవుడ్ హీరో ఎన్టీఆర్ గుర్తుచేసుకున్నారు. ముకుల్ మరణించడం బాధాకరం.'అదుర్స్'లో ఆయనతోపాటు– వర్క్ చేసినప్పుడు ఆయన నిబద్ధత తెలిసింది. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నా అని ఎక్స్ వేదికగా విచారం వ్యక్తం చేశారు. ముకుల్‌ను గుర్తుచేసుకుంటూ బాలీవుడ్ ప్రముఖులు పోస్ట్‌లు పెడుతున్నారు. ఆయన ఇక లేరనే విషయాన్ని నమ్మలేకపోతున్నట్లు– మనోజ్ బాజ్‌పాయ్ విచారం వ్యక్తం చేశారు. గొప్ప కళాకారుడని.. కాలం ఆయన్ని త్వరగా తీసుకెళ్లిపోయిందన్నారు. ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు. ముకుల్ ఆత్మకు శాంతి చేకూరాలని సోనూసూద్ పోస్ట్ పెట్టారు. 'సింహాద్రి', 'సీతయ్య', 'మాస్' వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను అలరించిన నటుడు రాహుల్ దేవ్ సోదరుడే ముకుల్. సీరియల్ నటుడిగా కెరీర్‌ను మొదలుపెట్టిన ముకుల్ పలు హిందీ సినిమాల్లో నటించి గుర్తింపు తెచ్చుకున్నారు.

# సినిమాహాళ్ల బంద్ నిర్ణయం తప్పు

**● పవన్ సినిమాకు ముందే ఎందుకీ దురాలోచన**

**● మండిపడ్డ మంత్రి కందుల దుర్గేశ్**



జూన్ 1వ తేదీ నుంచి సినిమా హాళ్లు బంద్ చేయాలని ఎగ్జిబిటర్లు తీసుకున్న నిర్ణయంపై విచారణ చేపట్టాలని రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పర్యాటక శాఖ మంత్రికందుల దుర్గేష్ ఆదేశిచారు. అసలు డిప్యూటీ– సీఎం పవన్ కల్యాణ్ సినిమా రిలీజ్ సమయంలోనే ఇలాంటి నిర్ణయం ఎందుకు అని ప్రశ్నించారు. . హరిహర వీరమల్లు సినిమా విడుదలకు ముందు థియేటర్లు మూసి వేయాలని ఎందుకు నిర్ణయం తీసుకున్నారో తెలుసుకోవడం కోసమే విచారణ అన్నారు.. ఈ నిర్ణయం వెనుక ఎవరు ఉన్నారో తెలుసుకోవాలని హోం శాఖ ముఖ్య కార్యదర్శికి దిశానిర్దేశం చేసినట్లు చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి తెలియచేయకుండా ఎందుకు ఈ నిర్ణయం తీసుకున్నారో తెలుసుకోవడం కోసమేనని అని.. సినిమా ఇండస్ట్రీకి సంబంధించి అన్ని రకాల సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. సినిమా రంగానికి సంబంధించిన ఏ సమస్యనైనా సానుకూలంగా పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.. రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించకుండా జూన్ 1 నుండి థియేటర్లు మూసివేయాలని ఎగ్జిబిటర్లు తీసుకున్న నిర్ణయం సరైంది కాదని హితవుచెప్పారు.. సినిమా రంగానికి సంబంధించి ఒక కొత్త పాలసీను కూడా తీసుకురాబోతున్నాం అని వెల్లడించారు.. సినీ పరిశ్రమనికి ప్రభుత్వం తరపునుంచి పూర్తి సహకారం ఉంది... పర్సంటేజ్ పెంచాలని ఎగ్జిక్యూటర్స్ అడుగుతున్నారనేది తెలిసిందన్నారు.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,

Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com